ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 193 పేజీలు: 12 వెల: 8.00

కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తాం: సిఇసి

హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వరదలు

9లో

# తెలంగాణలోను అధికారంలోకి

## హైదరాబాద్ సమావేశంలో సిఎం చంద్రబాబు ధీమా

## 15 రోజుల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియ ఆరంభం

## ప్రతి రెండో శనివారం, ఆదివారం తెలంగాణలో ఉంటా..

## టిడిపి నేతల సమావేశంలో సిఎం చంద్రబాబు


శనివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో మాట్లాడుతున్న చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు10:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం హైదరాబాద్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఆయన టిడిపి ముఖ్యనాయకులతో సమావేశం అయ్యారు. అనంతరం సిఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తు తెలంగాణలో టిడిపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే,తెలంగాణలో పార్టీ బలోపేతానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందిస్తుందని అన్నారు. ఇక నుంచి ప్రతి నెల రెండో శనివారం, ఆదివారం తెలంగాణ రానున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు. అలాగే పార్టీ పునర్నిర్మాణంపై దృష్టి పెట్టామని... త్వరలో గ్రామస్థాయి నుంచి పార్టీని నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. దీంతో పాటుగా 15 రోజుల్లో తెలంగాణలో సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభిస్తామని అన్నారు.

తెలంగాణలో టిడిపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా చేసుకుని పార్టీలో యువకులకు,బిసిలకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ హైదరాబాద్‌లో పుట్టిందన్న విషయాన్ని గుర్తు చేశారు. తెలుగు జాతీ కోసమే ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతాన్ని చాలా అభివృద్ధి చేశామని చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రత్యేక పరిస్థితుల్లో తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిని నియమించలేదన్నారు. అలాగే తెలంగాణలో జరిగిన అసెంబ్లీ,ఎంపీ ఎన్నికల్లో పోటీ చేయలేదని చెప్పారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ తర్వాత >>2



# వినేశ్ ఫొగట్ పిటిషన్‌పై తీర్పు వాయిదా

## ముగింపురోజు వెల్లడిస్తామని క్రీడాకోర్టు వెల్లడి

**పారిస్, ఆగస్టు 10:** విశ్వక్రీడల్లో భారత రెజ్లర్ వినేశ్‌ఫొగట్‌కు వెండిపతకంపై నెలకొన్న ఉత్కంఠకు ముగింపురాలేదు. శనివారం వినేశ్ అనర్హతపై విచారణ చేపట్టిన స్పోర్ట్స్ ఆర్బిట్రేషన్ కోర్టు (సిఎఎస్) తీర్పును తొలుత 13కు వాయిదా వేసింది. తర్వాత ఒక ప్రకటనలో ఒలింపిక్స్ ముగింపు వేడుకలరోజుసాయంత్రం ఏదో ఒకటి తేల్చేస్తామని చెప్పింది. సిఎఎస్ ఆడ్‌హాక్ కమిటీ ఆదివారం సాయంత్రం ఆరుగంటలకు తీర్పు వెలువరిస్తుంది. వినేశ్ ఫొగట్ వర్సెస్ యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ కేసులో ఆర్బిట్రేటర్ డాక్టర్ అన్నబెల్లే బెన్నెట్ నిర్ణయం తీసుకోనున్నారని కాస్‌వెల్లడించింది. పారిస్ ఒలింపిక్స్ ఫైనల్‌ముందు తనను అనర్హురాలిగాప్రకటించడాన్ని సవాల్‌చేస్తూ వినేశ్‌ఫొగట్ ఈనెల 7 బుధవారం ఆర్బిట్రేషన్ కోర్టుకు అప్పీలుచేసింది. గురువారం ఆ కోర్టు భారత రెజ్లర్ వినతిని స్వీకరించింది. వినేశ్ తరపున వాదనలు వినిపించేందుకు భారత మాజీ సొలిసిటర్ జనరల్ హరీష్ సాల్వే సైతం సిద్ధం అయ్యారు. కానీ ఆర్బిట్రేషన్ కోర్టు తీర్పును మంగళవారానికి >>2

# ఎంబిబిఎస్ సీట్ల భర్తీకి త్వరలో నోటిఫికేషన్

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికా రెడ్డి వెల్లడించారు. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో ఎంబిబిఎస్, బిడిఎస్ సీట్ల భర్తీ చేస్తామని తెలిపారు. ఈ నెల 16 లోగా ఆన్ లైన్‌లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అక్టోబరు 1 నాటికి వైద్య కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేస్తామని రాధికా రెడ్డి తెలిపారు.

అన్ని వైద్య కళాశాలల్లో ఈడబ్ల్యూఎస్ కోటా అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్రం మొత్తమ్మీద 35 మెడికల్ కాలేజీల్లో 6,210 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. అందులో ఎంబిబిఎస్ ఏ కేటగిరీ కింద 2,856 సీట్లు కేటాయించామని వివరించారు. సీట్ల భర్తీ కోసం మూడు విడత్లో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి తెలిపారు. అటు, రాష్ట్రవ్యాప్తంగా 1540 బిడిఎస్ సీట్లు భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. వైద్య విద్యా కోర్సుల్లో సీట్ల కోసం ఎవరూ దళారులను ఆశ్రయించవద్దని స్పష్టం చేశారు. ఎవ్వరైనా నీట్‌కు అర్హత సాధించితేనే నిర్దిష్ట నిబంధనలు,ర్యాంకులు ఆధారంగా కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం కల్పిస్తామన్నారు.




వయనాడ్‌లో వరదల ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాలను శనివారం పరిశీలించిన ప్రధాని మోడీ

## వయనాడు దుస్థితి పరిశీలన అనంతరం ప్రధాని మోడీ హామీ

## ఇది అంతులేని ప్రకృతి బీభత్సం

## బాధితులకు అండగా ఉంటాం: పిఎం

# నివేదిక అందగానే పూర్తి సాయం

**వయనాడ్, ఆగస్టు 10:** కేరళలో ప్రకృతి ఆగ్రహానికి బలైన వయనాడ్ విలయప్రాంతంలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటించారు. భారీ వర్షాలు, వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులు, ప్రాణాలతో బయటపడిన వారందరినీ ప్రధానిమోడీ పరామర్శించారు. కేరళ సీఎం పినరై విజయన్, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్, కేంద్ర మంత్రి సురేష్‌గోపి ఇతర వయనాడ్ ఉన్నతాధికారులతో ప్రధాని సమీక్ష నిర్వహించారు. అనంతరం మోడీ మాట్లాడుతూ వయనాడ్‌లో కొండచరియలు విరిగి పడినప్పటినుంచి ఘటనకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విపత్తులో వందలమంది తమ సర్వస్వాన్ని కోల్పోయారని అన్నారు. ప్రకృతి విలయంలో వాళ్ల కలలన్నీ కల్లలైపోయాయని అన్నారు. ఈదుఃఖ సమయంలో మీకు అండగా ఉంటామని బాధితులకు >>2

# బంగ్లా సుప్రీంకోర్టు సిజె రాజీనామా

## బ్యాంక్ గవర్నర్ రాజీనామా పెండింగ్

## ఇంకా చల్లారని ఆందోళనలు



**ఢాకా, ఆగస్టు 10:** దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధానన్యాయమూర్తి ఒబైదుల్ హసన్ తాను రాజీనామాచేసి దిగిపోయేందుకు సూత్రప్రాయంగా అంగీకరించారు. బంగ్లాదేశ్ నిరసనకారులు శనివారం సుప్రీంకోర్టు ఆవరణను చుట్టుముట్టి చీఫ్‌జస్టిస్, ఇతర న్యాయమూర్తులు మొత్తం రాజీనామాచేసి దిగిపోవాలని పట్టుబట్టడంతో సుప్రీం చీఫ్‌జస్టిస్ రాజీనామాకు అంగీకరించారు. 65 ఏళ్ల న్యాయమూర్తి తన రాజీనామాను ప్రస్తుత అద్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్‌కు సాయంత్రం అందచేసారు. సుప్రీంకోర్టులోని రెండు డివిజన్లకు చెందిన మొత్తం న్యాయమూర్తులందరితోనూ సమావేశాన్ని ఏర్పాటుచేయడంతో నిరసనకారులు ఇదే తరుణంగా భావించి ఆందోళనకు దిగారు. ఇదిన్యాయపరమైన తిరుగుబాటు అని భావించిన విద్యార్థులు హైకోర్టు ఆవరణను మొత్తం తమ అధీనంలోకి తెచ్చుకున్నారు. విద్యార్థుల నిరసన తీవ్రతరం కావడంతో చీఫ్‌జస్టిస్ హసన్ తనసమావేశాన్ని వాయిదా వేసారు. ఆతర్వాత తాను వైదొలుగుతున్నటు ప్రకటించారు. గత ఏడాదే చీఫ్‌జస్టిస్‌గా నియమితులయిన హసన్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అత్యంత విధేయుడిగా పేరుపొందారు.

అలాగే బంగ్లాదేశ్ బ్యాంక్ గవర్నర్ అబ్దుర్ రవూఫ్ తాలూక్‌దర్‌కూడా రాజీనామా చేసారు. ఆయన ఉన్న హోదా దృష్ట్యా ఆయన రాజీనామానూమోదించలేదని ఆర్థికశాఖ సలహాదారు సలేహుద్దీన్ అహ్మద్ తెలిపారు. కొన్నిరోజులముందే నలుగురు డిప్యూటి గవర్నర్లు రాజీనామాలుచేసారు. వీరిని రాజీనామాచేయాలని కోరుతూ 300 నుంచి 400మంది బ్యాంకు అధికారులు ఒత్తిడి తెచ్చారు. వీరివల్ల అవినీతి పెరిగిపోయిందని సిబ్బంది ఆరోపించారు. >>2



# కపిలతీర్థం జలసోయగం

తిరుపతి జిల్లాలోవరుసగా రెండురోజులు కురుస్తున్న భారీ వర్షాలకు తిరుపతిలోని కపిలతీర్థం జలాశయానికి సోయగం సంతరించుకుంది. తిరుమలకొండల్లోంచి ప్రవహిస్తున్న ఔషధగుణాలతో కలసిన పవిత్రమైన నీటిలో స్నానమాచరించేందుకు భక్తులు ఆసక్తిచూపుతున్నారు. కొండల్లోంచి దుముకుతున్న జలప్రవాహం యాత్రికులను ఆకట్టుకుంటోంది.

# తెలుగు రాష్ట్రాల్లో మరిన్ని ఎయిర్‌పోర్ట్‌లు

## పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు

**హైదరాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** త్వరలోనే తెలుగు రాష్ట్రాలలో మరిన్ని విమానాశ్రయాలను ఏర్పాటు చేయడానికి కేంద్రం కృషి చేస్తున్నదని పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. శంషాబాద్ విమానాశ్రయంలో శనివారం జరిగిన సెకండ్ ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ 10కే రన్‌ను ఎయిర్‌పోర్టు సిఇఒ పల్నిట్కర్ తోకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన హయాంలో పౌరవిమానయాన సంస్థ ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు నాయుడు సిఎంగా ఉన్నప్పుడే శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ విమానాశ్రయం ద్వారా వేలాదిమందికి ఉపాధి లభించడంతోపాటు ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు తల్లిపేరు మీద ఒక్క మొక్క నాటే కార్యక్రమాన్ని రూపొందించాలని త్వరలోనే 80 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని రామ్మోహన్ నాయడు ప్రకటించారు.


శనివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మాట్లాడుతున్న మంత్రి రామ్మోహన్ నాయుడు

# ఇక గ్రామ సంక్షేమ కార్యాలయాలు!

## మారుతున్న సచివాలయాల పేర్లు

**విజయవాడ, ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గ్రామ సచివాలయాల పేర్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్చనున్నది.ఆ దిశలో సిఎం చంద్రబాబు నాయుడ, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ల ఆదేశాలను అనుసరించి వాటి గ్రామ సంక్షేమ కార్యాలయాలుగా పేర్లు మార్చనున్నది. ఈ గ్రామ సంక్షేమ కార్యాలయంలో డిడిఒగా సంక్షేమ శాఖలకు చెందిన సంక్షేమసహాయకులను నియమించాలనే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఈ కార్యాలయాల ద్వారానే సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల గుర్తింపుకు జాబితాలు తయారు చేయాలని నిర్ణయించింది.ఎటువంటి రాజకీయ ఒత్తిడి లేకుండా చేయాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. గ్రామ పంచాయితీ కార్యాలయం. గ్రామ సంక్షేమ కార్యాలయం ప్రతి గ్రామంలో విడివిడిగా ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. ఈ ప్రక్రియ మొత్తం సెప్టెంబర్30 లోపు చేసి అక్టోబర్2 నుంచి గ్రామ సంక్షేమ కార్యాలయం నుండి ఇప్పుడు చేస్తున్న ఐదు మంది ఉద్యోగులు విధులను నిర్వర్తించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.ఇందు సంబంధించిన విధి విధానాలు వారం నుంచి 10 రోజుల్లో వెలువడే అవకాశం ఉంది.

# లోన్ యాప్‌ల మాయలో పడొద్దు

## ప్రాణాలపైకి తెచ్చుకోవద్దు: రాష్ట్ర హోంమంత్రి అనిత



**విజయవాడ.ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** అవసరాల కోసం అనాలోచితంగా లోన్‌యాప్‌లు, హనీ ట్రాప్‌లో పడి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని హోం మంత్రి అనిత తెలిపారు.సైబర్ నేరగాళ్ల బారిన తెలిసో,తెలియకో పడిన సందర్భంలో ఎటువంటి భయానికి గురికాకుండా, మానసికంగా క్షోభకు గురికాకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కోసం విజయవాడలో వాకథాన్ నిర్వహించారు. 16 రకాల సైబర్ మోసాలపై అవగాహన ఫిర్యాదుల కోసం రూపొందించిన యాప్‌ను ప్రారంభించారు.

4 నెలల్లోనే దేశవ్యాప్తంగా రూ.1730కోట్ల విలువైన సైబర్ నేరాలు జరిగాయని ఈ సందర్భంగా హోం మంత్రి అనిత తెలిపారు. నిత్య జీవితంలో వినియోగించే అనేక యాప్‌ల ద్వారా మోసాలు జరుగుతున్నాయన్నారు. అనేక సామాజిక మాద్యమాల, యాప్‌లకు పౌరులు అందిస్తున్న వ్యక్తిగత సమాచారమే ఈ మోసాలకు కారణమవుతోందన్నారు.ఈ నేరగాళ్ళకు సెల్ వినియోగదారుల, సామాజిక మాధ్యమాల ఖాతాదారుల సమాచారం అందించే సంస్థలపై నిఘా పెట్టామన్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. దేశంలో 24 శాతం వరకు సైబర్ నేరాలు పెరిగాయని పేర్కొన్నారు. లోన్ యాప్‌లు, హనీట్రాప్, ఇతర యాప్‌ల ఊబిలో పడి పలువురు ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని చెప్పారు. ఈ నేరాల నియంత్రణకు రాష్ట్రస్థాయిలో సైబర్ సమన్వయబృందం ఏర్పాటు >>2

# ఇరిగేషన్ ప్రాజెక్టులకు పాత పేర్లు పునరుద్ధరణ

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలోని వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులకు అసలు పేర్లను పునరుద్ధరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గతతంలో జగన్ ప్రభుత్వం వైఎస్ఆర్ సహా వైఎస్సార్సీ నేతల పేర్లను సాగునీటి ప్రాజెక్టులకుపెట్టింది. ఈనేపథ్యంలో వాటి పేర్లను మారుస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్ఆర్ పల్నాడు కరవు నివారణ ప్రాజెక్టు పేరును మార్చారు.

దీన్ని గోదావరి-పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టుగా నిర్ధారిస్తూ ఉత్తర్వులిచ్చారు. వైఎస్ఆర్ వేదాద్రి ఎత్తిపోతలను మక్త్యాల రాజా ఎత్తిపోతల పథకంగా మారుస్తూ ఆదేశాలిచ్చారు. పులిచింతలతో సహా మొత్తం 12 ప్రాజెక్టులకు వాటి అసలు పేర్లు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు .గతంలో ఈ పేర్లు ఆ ప్రాజెక్టుల కోసం కృషి చేసిన వారి పేరిట ఏర్పాటు చేసారు.అయితే గత అయిదేళ్ల కాలంలో ఈ పేర్లును మార్పు చేసారు. >>2



వయనాడ్‌లోని వరద బాధిత ప్రాంతాలను కేరళ సిఎం పినరై విజయన్‌తో కలిసి ఏరియల్ సర్వే చేస్తున్న ప్రధానిమోడీ



శనివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న ప్రధాని మోడీ

# దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వారం రోజులపాటు వర్షాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** దేశంలో నైరుతి రుతుపవనాలు తగ్గుముఖం పడుతున్నట్లు కనిపిస్తోంది. వచ్చే వారం రోజుల్లో ఈ ప్రభావం కేరళ తీరంపై ఎక్కువ ఉంటుందని అంచనా. ఇప్పటివరకూ జూన్ ఒకటవ తేదీనుంచి చూస్తే 24శాతం మిగులు వర్షపాతం నమోదయింది. అదేవిధంగా మధ్యభారతంలో 18శాతం సాధారణసగటుకంటే ఎక్కువ నమోదయింది. తూర్పు, ఈశాన్యం, వాయవ్య ప్రాంతాల్లో కొంత తగ్గుదల నమోదయింది. వరుసగా 11శాతం, ఐదుశాతం చొప్పున వర్షపాతం తగ్గిందని వాతావరణశాఖ వెల్లడించింది. మొత్తంగాచూస్తే దేశం ఏడుశాతం అధిక వర్షపాతం నమోదుచేసుకున్నట్లు వాతావరణ శాస్త్రవేత్తలు వెల్లడించారు. వచ్చే ఏడురోజుల్లో కొంత వర్షాలుపడే అవకాశం ఉందని వెల్లడిచేసింది. ఎక్కువగా ద్వీపకల్ప ప్రాంతంలోనే ఈ భారీ వర్షాలుంటాయి. తక్కువనుంచి ఒకమోస్తరు వర్షం తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్, కేరళ, మాహే, లక్షద్వీప్, కర్ణాటక రాష్ట్రాల్లోని తీరప్రాంతాల్లో ఉంటుందని వెల్లడించింది. అలాగే చెదురుమదురు వర్షాలు కోస్తా ఆంధ్రప్రదేశ్, యానామ్, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో కూడా వచ్చేవారం నమోదవుతుందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ఢిల్లీలో అయితే ఎప్పటికప్పుడు మార్పులు వచ్చాయి. జనవరి ఒకటవ తేదీనుంచి ఆగస్టు 8వ తేదీవరకూ స్వచ్ఛమైన వాయునాణ్యత ఉన్నట్లు వెల్లడి అయింది. కేంద్ర వాయు నాణ్యతా నిర్వహణ సంస్థ ఈమేరకు వివరాలను వెల్లడించింది. ఢిల్లీలో ఎయిర్‌క్వాలిటీ 53గా ఉంది. ఇక రుతుపవనాల ప్రభావాన్ని చూస్తే వాయవ్య భారత్‌లో ఢిల్లీతో సహా ఒకమోస్తరు వర్షం కురుస్తుందని అంచనా.

హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్; తూర్పురాజస్థాన్‌లలో ఒకమోస్తరునుంచి భారీ వర్షాలుంటాయి. ఇక జమ్ముకాశ్మీర్, ఉత్తరప్రదేశ్, హర్యానా, చండీఘర్, ఢిల్లీ, పశ్చిమరాజస్థాన్‌లలో కూడా వచ్చే ఏడురోజుల్లో వర్షాలు ఒకమోస్తరు నుంచిభారీగా కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించింది. ఈశాన్య రాజస్థాన్ పరిసర ప్రాంతాలు, ఆగ్నేయ ఉత్తరప్రదేశ్ పరిసర ప్రాంతాల్లో కూడా రెండు తుపాన్లు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈనైరుతి రుతుపవనాల సమయంలోనే కేరళలోని వాయనాడుప్రాంతం తీవ్రస్థాయి ప్రకృతి వైపరీత్యాలకు లోనయిన సంగతి తెలిసిందే.

# పూర్తి సాయం

>> చెప్పినట్లు తెలిపారు. ఆదివారం తాను సహాయ శిబిరంలో బాధితులను స్వయంగా కలిసానని గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శించినట్లు చెప్పారు. వారు చాలా కష్టపరిస్థితుల్లోను, దయనీయ స్థితిలోను ఉన్నారని, వయనాడ్ విలయంలో చిక్కుకున్నవారికి అండగా నిలవాలని అంతా కలిసి పనిచేస్తేనే బాధితులకు ఆ అండగా ఉండగలమని ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అన్నీ కలిసి సమిష్టిగా పనిచేయాలని, ఆప్తులనుకోల్పోయినవారికి అండగా నిలుద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. రాష్ట్రప్రభుత్వంప్రకృతి నష్టాలఅంచనాలు పంపిన వెంటనే ప్రకృతి విపత్తు సాయం అందిస్తామని మోడీచెప్పారు. సంఘటన జరిగిన రోజు ఉదయం తాను ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో మాట్లాడానన్నారు. మేం సాయం చేస్తామని, వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికిచేరుకునేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చినట్లు ప్రధాని తెలిపారు. ఎన్డీఆర్‌ఎఫ్, సైన్యం, పోలీసులు వైద్యులుప్రతి ఒక్కరూ బాధితులకు వీలైనంత త్వరగా సాయం చేయడానికి ప్రయత్నించారన్నారు. మృతులకుటుంబీకులు ఒంటరివారు కాదని వారికిమేమంతా అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు. కేరళ ప్రభుత్వంతోపాటు కేంద్రప్రభుత్వం కూడా వారికి సాయం చేస్తోందని అన్నారు.

**బాధితులకు పరామర్శలు**

అంతకుముందు ప్రధానిమోడీ కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలను సందర్శించారు. అక్కడ జరుగుతున్న సహాయక చర్యలు బాధితులుగురించి అధికారులను అడిగి వివరాలు ఆరాతీసారు. కన్నూరు విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో చేరుకున్న ఆయన వాయుసేన ప్రత్యేక హెలికాప్టర్‌లో వయనాడ్ వెళ్లి ఏరియల్‌సర్వేద్వారా పరిస్థితిని సమీక్షించారు. కొండచరియలు విరిగిపడి తీవ్రంగా దెబ్బతిన్న ముండక్కై, చురాల్‌మల ఇతర ప్రాంతాల్లో ప్రధాని విహంగ వీక్షణచేసారు. కేంద్రమంత్రి సురేష్‌గోపితోపాటు గవర్నర్‌ఆరిఫ్ మహ్మద్‌ఖాన్;సిఎం పినరయి విజయన్‌లు కూడా ప్రధాని వెంట ఉన్నారు. అనంతరం రోడ్డు మార్గంలో కొండచరియలు విరిగిపడినప్రాంతాలకు మోడీచేరుకుని మొత్తం ఆ ప్రాంతం కలియ తిరిగారు. సహాయ కార్యక్రమాలు, బాధితుల తరలింపు వంటివిఅధికారులు ప్రధానికి నివేదిక ఇచ్చారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలోనే సుమారు 300 మందికిపైగా చనిపోయినట్లు అధికారులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# గూగుల్ హెడ్ ఆఫీస్‌కు వెళ్లిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్, ఆగస్టు10:** అమెరికాలో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సిఎం సందర్శించారు. ఈ సంస్థ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్ల సిఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. సిఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు,ఐటి పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు.

**ప్రముఖ బిజినెస్ కన్సల్టెంట్ ప్రొఫెసర్ రాంచరణ్‌తో సిఎం రేవంత్‌రెడ్డి భేటీ**

కాలిఫోర్నియా టూర్‌లో బిజిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రముఖ బిజినెస్ కన్సల్టెంట్ ప్రొఫెసర్ రాంచరణ్‌ను కలిశారు. ప్రపంచంలోని టాప్ కంపెనీల సీఈవోలు, బోర్డులతో పనిచేసిన 40 ఏళ్ల సుదీర్ఘ అనుభవం కలిగిన రాంచరణ్ సలహాలు,సూచనలు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో అవసరం అని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

అమెరికాలో కీలక వ్యాపార ఇన్‌ఫ్లూయెన్సర్ అయిన రాంచరణ్ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వ్యాపారం,ధోరణలు అమలు చేయడానికి అనేక ఆసక్తికరమైన ఆలోచనలు అందించారని అన్నారు. త్వరలోనే హైదరాబాద్ వచ్చి, రాష్ట్ర అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరామని, అందుకు ఆయన సుముఖత వ్యక్త చేసినట్లు సిఎం తెలిపారు.

# పునరుద్ధరణ

>> ఆయా సందర్భాల్లో స్దానికులనుంచి తీవ్ర వ్యతిరేక వ్యక్తమైంది. కొన్నింటిపై ఏపీ హైకోర్టు పిటిషన్‌లు దాఖలయ్యాయి.ఈ నేపథ్యంలో ఇటీవల అధికారంలోకి వచ్చి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ఆయా సాగునీటి ప్రాజెక్టులకు పాత పేర్లను కొనసాగించాలని నిర్ణయించింది.ఈ దిశలో ఉత్తర్వులు జారీ చేసింది.

# తెలంగాణకు స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ సహకారం

**బయోడిజైన్ రంగంలో నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యం**

**ప్రభుత్వంతో భాగస్వామ్యం... శాటిలైట్ సెంటర్‌పై ఆసక్తి**

**సిఎం రేవంత్‌కు లేఖను అందించిన యూనివర్సిటీ బృందం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు10:** తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ముందుకు వచ్చింది. అమెరికా పర్యటనలోఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. స్టాన్‌ఫోర్డ్ బైర్స్ సెంటర్ ఫర్ బయోడిజైన్ విభాగంలోని సీనియర్ ప్రతినిధులతో సమావేశమైంది.

ఈ సందర్భంగా హెల్త్‌కేర్‌లో కొత్త ఆవిష్కరణలు, విద్య,నైపుణ్య అభివృద్ధి అంశాలపైనే ప్రధానంగా చర్చలు జరిగాయి. తెలంగాణలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ,న్యూలైఫ్ సైన్సెస్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రభుత్వం వారిని ఆహ్వానించింది. పరస్పరం అధునాతన పరిజ్ఞానాన్ని పంచుకునే కార్యక్రమాలతో పాటు ఉమ్మడిగా పరిశోధనలు నిర్వహించాలనే అభిప్రాయాలు ఈ సమావేశంలో వ్యక్తమయ్యాయి.

తెలంగాణలో స్టాన్‌ఫోర్డ్ బయోడిజైన్ శాటిలైట్ సెంటర్‌ను ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయి. స్టాన్‌ఫోర్డ్ ఆధ్వర్యంలో జరిగే బయోడిజైన్ ఆవిష్కరణలను రాష్ట్రంలో అకడమిక్,హెల్త్‌కేర్ విభాగాలకు అనుసంధానం చేయాలని తన ఆలోచనలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వారితో పంచుకున్నారు. ఈ సమావేశం అనంతరం తెలంగాణ ప్రభుత్వానికి తగిన సహకారం అందిస్తామని యూనివర్సిటీలోని బయోడిజైన్ విభాగం అధిపతులు డాక్టర్ అనురాగ్ మైరాల్, డాక్టర్ జోష్ మాకోవర్ ప్రకటించారు.

తమ ఆసక్తిని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖను అందించారు. భారీ వైద్య పరికరాల పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించిందని,దీంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రస్తావించారు. వైద్య పరికరాల విద్య,కొత్త ఆవిష్కరణలకు తమ మద్దతు ఉంటుందని ఆ లేఖలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.... స్టాన్‌ఫోర్డ్ లాంటి ప్రఖ్యాత యూనివర్సిటీతో భాగస్వామ్యం పంచుకోవటం తెలంగాణ యువత భవితకు కొత్త బాటలు వేస్తుందన్నారు.

హెల్త్‌కేర్ రంగంలో యువతకు నైపుణ్యాల అభివృద్ధిని అందించేందుకు స్టాన్‌ఫోర్డ్ భాగస్వామ్యం కోరినట్లు తెలిపారు. ఇప్పటికే దేశంలో పరిశ్రమలు,కొత్త ఆవిష్కరణల్లో తెలంగాణ ముందంజలో ఉందని చెప్పారు. స్టాన్‌ఫోర్డ్ బయోడిజైన్ లాంటి ప్రపంచ స్థాయి విభాగాలు కలిసి వస్తే స్కిల్స్ డెవెలప్‌మెంట్‌లో ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయపడ్డారు. ఈ భాగస్వామ్యం ఒక్క తెలంగాణ వృద్ధికే కాకుండా... యావత్ ప్రపంచానికి హెల్త్‌కేర్ రంగంలో కీలకంగా నిలుస్తుందని అన్నారు. స్టాన్‌ఫోర్డ్ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏర్పాటయ్యే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ,లైఫ్ సైన్‌సెస్ యూనివర్సిటీల లక్ష్యం నెరవేరుతుందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణలో లైఫ్ సైన్‌సెస్,హెల్త్‌కేర్ పరిశ్రమల వృద్ధికి మరో ముందడుగు పడుతుందన్నారు.

# మాయలో పడొద్దు

>> చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాలోనూ సైబర్ సెల్ చురుగ్గా పనిచేయాలని ఆదేశించారు. మద్యం.గంజాయి.మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండన్నారు.రోజుకు 5 నుంచి 6 సైబర్ ఫిర్యాదులు అందుతున్నాయని విజయవాడ సిపి రాజశేఖర్ బాబు తెలిపారు. విద్యార్థులు, వైద్యులు ఐఎఎస్‌లు, ఇలా చాలా మంది మోసపోతున్నారని తెలిపారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేయాలని సూచించారు. జాతీయ స్థాయిలో సైబర్ క్రైమ్ పోర్టల్ మోసగాళ్ల ఆర్థిక లావాదేవీలను నిలిపివేస్తుందని చెప్పారు. 1930 పోర్టల్‌కు 98 బ్యాంకులతో అనుసంధానం ఉందని వివరించారు. సైబర్ మోసాల అవగాహన మాహా యజ్ఞాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని సిపి కోరారు. నేరనియంత్రణ దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేసారు.

# తీర్పు వాయిదా

>> వాయిదావేసింది. ఒలింపిక్స్ 50 కిలోల విభాగంలో ఫైనల్‌కు చేరిన వినేశ్‌కు బుధవారం ఊహించనిషాక్ తగిలింది. 100 గ్రాముల అదనపు బరువు కారణంగా నిర్వాహకులు ఆమెను అనర్హురాలిగాప్రకటించారు. దాంతోభారమైన హృదయంతో ఆమె రెజ్లింగ్‌కే వీడ్కోలు చెప్పింది. తర్వాత ఆడ్‌హాక్ ప్యానెల్ క్రీడాకోర్టులో తనకు న్యాయంచేయాలని గురువారం జరిగే ఫైనల్‌లో తనను అనుమతించాలని అప్పీలుచేసింది. కానీ కోర్టు ఆలస్యంగా స్పందించింది. సిఎసి అనేది ఒక అంతర్జాతీయ సంస్థ క్రీడలకు సంబంధించిన వివాదాలను మధ్యవర్తిత్వంద్వారా పరిష్కరిస్తుంది.


THE GOVERNMENT OF BODOLAND
Results of 10/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 178126
2nd Prize Rs.7000/- 55583
3rd Prize Rs.3500/-
03172 12388 13355 28684 28967
32788 33136 51520 67455 85942
4th Prize Rs.200/-
0020 0301 1690 1817 3422
5953 6504 7157 9545 9890
5th Prize Rs.100/-
1364 1792 2553 2845 3169
4503 5304 5560 7840 9653
6th Prize Rs.50/-
0006 1802 3625 5355 6807 8468
0333 1866 3651 5638 6977 8621
0440 2085 3863 5686 7004 8668
0499 2397 4041 5740 7068 8717
0515 2414 4142 5791 7073 8887
0544 2608 4147 5833 7104 8904
0598 3006 4175 5869 7188 8926
0938 3081 4366 5873 7328 9159
0982 3088 4367 5899 7467 9270
1005 3133 4722 5935 7601 9288
1102 3171 4787 5958 7662 9617
1237 3339 4942 5986 7709 9717
1383 3377 5018 6100 7775 9724
1391 3511 5134 6338 7863 9826
1422 3515 5179 6665 8013 9891
1428 3589 5211 6687 8236
1707 3600 5336 6804 8436

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 620769
2nd Prize Rs.7000/- 84918
3rd Prize Rs.3500/-
01412 02969 20395 27113 55239
65910 68603 78820 79420 83511
4th Prize Rs.200/-
1890 2267 2620 5583 5958
6178 6495 8410 8628 9887
5th Prize Rs.100/-
0265 0691 2795 2958 3183
3777 5554 5618 8127 9004
6th Prize Rs.50/-
0057 1917 3480 5066 6559 8743
0270 2174 3481 5139 6585 8817
0300 2209 3541 5166 6612 8921
0350 2238 3543 5461 6826 8937
0680 2285 3545 5469 6918 9142
0720 2417 3827 5476 6949 9256
0753 2446 3879 5481 7012 9292
0961 2465 3881 5584 7223 9310
1081 2471 3958 5600 7348 9328
1205 2515 4010 5632 7490 9387
1235 2525 4100 5652 7562 9425
1247 2825 4125 5898 7677 9597
1371 2847 4165 6140 7877 9646
1398 3230 4530 6185 7955 9769
1460 3375 4542 6186 8063 9888
1558 3410 4846 6491 8068
1641 3461 4933 6514 8509

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 479125
2nd Prize Rs.7000/- 27452
3rd Prize Rs.3500/-
13907 18895 35752 38305 43195
48619 66774 68972 85647 99138
4th Prize Rs.200/-
0635 1406 1546 2245 2786
3553 3731 3798 7100 9025
5th Prize Rs.100/-
1964 2043 3272 3759 4543
4815 6603 6654 7461 8104
6th Prize Rs.50/-
0120 2041 3893 4909 7050 8443
0338 2077 3927 4996 7085 8500
0383 2308 3947 5104 7172 8612
0472 2323 4004 5177 7294 8648
0577 2485 4150 5377 7525 8786
0592 2580 4182 5506 7715 8861
0648 2678 4209 5618 7759 9009
0739 2730 4214 5669 7764 9169
0839 2868 4239 5676 7925 9190
0928 3060 4242 5719 7997 9403
0938 3273 4362 5738 8020 9409
0947 3332 4446 6239 8122 9658
1319 3406 4509 6425 8199 9694
1465 3417 4577 6539 8226 9775
1638 3429 4674 6541 8282 9848
1736 3501 4684 6732 8289
1894 3733 4834 6996 8401

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 721817
2nd Prize Rs.7000/- 18352
3rd Prize Rs.3500/-
04096 04378 15426 31497 34856
55372 61436 70203 89878 92076
4th Prize Rs.200/-
0358 1843 2228 2612 2756
2780 3536 6350 6400 6572
5th Prize Rs.100/-
0442 1154 1665 4308 6567
6784 7881 7898 8880 9855
6th Prize Rs.50/-
0048 2246 4661 5636 7673 8896
0055 2388 4679 5847 7676 8912
0380 2512 4804 6273 7834 8950
0389 2578 4814 6276 7897 9154
0400 2730 4893 6368 7947 9217
0923 2959 4944 6383 7968 9254
1060 3560 5031 6595 7988 9261
1102 3630 5097 6865 8145 9319
1126 3776 5204 7026 8220 9529
1423 4086 5281 7036 8254 9588
1498 4185 5285 7134 8454 9594
1545 4207 5419 7213 8524 9734
1551 4271 5468 7254 8597 9758
1646 4332 5494 7295 8681 9826
1756 4474 5577 7352 8725 9892
2123 4482 5622 7384 8734
2160 4565 5635 7599 8882

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/08/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 661936
2nd Prize Rs.7000/- 27431
3rd Prize Rs.3500/-
10486 20167 32524 47268 48981
52663 57948 77897 86786 91799
4th Prize Rs.200/-
0168 1185 2530 6310 6386
6637 7684 7895 8602 9196
5th Prize Rs.100/-
1738 1795 3641 4641 4677
4721 5919 5933 9382 9975
6th Prize Rs.50/-
0055 1606 3537 5199 6732 8370
0207 1841 3574 5275 6781 8429
0245 2171 3677 5287 6946 8447
0347 2209 3877 5330 6980 8485
0461 2330 4055 5341 7066 8505
0463 2478 4123 5529 7083 8576
0543 2517 4332 5608 7103 9229
0669 2675 4354 5648 7226 9393
0674 2732 4464 5740 7413 9420
1021 2733 4771 5765 7427 9449
1238 2787 4825 5788 7505 9482
1333 2949 4891 6188 7539 9543
1337 3144 4903 6211 8009 9771
1369 3187 4931 6222 8023 9955
1404 3273 4993 6282 8029 9982
1521 3300 5089 6358 8081
1570 3448 5197 6542 8083

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 194348
2nd Prize Rs.7000/- 19551
3rd Prize Rs.3500/-
01413 01835 22207 25842 28517
28722 42805 48686 67488 96777
4th Prize Rs.200/-
0285 4034 4321 5849 6056
6263 6482 7074 9847 9914
5th Prize Rs.100/-
0157 3104 4053 5860 5910
7196 7770 8319 8612 9510
6th Prize Rs.50/-
0011 1636 3539 5683 6878 8733
0251 1779 3566 5727 7100 8947
0317 1883 4060 5790 7144 8978
0429 1982 4253 5795 7181 9000
0601 2104 4280 5915 7705 9118
0605 2277 4467 6203 7741 9246
0660 2294 4473 6216 7896 9262
0767 2314 4528 6316 7940 9386
0783 2452 4579 6335 8004 9465
0797 2957 4606 6367 8041 9672
1060 3046 4718 6371 8052 9712
1300 3073 4765 6520 8081 9867
1340 3097 4778 6638 8144 9875
1428 3317 5046 6685 8269 9926
1446 3388 5323 6765 8551 9980
1510 3418 5364 6768 8559
1539 3468 5397 6847 8615

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 129404
2nd Prize Rs.7000/- 43545
3rd Prize Rs.3500/-
12658 15838 28400 46328 55732
70916 74726 86305 88854 94142
4th Prize Rs.200/-
0565 0675 1338 4892 5074
6918 7022 7803 8279 8825
5th Prize Rs.100/-
0343 0810 1420 1548 1898
2442 2561 5764 7431 8084
6th Prize Rs.50/-
0112 1877 3455 5158 6944 8871
0159 1908 3622 5235 6966 8883
0259 2015 3833 5326 7002 8965
0260 2071 3871 5484 7171 9084
0419 2124 3924 5502 7198 9093
0573 2245 4144 5687 7385 9139
0583 2278 4166 5763 7510 9264
0591 2588 4346 5815 7712 9265
0678 2606 4460 6092 7973 9276
0740 2616 4484 6135 8115 9575
0849 2629 4503 6183 8124 9756
1191 2833 4623 6260 8127 9799
1274 2853 4718 6290 8195 9890
1276 2987 4778 6332 8277 9939
1510 3116 4837 6433 8521 9985
1644 3234 4886 6637 8602
1844 3439 5042 6802 8632

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 168760
2nd Prize Rs.7000/- 20307
3rd Prize Rs.3500/-
02594 06234 17951 25796 40629
52014 64565 84640 93857 99333
4th Prize Rs.200/-
3806 4281 4862 5203 7247
7552 7972 8992 9645 9815
5th Prize Rs.100/-
2832 3875 3999 5834 6159
6375 6718 7174 7231 7427
6th Prize Rs.50/-
0072 1679 3726 5300 6538 8401
0120 1748 3727 5317 6593 8418
0171 1791 3807 5572 6614 8535
0215 1799 3870 5670 6625 8770
0362 1841 3877 5686 6812 8816
0429 2036 3880 5783 6856 8859
0631 2434 3965 5955 6862 8967
0650 2629 4074 6008 6942 8976
0797 2733 4145 6033 7008 9068
0805 2797 4284 6148 7196 9113
0822 2896 4295 6205 7304 9173
0908 3488 4347 6206 7477 9639
1058 3518 4457 6281 7516 9701
1108 3526 4591 6318 7842 9721
1211 3530 4997 6392 8049 9955
1454 3662 5123 6401 8153
1554 3663 5159 6477 8190

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/08/2024
M.R.P. ₹.2/-

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 454603
2nd Prize Rs.7000/- 32847
3rd Prize Rs.3500/-
19701 21747 32539 43476 54836
65205 65593 76393 87958 98900
4th Prize Rs.200/-
1967 2247 3460 5269 7637
7814 7846 8383 8488 9830
5th Prize Rs.100/-
0261 1237 1998 3099 4094
4575 5493 8221 8509 9568
6th Prize Rs.50/-
0081 1546 3444 5072 7044 8591
0167 1716 3452 5160 7225 8660
0221 1719 3600 5264 7318 8678
0297 1991 3673 5298 7343 8770
0428 2167 4000 5769 7365 8852
0550 2239 4050 5772 7438 8860
0632 2250 4144 5863 7611 9176
0661 2276 4153 5935 7617 9298
0680 2495 4225 5942 7642 9598
0870 2611 4500 6194 7842 9746
0883 2894 4613 6342 7849 9787
1032 2933 4615 6347 7924 9797
1143 3038 4630 6394 8139 9836
1310 3069 4658 6524 8210 9856
1360 3130 4970 6675 8227 9903
1475 3326 5045 6742 8413
1511 3333 5065 7007 8491

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 153308
2nd Prize Rs.7000/- 75128
3rd Prize Rs.3500/-
18989 29293 31285 31679 42733
53607 64331 75665 86154 97375
4th Prize Rs.200/-
1092 2302 2365 5380 5638
6370 7992 8945 9158 9162
5th Prize Rs.100/-
0413 1401 4827 6831 6909
7707 7955 8329 8418 8441
6th Prize Rs.50/-
0087 2778 4632 6214 7630 8765
0212 2784 4646 6261 7631 8865
0271 3066 5034 6297 7683 8988
0275 3190 5040 6463 7782 9005
0457 3340 5167 6607 7890 9044
0520 3473 5400 6717 7901 9072
0828 3564 5634 6806 7988 9198
0985 3641 5704 6815 8025 9280
1279 3659 5743 6825 8121 9356
1508 3856 5815 6915 8137 9399
1533 3865 5971 7190 8161 9446
1710 4057 5989 7275 8284 9644
2248 4086 6026 7346 8286 9790
2388 4219 6052 7475 8487 9895
2400 4238 6075 7542 8547 9942
2647 4440 6173 7584 8571
2770 4446 6205 7626 8720


# తెలంగాణలోను అధికారంలోకి

>>తెలంగాణ టిడిపి అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని సిఎం చంద్రబాబు ముఖ్యనేతల సమావేశం సమయంలో చెప్పినట్లు తెలుస్తుంది. తెలంగాణలో పార్టీ బలోపేతంపై త్వరలో యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తామన్నారు. కార్యకర్తల మనోభావాల ప్రకారమే పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

ఉభయ తెలుగు రాష్ట్రాలో టిడిపి కార్యకలపాలను ముమ్మరం చేస్తామని,తెలంగాణ తెలుగుదేశానికి పూర్వవైభవం పునరుద్దరణ కావడం ఖాయమని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు తెలిపారు. ఏపీలో మనం సంఘటితంగా కష్టనష్టాలకు ఓర్చి, రాక్షసపాలనను గద్దెదించామన్నారు. తెలంగాణలోను మన పార్టీకి పూర్వవైభవం వస్తుందన్నారు. పార్టీ వ్యూహత్మకంగా తెలంగాణాలో ఆస్తిత్వాన్ని చాటుకుంటుందన్నారు.పరిపాలనా పరంగా ఏపీలో కేవలం రెండు నెలల వ్యవధిలో మనదైన ముద్ర వేయగలిగామన్నారు.గత ప్రభుత్వ అయిదేళ్ళ రాష్ట్రంలోని అన్ని వ్యవస్దలను అస్తవ్యస్తం చేసిందన్నారు.ఆ పరిస్దితులను అధిగమిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాల సాంకేతికపరంగా ప్రపంచంలోనే అగ్రభాగన నిలుస్తాయన్నారు. తెలంగాణాలో పార్టీ బలీయంగా ఉన్నా, కార్యనిర్వాహణ విషయంలో మన వ్యూహత్మక అడుగుల విషయంలో రాష్ట్రీయ నాయకులు తొందరపాటు చర్యలు దిగి వారి భవిష్యత్తును దెబ్బ తీసుకున్నారన్నారు.తెలంగాణాలో టిడిపికి పూర్వవైభవం వచ్చెలా నాయకులు,కార్యకర్తలు పనిచేయాలన్నారు. పార్టీని ఎలా బలపర్చాలన్నదే తన ఆలోచన అన్నారు.కొన్ని ప్రత్యేక పరిస్దితుల్లో ఇక్కడ పార్టీ అధ్యక్షున్ని పెట్టలేదు.ఇక్కడ గత రెండు ఎన్నికలకు దూరంగా ఉన్నామన్నారు.దీనిపై అనేక ఉహజనిత ప్రశ్నలకు అప్పుడే సమాధానం చెప్పాను.రాజకీయంగా మన ఎత్తుగడలు మనకుంటాయన్నారు.ఏపీలో పాలన వ్యవస్ద బాగా పాడైన దశలో మనం చక్కదిద్దాం. ఇప్పుడు ఏపీలో ఆలయాలపై దాడులు జరగడం లేదన్నారు. గత ప్రభుత్వంలో ఆలయాలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.తెలంగాణలో తెలుగు జాతి ఎదగాలి.విజన్ 2047 కోసం పని చేస్తామన్నారు.2047 వరకు ప్రపంచంలో ఉన్న తెలుగువారు ఉన్నత స్దాయిలో ఉండాలన్నారు.

# డిపాజిట్లు పెంపుకోసం వినూత్న ఉత్పత్తులు ప్రవేశపెట్టాలి

**రుణాలు డిపాజిట్లమధ్య సమతూకం అవసరం: ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్**

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గుతున్న వేళ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకులకు కీలక సూచనచేసారు. ప్రజలనుంచి డిపాజిట్లను ఆకర్షించేందుకు కొత్తకొత్త ఉత్పత్తులను తీసుకురావాలని సూచించారు. భారతీయ రిజర్వుబ్యాంకు బోర్డు సమావేశం తర్వాత ఆమె మీడియాతో మాటాడారు. రుణాలకు, డిపాజిట్లకు బ్యాంకులు సమతూకం పాటించాలన్నారు. డిపాజిట్లసేకరణ విషయమై బ్యాంకులు దృష్టిసారించాలని నిర్మలా సీతారామన్ అన్నారు. తద్వారా వచ్చిన నిధులను అవసరమైన వారికి రుణాలుగా సమకూర్చాలన్నారు. అప్పుడే డిపాజిట్లకు, రుణాలకుమధ్య ఉన్న అంతరం తగ్గుతుందన్నారు. ఇందులో భాగంగా వినూత్న ఆకర్షణీయ డిపాజిట్ పథకాలు తీసుకురావాలన్నారు.

ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ సైతం మాట్లాడుతూ వడ్డీరేట్లను క్రమద్దీకరణనుంచి మినహాయించామని, బ్యాంకులు సొంతంగా డిపాజిట్లు పెంచుకోడానికి రేట్లను పెంచుకునే వెసులుబాటు ఉందన్నారు.

ఈ అంశంలో బ్యాంకులకు పూర్తి స్వేచ్ఛ ఉన్నదన్నారు. ఇటీవలే ఆర్బీఐ ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలను వెల్లడించిన సందర్భంగా కూడా డిపాజిట్ల అంశాన్ని ప్రస్తావించామని ఆర్బీఐ గవర్నర్ చెప్పారు.

# బంగ్లా సుప్రీంకోర్టు సిజె రాజీనామా

>> హసీనా రాజీనామాచేసిన తర్వాత కూడా ఆందోళనలు ఎక్కడా తగ్గలేదు. మొత్తంగా ఇప్పటివరకూ 450 మంది చనిపోయారు. వారిలో కొంతమంది పోలీస్ అధికారులు కూడా ఉన్నారు. హసీనాపై హత్యఆరోపణలు పెరిగాయి. బలవంతంగా అదృశ్యంచేయడం, మనీలాండరింగ్, అవినీతి అభియోగాలునమోదుచేసారు. అందువల్ల ఇపుడు ఖచ్చితంగా విచారణ ఎదుర్కొనాల్సి ఉంటుందని ప్రతిపక్ష బంగ్లాదేశ్‌నేషనలిస్టుపార్టీ సీనియర్ సభ్యుడు అమిర్ ఖోస్రూమహ్మద్‌చౌదరి స్పష్టంచేసారు. ఇదిలా ఉంటే పోలీసులు కూడా సమ్మెచేయనున్నట్లు ప్రకటించారు. తమ భద్రతకు హామీ ఇస్తే తప్ప తాము విధుల్లో చేరేదిలేదని వారు పేర్కొన్నారు. మాజీ ప్రధాని హసీనా న్యూఢిల్లీలో ఆశ్రయం పొందుతున్నారు. ఎన్నికల్లో పాల్గొంటారని, దేశానికి తిరిగి వెళతారని ఆమె తనయుడు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌లోని అనేకమంది హిందూ మతస్తుల ఇళ్లు, వ్యాపారసంస్థలనున దగ్ధంచేసారు. కొన్నింటినిధ్వంసంచేసారు.

దీనితో వాయవ్య బంగ్లాదేశ్‌లో ఉన్న అనేకమంది పొరుగుననే ఉన్న భారత్‌కు తరలిపోతున్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక చీఫ్ మహ్మద్‌యూనస్ మతపరమైన పెద్దలందరికీ విజ్ఞప్తిచేస్తూ శాంతియుతంగా వ్యవహరించాలని అభ్యర్థించారు. పోలీసు కాల్పుల్లో తనముందే చనిపోయిన ఒక తల్లి ఏడుపు చూసి తాను కదలలేకపోయానని ఆయన ఈసందర్భంగా అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 11-08-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
సప్తమి పూర్తి
స్వాతి పూర్తి
వర్జ్యం మ.12.02-1.49,
దు.సా.4.58-5.49,
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.40-7.15
రాహుకాలం - సా.4.30-6.00

## వారఫలం

**మేషం:** వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో ముందుకు సాగుతారు.

**వృషభం :** గృహ నిర్మాణ ఆలోచనలు కలసివస్తాయి. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. రుణాలు తీరి ఊరటచెందుతారు.

**కర్కాటకం :** దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**సింహం:** కీలక విషయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఆరోగ్యంపట్ల చాలా జాగ్రత్త అవసరం.

**కన్య :** సన్నిహితులతో తగాదాలు ఏర్పడవచ్చు. భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**తుల :** వాహనాలు కొనుగోలుచేస్తారు. కాంట్రాక్టర్లు లాభసాటిగా సాగుతాయి. వస్తులాభం.

**వృశ్చికం:**ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**ధనుస్సు:** బంధువులతో అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు. మెలుకువ చాలా అవసరం.

**మకరం:** సోదరులనుండి కీలక సమాచారం అందుతుంది. చర్చాగోష్టులలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** కుటుంబసభ్యుల సాయంతో ముందుకు సాగుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మీనం :** దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకులుపెడతాయి. వృత్తి - వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

11-8Pg3exHMNWJQE.qxd:11-8Pg3exHMNWJQE.qxd 01/01/01 8:50 AM Page 1



# మొదటిఘాట్ మార్గంలో భక్తుల భద్రతపై ఆలోచన రాదా!?

## పుట్‌ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం ప్రతిపాదనలు కాగితాల్లోనే?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** 'ఏడుకొండలవాడా గోవిందా..ఆపదమొక్కులవాడా గోవిందా..గోవింద' అంటూ భక్తితో అలిపిరి మార్గంలో కాలినడకన వస్తున్న భక్తులు మొదటిఘాట్‌లో ఒకటిన్నరకిలోమీటరు దూరం వరకు అభద్రతతో రోడ్డుమార్గంలో నడవడం జరుగుతుంది. ఇక్కడ భక్తులకోసం పుట్‌ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం చేయాలని దశాబ్దకాలం క్రిందట అప్పటి టిటిడి ఇఒ డాక్టర్ దొండపాటి సాంబశివరావు, జెఇఒ శ్రీనివాసరాజు భక్తుల ఇబ్బందులుపై స్వయంగా పరిశీలించి ప్రతిపాదనలు చేశారు. ఇందుకు టిటిడి ఇంజనీర్లు కూడా అవసరమైన కార్యాచరణ సిద్ధం చేసినా చివరకు భక్తుల భద్రతపై దృష్టి సారించలేదు. పైగా కిలోన్నరమీటరు దూరం ఉన్న మోకాలిపర్వతం వరకు భక్తులు గుంపులుగుంపులుగా ఘాట్‌రోడ్డుపై అటూ ఇటూ నడుస్తుంటారు. ఇక్కడ ఏదేని అజాగ్రత్తగా వ్యవహరించినా వాహనాలు ఢీ కొనడం, గాయాలవడం జరుగుతుంది. గతంలో ఈ ఘాట్‌లో మోకాలి పర్వతం సమీపంలో కర్ణాటక భక్తులపైకి లారీ దూసుకెళ్ళి ఇద్దరు ఘటనాస్థలంలోనే తీవ్ర క్షతగాత్రులై రెండు కాళ్ళుకోల్పోయారు. అప్పట్లోనే ఇక్కడ నడచివచ్చే భక్తుల భద్రతపై ప్రత్యేక



దృష్టి సారించారు. అయినా ఆచరణకు మాత్రం నోచుకోలేదు. ఆ తరువాత అడపాదడపా ఘాట్‌లో వాహనాలు ఢీకొని భక్తులు గాయాలకు గురవుతున్నారు. మొదటిఘాట్‌లో 7వ మైలు వద్ద అభయ ఆంజనేయస్వామి విగ్రహం నుండి అవ్వాచారి కోన అక్కగార్లగుడి వరకు భక్తులు కాలినడకన రోడ్డుపై నడవడం జరుగుతుంది. ఈ మార్గంలో అప్పట్లో భక్తుల భద్రత దృష్ట్యా కొంతమేరకు పుట్‌ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేశారు. ఇదీ కూడా ఉపయోగంలో లేదు. శాశ్వతంగా భక్తుల భద్రతకు చర్యలు తీసుకోవడంలో టిటిడి అధికారులు దృష్టి పెట్టాల్సి ఉంది. గత ఐదేళ్ళలో మొదటిఘాట్‌లో ఈ రోడ్డుమార్గంలో భక్తుల భద్రతకు పుట్‌ఓవర్‌బ్రిడ్జి నిర్మాణంగానీ, రోడ్డుపక్కనే ప్రత్యామ్నాయ సురక్షిత మార్గం ఏర్పాటుపై చర్చించిన పాపానలేదు. ప్రతిరోజూ అలిపిరి నడకమార్గంలో 20వేలమంది వరకు భక్తులు కాలినడకన తిరుమలకు వస్తున్నారు. వీరిలో చిన్నపిల్లలు, వృద్ధులు కూడా ఉన్నారు. తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే వాహనాలన్నీ ఈ రోడ్డుపై ప్రయాణిస్తుంటాయి. ఇక్కడ తిరుమలకు చేరుకునే కాలినడక భక్తులు రోడ్డును దాటే సమయంలో అడపాదడపా ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది భక్తులకు రక్షణగా నిలుస్తున్నా ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2గంటలవరకు వీళ్ళు కూడా కనిపించరు. మరీ రాత్రి వేళల్లో మొదటిఘాట్‌లో కాలినడకన వచ్చే భక్తులకు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్దనుండి మోకాలిపర్వతం వరకు రోడ్డుమార్గంలో భద్రత కరువైంది. ఇప్పటికైనా టిటిడి అధికారులు ఈ మార్గంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపం నుండి మోకాలిపర్వతం వరకు కాలినడకన వచ్చే భక్తుల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవడంపై దృష్టి పెడతారని భక్తులు ఆశిస్తున్నారు. తిరుపతి అలిపిరి నుండి కాలిన డకన తిరుమలకు వచ్చే భక్తులేగాక ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానంతరం తిరుగు ప్రయాణమయ్యే కొందరు కాలినడక భక్తులు కూడా ఇదే రోడ్డుపై వెళ్లాలి.

# సీమ మీదుగా వేళాంగణి ఉత్సవాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 10 ప్రభాతవార్త:** తమిళ నాడులోని నాగపట్నంలో వెలసిన వేళాంగణి మాత వార్షిక ఉత్సవాలను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేశాఖ ముంబై వేళాంగణి- ముంబైల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ముంబై ఎల్‌టిటి నుంచి వేళాంగిణి వెళ్లే నెంబర్ 01161 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 26న సోమవారం ముంబై నుంచి మధ్యాహ్నం 1:00 గంటలకు బయల్దేరి, మంగళవారం రాత్రి 11:50 గంటలకు వేళాంగణి చేరుకుం టుంది. తిరుగుప్రయాణంలో వేళాంగిని నుంచి ముంబై ఎల్‌టిటి వెళ్లే నెంబర్ 01162 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28న మధ్యాహ్నం తెల్లవారుజామున 3:00 గంటలకు వేళాంగణి నుంచి బయల్దేరి, గురువారం సాయంత్రం 4:20 గంటలకు ముంబై ఎల్‌టిటి చేరుకుంటుంది. అలాగే ముంబై బాంద్రా టెర్మినస్ నుంచి వేళాంగణిన వెళ్లే నెంబర్ 09093 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27, సెప్టెంబర్ 6 తేదీల్లో మంగళ, శుక్రవారాల్లో రాత్రి 9:20 గంటలకు ముంబై బాంద్రా టెర్మినల్ నుంచి బయల్దేరి బుధ, శనివారాల్లో ఉదయం 8:30 గంటలకు వేళాం గణి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వేళాంగణి నుంచి ముంబై బాంద్రా టెర్మినస్‌కు బయల్దేరే నెంబర్ 09094 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29, సెప్టెంబర్ 8 తేదీల్లో గురు, ఆదివారాల్లో రాత్రి 10:00 గంటలకు వేళాంగణి నుంచి బయల్దేరి శుక్ర, మంగళవారాల్లో మధ్యా హ్నం 3:00 గంటలకు ముంబై బాంద్రా టెర్మి నస్‌కు చేరుకుంటుంది. ముంబై ఎల్‌టిటి నుంచి వేళాంగణి వెళ్లే నెంబర్ 01163 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 7న, వనివారం మధ్యాహ్నం ముంబై ఎల్‌టిటి నుంచి బయల్దేరి ఆదివారం రాత్రి 11:50 గంటలకు వేళాంగణి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వేళాంగణి నుంచి ముంబై ఎల్‌టిటి వెళ్లే నెంబర్ 01164 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 09న సోమవారం తెల్లవారుజామున 3:00 గంటలకు బయల్దేరి, మంగళవారం సాయంత్రం 4:00 గంటలకు ముంబై ఎల్‌టిటి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో రాయలసీమజిల్లాల్లోని మంత్రాల యం, గుంతకల్లు, తాడిపత్రి, కడప, రేణిగుంట స్టేషన్‌లతోపాటు అన్ని ముఖ్యమైన రైల్వే స్టేషన్‌లలో నిలుస్తాయి.

# సిఎం చంద్రబాబు ఢిల్లీలో బాహుబలి అయ్యారు

### పోలవరం ప్రాజెక్టు లెక్కలు చెప్పాలి..

### జగన్‌లో రెండు నెలలకే ఓపిక పోయింది

### కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్



శనివారం కుప్పంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కేంద్రమంత్రి చింతామోహన్

**కుప్పం, ఆగస్టు 10 ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబునాయుడు ఢిల్లీలో బాహుబలి అయ్యారని కేంద్రమాజీ మంత్రి చింతామోహన్ పేర్కొన్నారు. శనివారం కుప్పం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం చంద్రబాబుకు ఇంత అదృష్టం పడుతుందని తాను యాభై ఏళ్ల క్రితం ఊహించలేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అటకెక్కాయని మాజీ సిఎం జగన్ గగ్గోలు పెట్టడం తగదన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు అంత అమాయకుడు కాదని పరిపాలనలో జాగ్రత్తపరుడని పేర్కొన్నారు. రెండు నెలలకే జగన్‌లో ఓపిక పోయిందని పేర్కొన్నారు. నెల్లూరు, నంద్యాల మధ్య తరచూ జగన్ తిరుగుతున్నారని విమర్శించారు. తాను ఇటీవలే అమరావతికి వెళ్లివచ్చానని మంత్రులు, అధికారులు, పోలీసులు పనిచేస్తున్నారన్నారు. సిఎం చంద్రబాబునాయుడు అమరావతి, పోలవరం ప్రాజెక్టులే కాక తిరుపతి నగరం, కుప్పాన్ని అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం సంతోషకరమన్నారు. పోలవరం ప్రాజెక్టుకు మరో నలభై వేల కోట్లు ఖర్చు అవుతుందని పేర్కొంటున్నారని అసలు ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. గతంలో సిఎంలుగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, వైఎస్ జగన్, ప్రస్తుత సిఎం చంద్రబాబునాయుడులు తమ పాలనల్లో పోలవరానికి చేసిన ఖర్చుల లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో సిఎంగా జగన్ అప్పులు తెచ్చిన లక్షల కోట్లలో ఏయే జిల్లాలకు ఏమేర నిధులు ఇచ్చారో బయటపెట్టాలన్నారు. ఒబిసిలకు దేశంలో చట్ట సవరణ చేసి 27శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత సోనియా గాంధీదేన్నారు. దేశ జనాభాలో ఒబిసిలు 45శాతం మంది ఉన్నారని అలాంటి ఒబిసిలకు సుప్రీ ంకోర్టు కొలీజియంలో తగు స్థానాలు లేవన్నారు. 34మంది సుప్రీంకోర్టు జడ్జిల్లో కేవలం ముగ్గురు నలుగురు మంది మాత్రమే ఒబిసిలు ఉన్నారని పేర్కొన్నారు. రిజర్వేషన్ల జోలికి వెళ్లడం మంచిది కాదన్నారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రిజర్వేషన్ల జోలికి వెళ్లి కట్టుబట్టలతో దేశం విడిచే పరిస్థితి వచ్చిందని గుర్తు చేశారు. భారతదేశంలో అంటరాని తనం ఇంకా ఉందని తమిళనాడులో ఈ విధానం కన్పిస్తోందని పేర్కొన్నారు. ఈ అంటరానితనాన్ని కాంగ్రెస్ గతంలో కొంత మేర తగ్గించిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఫైనాన్స్ కార్పోరేషన్‌ను మరలా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు తిరుమల శ్రీవారి దర్శనం కల్పించేలా కృషి చేస్తానన్నారు.

# విదేశాల్లో ఉద్యోగాల పేరిట మోసం చేసే గ్యాంగ్‌లు ఏపి లోనే ఎక్కువ

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విదేశాల్లో ఉద్యోగాల ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేసి వేలాది రూపాయలను కాజేస్తున్న ఏజంట్ల ముఠాలు అధికంగానే ఉన్నాయి. కీలకంగా కండోడియా, థాయ్ లాండ్,మలేసియా, అమెరికా, కెనడా దేశాలో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఏర వేసి,దోపిడి సాగిస్తున్నాయి, ముఖ్యంగా ఈ రకమైన నేరాలకు విజయవాడ, విశాఖ, ఉభయగోదావరి జిల్లాల్లోని మూడు కీలక నగరాల్లో ఈ నేరాలు జరుగుతున్నాయి.ఈ ముఠాలకు పరోక్షంగా అన్ని రాజకీయ పార్టీల నేతల మద్దతు ఉందనే ఆరోపణలు ఎక్కువగానే ఉన్నాయి. ఈ క్రమంలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లోను ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసగించే మాఫియాలు ఉన్నారని కేంద్రం ప్రకటించింది. ఏపీలోనే ఇటువంటి వాళ్ల ఎక్కువగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వ గణాం కాలు చెబుతున్నాయి. విదేశాల్లో ఉద్యోగాల పేరుతో మోసం చేసే ఏజెంట్లు సంస్థల జాబితాలో ఏపీ అగ్రస్థానంలో ఉంది.

ఈ రకం మోసాలపై లోక్‌సభలో టీడీపీ సభ్యులు హరీష్ బాలయోగి, బైరెడ్డి శబరి అడిగిన ప్రశ్నలకు ఇటీవల లోక్‌సభలో విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. విదేశాల్లో ఉద్యోగాల పేరుతో ఏపీలో భారీగా మోసాలు జరుగు తున్నాయని, గత నాలుగేళ్లుగా ఇవి ఎక్కువగా నమోదు అయినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ తరహా ఫిర్యా దులను ఏపీ పోలీస్ యంత్రాంగం సీరియస్‌గా తీసుకోలేదని వివరించింది. విదేశాలలో ఉద్యో గాల పేరుతో ఏజెంట్లు కూడా ఈ నాలుగేళ్ల లోనే ఎక్కువగా పెరిగారని తెలిపింది.ఈ ప్రకటనకు సంబంధించి రాజకీయ పక్షాల నాయ కుల్లో ప్రకంపనలు పుట్టాయన్నారు. ఇటువంటి ముఠాలు కేవలం ఒకరాజకీయ పార్టీకి పరిమి తమయ్యారనుకోవడానికి వీలులేదని,అన్ని పార్టీలో వీరున్నారని పోలీసువర్గాలే వ్యాఖ్యానిస్తున్నాయి.





ఆలయ ఇఒ కెఎస్ రామారావుకు బంగారు హారమును అందచేస్తున్న దాతలు, బంగారు హారము

# శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య కల్యాణ మహోత్సవం

## దుర్గమ్మకు బంగారు నత్తు హారాలు బహూకరణ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 10, ప్రభాతవార్త:**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివార్లకు ప్రతి మాసం షష్టి తిథి రోజున నిర్వహించే కళ్యాణం శుక్రవారం వేడుకగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కెఎస్ రామారావు మరియు దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు కమిషనర్ ఎస్ సత్యనారాయణలు పాల్గొని పూజలు నిర్వహించారు.

**దుర్గమ్మకు బంగారు నత్తు హారాలు బహూకరణ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన దుర్గమ్మకు హైదరాబాద్‌కు చెందిన ఎస్ దయానంద్ దంపతులు అమ్మవారికి అలంకరణ నిమిత్తం 52గ్రాముల బంగారు నత్తును దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ మరియు ఆలయ ఈవో కెఎస్ రామారావు'లకు కానుకగా అందచేశారు. అలాగే కృష్ణా జిల్లా చల్లపల్లి చింతలమడికి చెందిన ఎస్ వెంకట సుబ్బారావు కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారికి 25 గ్రాముల బంగారు హారమును అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదముఅమ్మవారి చిత్రపటము అందచేశారు.

**దుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి అలిశెట్టి లక్ష్మీనారాయణ దంపతులు, ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరనాథ్ దంపతులు రాగా వారికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదాశీర్వచనం, ప్రసాదము, అమ్మవారి చిత్రపటము అం ద చేశారు. జస్టిస్ హరనాథ్ దంపతులు అమ్మ వారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు.

**ధర్మపదంలో ప్రవచనాలు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ధర్మపదం కళావేదికపై శనివారం బ్రహ్మశ్రీ శలాక రఘునాథ శర్మ ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం వారికి వేదపండితులు పూలమాలతో అలంకరించి, శాలువతో సన్మానించారు.





బంగారు నత్తు బహూకరిస్తున్న దాతలు, బంగారు నత్తు





ఆలయ డిఈవోకు అన్నదాన విరాళం అందచేస్తున్న దాతలు,రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులకు అమ్మవారి చిత్రపటం అందచేస్తున్న ఆలయాధికారులు

# తిరుమల సమాచారం



## 15 నుంచి తిరుమలేశుని పవిత్రోత్సవాలు

### 14న అంకురార్పణ

**తిరుమల,ఆగస్టు10ప్రభాతవార్తప్రతినిధి:** పురుషోత్తముడు శ్రీవేంకటేశ్వరస్వామికి ఈనెల 15వతేదీ నుండి 17వరకు మూడు రోజులు పవిత్రోత్సవాలు అత్యంత శాస్త్రోక్తంగా జరిపిస్తారు. శ్రీవారి ఆలయంలోని సంపంగిప్రాకారంలో కల్యాణోత్సవమండపంలో మూడు రోజులు జరిగే పవిత్రోత్సవాల కారణంగా ఆల యంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు రద్దుయ్యాయి. పవిత్రోత్సవాలకు ఆగమోక్తంగా 14వతేదీ బుధవారం రాత్రి అంకురార్పణ చేపడతారు. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాలలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాల్లో శ్రీదేవి భూదేవిసమేల మలయప్పస్వామికి 15న పవిత్ర ప్రతిష్ట, 16న పవిత్ర సమర్పణ, 17న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయి. ఆల యంలో 15నుండి 17వరకు తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.



## పెరిగిన వారాంతపు రద్దీ

**తిరుమల,ఆగస్టు 10 ప్రభాతవార్తప్రతినిధి:** వరుస సెలవులు, వారాంతంతో తిరుమలకొండ శనివారం ఉదయానికే భక్తజనంతో కిటకిటలాడుతోంది. ఉదయం 7గంటల సమయానికి వైకుంఠం-2లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు గోవిందుని దర్శనానికి ఆరుగంటలపైగా నిరీక్షణ తప్పడం లేదు. ఇక సాధారణ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు 20గంటలు దర్శనానికి వేచివుండాల్సిన అవసరం వుంది. వైకుంఠం-1 క్యూకాంప్లెక్స్ సమీపంలోని ఏటిసి క్యూలైన్ వద్ద 300 రూపాయలు ఆన్‌లైన్ టిక్కెట్ భక్తులను ప్రత్యేకంగా, వర్చువల్ సేవల టిక్కెట్ భక్తులను అందరినీ ఇక్కడ నుంచే ఆలయంలోనికి అనుమతిస్తున్నారు. శనివారం ఉదయం తిరుమలలో సుమారు 80వేలమంది భక్తులు ఉంటారు. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘులో వెంకన్న దర్శనం కల్పించారు. వర్షాన్ని సైతం భక్తులు లెక్కచేయలేదు. తిరుమలలో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. కురిసిన వర్షానికి ఆలయం ముందు, పరిసరాల్లో వర్షపునీరు చేరింది. సాయంత్రం చిరుజల్లులు కురుస్తూ చల్లటిగాలులు వీస్తున్నాయి.

## శ్రీవారి సేవలో డిఐజి కోయ ప్రవీణ్

**తిరుమల,ఆగస్టు 10ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలందరికీ శ్రీవారి ఆశీస్సులు మెండుగా కలగాలని ప్రార్థించినట్లు కర్నూలు రేంజి డిఐజి కోయ ప్రవీణ్ తెలిపారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆయన వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయనతో బాటు టిటిడి విజిలెన్స్ వింగ్ విఎస్ఒ ఎస్టీవి రామ్‌కుమార్ ఉన్నారు.



## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం

### శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల, ఆగస్ట్ 10ప్రభాతవార్తప్రతినిధి:** రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని, క్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌సుందర్, మాజీ మంత్రి వెల్లంపల్లిశ్రీనివాస్ వేర్వేరుగా






అన్నీ శుభాలుకలగాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ప్రముఖులు ఆకాం స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి

### తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధులు





**తిరుమల,ఆగస్టు 10 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిదిశగా పయనిస్తోందని, ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారని తెలంగాణ ప్రజాప్రతినిధులు తెలి పారు. వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. తెలంగాణ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎంఎల్‌సి దామోదర్‌రెడ్డి, నల్గొండ ఎంపి కిరణ్ కుమార్‌రెడ్డి కుటుంబంతో కలసి శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా వెంకన్నను దర్శించు కుని ఆశీస్సులందుకున్నారు. రంగనా యకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



ఎండా, వాన కలిసొస్తాయి వెలుగు చీకటి కలిసుంటాయి" అన్నట్లు ఎగువన గోదావరి ఎవరిని తలపిస్తుంటే దిగువన కాళేశ్వరం నుంచి ప్రమాదకర స్థాయిలో వరద ఉప్పొంగుతున్నది. జూలై నెలలో కాళేశ్వరం, భద్రాచలం నుంచి గోదావరి పరివాహకప్రాంతంలో ప్రమాదహెచ్చరికలు జారీచేస్తూ వచ్చారు. గోదావరి నది నుంచి ఇప్పటికే 1786 టిఎంసిల నీరు సముద్రం పాలైనాయి. గైక్వాడ్ ప్రాజెక్టు నుంచి మొదలుకొని శ్రీపాద ఎల్లంపల్లివరకు మాత్రం గోదావరిలో నీటి జాడలు కనపడని పరిస్థితి. మహారాష్ట్ర లోని గైక్వాడ్ ప్రాజెక్టులో గరిష్ఠంగా 102.73 టిఎంసిల నీరు ఉండాల్సి ఉండగా అందులో 45.27 టిఎంసిల నీరు మాత్రమే వచ్చి చేరింది. ఈ వర్షాకాలంలో వచ్చి చేరింది ఈ ప్రాజెక్టుకు కేవలం 18.28 టిఎంసిల నీరు మాత్రమే. సింగూరులో 29.91 గరిష్ఠనీటి పరిమాణంకు గాను 14.80టిఎంసిలు, నిజాంసాగర్‌లో గరిష్ఠ నీటి పరిమాణం 17.80టిఎంసిలకు గాను 3.90 టిఎంసిలు నీరు నిల్వఉంది. శ్రీరామ సాగర్‌లో 47.25 టిఎంసిల నీరు ఉంది. మిడ్‌మానేరు, లోయర్‌మానేరు నీరు అతి తక్కువగా ఉన్నాయి. ఎల్‌ఎండిలో 5.4టిఎంసిల నీరు ఉంది. దీనితో ఎస్సారెస్పీ స్టేజ్-2కు నీరు ఇవ్వని పరిస్థితి నెలకొంది. భీమదేవరపల్లి మండలం కన్నారంలో తాగు నీటికి కూడా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఈ వర్షాకాలంలో ఉంది. అక్కడ గత ఏడాది సాగు చేసిన పంట విస్తీర్ణంకంటే దాదాపు 47శాతం తక్కువ పంటలు వేశారు. ఇంకా రైతులు వరినార్లు పోసుకొని చెరువు నిండుతుందేమో అన్న ఆశతో ఉన్నారు. మరోవైపు గోదావరి దిగువన ఉప్పొంగి ప్రవహిస్తూ ఉంది. సమ్మక్క బ్యారేజి నుంచి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఎగువన గోదావరి దాని ఉపనదులు మాత్రం వెలవెలపోతున్నాయి.

# కృష్ణా మోదం.. గోదావరి ఖేదం

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

"సాగరమున్నా తీరనిది నీ దాహమురా...!" ఆచార్య ఆత్రేయ అన్నట్లు ఉంది తెలుగు రాష్ట్రాల పరిస్థితి. ఓవైపు నైరుతి వర్షం ఆశాజనకంగా ఉన్నప్పటికీ రెండు రాష్ట్రాల వ్యాప్తంగా ఒకే తీరులో లేకపోవడంతో గోదావరి కృష్ణా నదుల ఆయకట్టులో ఒకే తీరుగా వర్షపాతం లేకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో రైతాంగంలో ఆనందం వెల్లివిరిస్తే మరికొన్ని చోట్ల అనిశ్చితి గూడు కట్టుకొంది. తెలంగాణలో సుమారు 29లక్షల ఎకరాలు చెరువులపై అత్యధికంగా బావులపై ఆధారపడి రైతాంగం వ్యవసాయం చేస్తూ ఉంటారు. తెలంగాణ రాష్ట్రం సాలుసరి వర్షపాతం 919.0ఎంఎం కాగా నైరుతి ఋతుపవనాల వర్షం వల్లనే 738.6 ఎంఎం వర్షం కురుస్తుంది. ఆగస్టు మొదటివారం వరకు నైరుతి ఋతుపవనం ద్వారా 407ఎం.మి వర్షం కురవాల్సి ఉండగా 502 ఎంఎం వర్షం కురిసింది. సుమారు 23.4శాతం అధిక వర్షం నమోదైనా గోదావరి ఉత్తర తెలంగాణలోని గోదావరి బేసిన్‌లోని గోదావరి దాని ఉపనదులపై ఉన్న ప్రాజెక్టులు నీరు లేక కళావిహీనంగా కనపడుతున్నాయి. అంతేకాదు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మినహా ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, మెదక్ జిల్లాలోని ఆనే ప్రాంతాల్లో చిన్ననీటి చెరువుల్లో కూడా నీరు చేరలేదు. చెరువుల కింద సాగు చేసే రైతాంగం తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. కృష్ణానది ఆయకట్టు రైతాంగానికి మోదంగా ఉండగా గోదావరి ఎగువన ఉన్నరైతాంగానికి ప్రస్తుతం బాధకరంగా ఉంది. తెలంగాణలో చెరువులు అలుగు పారకుండా అలసిపోతున్నాయి. మరోవైపు భూగర్భ జలాలు కూడా అధోపాతాళంలోకి వెళ్లడంతో రైతులకు ఇబ్బందికరంగా మారింది. తెలంగాణవ్యాప్తంగా సాధారణ వర్షపాతం 395.8 మి.మి కంటే 21శాతం అధికంగా అంటే 477.9 మి.మి వర్షపాతం నమోదైంది. ఈయేడు 17జిల్లాలో అత్యధిక వర్షపాతం 16జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదైంది. తెలంగాణలో ఎక్కడా కూడా లోటు వర్షపాతం నమోదు కాలేదు. దుర్భిక్షవాతావర్ణం నెలకొనకపోయినా 21,296 చెరువులు సగం కూడా నిండకపోవడంతో అన్నదాత కళ్లలో ఆనందం ఇంకిపోతున్నది. గత ఏడాది ఆగస్టు 5తేది నాటికి570 ఎం.ఎం వర్షపాతం నమోదు కావడంతో 21378 చెరువులు అలుగుపారుతూ నిండు కుండలను తలపించాయి. తెలంగాణ వ్యాప్తంగా 34716 చెరువుల్లో గత ఏడాది జలకళ సంతరించుకొంది. నైరుతి ఋతుపవనాల కాలంలో తెలంగాణలో 51 వర్షపురోజులు ఇప్పటికే నమోదైనా రాష్ట్రంలోని 47 శాతం చెరువులలోకి కనీసం పావువంతు నీరు చేరలేదు. రైతులు పంటలు సాగుచేస్తున్నా తీవ్రమై అనిశ్చితికి గురవుతున్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలో వర్షాలు కురుస్తాయనే నమ్మకంతో ప్రకృతితో జూదం ఆడుతూ రైతాంగం వ్యవసాయ



పనులకు శ్రీకారం చుట్టారు.ఇప్పటి వరకు డ్రైస్పెల్ ఈ నైరుతి ఋతుపవనకాలంలో నమోదు కాలేదు. గోదావరి బేసిన్‌లో డ్రైస్పెల్ వస్తే వరి, పత్తి, ఆరుతడిపంటలకు తీవ్రనష్టం జరుగుతుంది. భూగర్భజలాలు కూడా ఇటీవల గణీయంగా పడిపోయాయి. కృష్ణా బేసిన్‌లో జూరాల నుంచి నాగార్జునసాగర్ వరకు ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి. చెరువులు నింపడానికి ఆ నీటిని ఉపయోగించుకోవడానికి వెసులుబాటు ఉంది. గోదావరి బేసిన్‌లో మేడిగడ్డ కుంగిపోవడంతో ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన రైతాంగం పంటల పరిస్థితి దినదినగండం నూరేళ్ల ఆయుష్షులా మారింది. బావుల్లో గతంలో మేడిగడ్డ ఫలితంగా నీరు ఉండేది. ఇప్పుడు రోజుకు మూడు గంటలు మించి బావుల్లో నీరు తోడుకోవడానికి వీలు లేకుండా పోతున్నది. భూగర్భజలాలు ఇంకిపోయాయి. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో 12 మీటర్లకు కిందకు భూగర్భజలాలు ఇంకిపోయాయి. తెలంగాణ వ్యాప్తంగా 14650 చెరువుల్లోకి 25శాతం నీరు రాకపోవడంతో ఆ చెరువు ఆయకట్టు పరిధిలో ఆరుతడి పంటలు వేసుకోవడానికి కూడా రైతులు అనిశ్చితికి గురవుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా భారీ, మధ్య, చిన్న, ఐడిసి స్కీమ్‌ల కింద 73.57లక్షల ఎకరాల ఆయకట్టు ఏర్పాటు చేయగా మరో 31.50లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేశారు. తెలంగాణలో మిషన్ కాకతీయ పథకం కింద నాలుగు దశల్లో 27627 చెరువులు పునరుద్ధరణ చేయడంతో ఆయకట్టు గత దశాబ్దకాలంగా పెరిగింది. మిషన్ కాకతీయ కారణంగా తెలంగాణలోని 34716 చెరువుల కింద 24.50లక్షల ఎకరాలకు సాగునీరు పెరిగింది. ప్రస్తుతం అందులో కేవలం 4269 చెరువుల్లో మాత్రమే వంద శాతం నిండాయి. ములుగు సర్కిల్ పరిధిలో అత్యధికంగా 1012 చెరువులు ముత్తడి దుంకుతున్నాయి. కుమురంభీం, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల,పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి,కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మహబూబ్‌నగర్, జోగులాంబ, నాగర్ కర్నూల్, నల్లగొండ, ములుగు, నారాయణపేట జిల్లాలో సాధారణం కంటే అత్యధిక వర్షపాతం నమోదైంది. మిగతా జిల్లాలో సాధారణ వర్షపాతం కురిసినప్పటికీ చెరువులు పూర్తి స్థాయిలో నీటిమట్టం చేరుకోలేదు. గతంలో పదివేలకు పైగా చెరువులను కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంతో అనుసంధానం చేసి నీటిని నింపడంతో దుర్భిక్ష పరిస్థితుల్లో కూడా ఆయా చెరువుల్లో నీటి నిల్వసామర్థ్యం గణనీయంగా పెరిగింది. దాని ఏరియా గ్రామాల్లో కూడా భూగర్భజలాలు గణనీయంగా పెరిగింది. మత్స్యపరిశ్రమ కూడా అభివృద్ధి చెందింది. పల్లెలు పచ్చదనం పులుముకున్నాయి. కానీ ప్రస్తుతం వర్షపాతం సాధారణ స్థితిలో ఉన్నా ఇంకా 6282 చెరువుల గరిష్ట నీటినిల్వ సామర్థ్యంలో 75-95 శాతంలోపు మాత్రమే నీరు వచ్చి చేరింది. 3614 చెరువులలో 50-75శాతంలోపు నీరు వచ్చి చేరింది. 5901 చెరువుల్లో 50శాతం అంటే సగం వరకే నిండాయి. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులు జలరాశులతో నిండు కుండలను తలపిస్తున్నాయి. కృష్ణా నదిలో జూలై మొదటి వారం వరకు జూరాల వరకు నీటి వరద వచ్చింది. జులై రెండోవారం నుంచి జూరాల ప్రియదర్శిని జలాశయం దాటి శ్రీశైలం మలన్నను చేరడానికి కృష్ణవేణి పరుగులు దీసింది. ఆనాటి నుంచి రోజుకు సగటున లక్ష క్యూసెక్కుల వరద వస్తూనే ఉంది. గరిష్ఠంగా ఐదు లక్షల క్యూసెక్కుల వరద కూడా నాగార్జునసాగర్‌కు వచ్చి చేరింది. గత ఏడాది చాలా స్వల్పంగా వరద వచ్చింది. ఈ యేడాది మాత్రం వరద లక్షల్లో వస్తుండటంతో కృష్ణవేణి అందాల హొయలతో వయ్యారంగా పరుగులు తీస్తున్నది. జూరాల, శ్రీశైలం,నాగార్జునసాగర్, పులిచింతలకు జలకళ సంతరించడంతో ఆయకట్టు రైతాంగంలో సంతోషం వెల్లివిరుస్తున్నది. నాగార్జునసాగర్ కుడి ఎడమల కాలువల నుంచి నీటిని ఆయకట్టుకు వదిలారు. ఆయకట్టు కింద నీటిని విడుదల చేయడానికి కృష్ణానది ప్రాజెక్టు పరిధిలో ఇంజనీర్లు కార్యాచరణ కూడా సిద్ధం చేసుకున్నారు. గత ఏడాదితో పోల్చితే కృష్ణానదిలో నీటి నిల్వలు సంతృప్తికరంగా ఉన్నాయి. అంతేకాదు శ్రీశైలం జలాశయం నుంచి ఇతర బేసిన్‌లకు కూడా నీటిని ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతరంగా నీటిని తరలిస్తున్నది. నీరు పుష్కలంగా ఉండటం తో నీటి తరలింపు విషయంలో తెలంగాణ కూడా పెద్దగా వ్యతిరేకత తెలుపడంలేదు. గత ఏడాది నీటి కోసం శ్రీశైలం, నాగార్జునసాగర్ వద్ద ఇరు రాష్ట్రాలు గొడవపడ్డాయి. కానీ ఇప్పటికైతే ఆ పరిస్థితి లేదు. పులిచింతలలో స్థూల నిల్వ సామర్థ్యం 45.77టిఎంసిలు కాగా ప్రస్తుతం 35.29టిఎంసి ల నీరు అందులో వుంది. నాగార్జున సాగర్‌లో గరిష్టంగా 312.05 టిఎంసిలు నిలువ చేసుకోవచ్చు. అయితే అందులో 305.86 టిఎంసిలు అందులో వచ్చి చేరింది. శ్రీశైలం జలా శయంలో 215.81 టిఎంసిలు గరిష్ఠ నీటిని నిల్వచేసుకొనే సామర్థ్యం కలిగినా ప్రస్తుతం 204.35 టిఎంసిలు నీటిని నిల్వ ఉంది. జూరాల ప్రియదర్శిని ప్రాజెక్టులో 9.66 టిఎం సిల గరిష్ఠ నీటి పరిమాణానికి గాను 8.30 టిఎంసిల నీరు ఉంది. కర్ణాటకలో కూడా ఆలమట్టి,నారాయన్‌పూర్, ఉజ్జనితుంగభద్ర జలాశయాలు నిండాయి. ఉజ్జని నుంచి భీమా ఉపనది వరద ఇంకా కృష్ణానదిలోకి పూర్తిస్థాయిలో రావడం లేదు. ఫలితంగా కృష్ణా ప్రవాహం ఆశించిన మేరకు లేదు. ●

# సెగలు..పొగలు!

పశ్చిమ బెంగాల్

**ఎ.వి.వి ప్రసాద్**

నిప్పు ఒక చోట రగిలితే దాని పొగలు, సెగలు పలు చోట్లకు వ్యాపిస్తాయి. కొద్ది సేపటికి ఆ నిప్పు ఆరినా, పొగలు, సెగల ప్రభావం ఎక్కువకాలమే కనిపిస్తూంటుంది. బంగ్లాదేశ్‌లో రగిలిన సంక్షోభం కారణంగా మనదేశంలో పశ్చిమబెంగాల్, అసోం, జార్ఖండ్ మరికొన్ని ప్రాంతాలలో ప్రస్తుతం కనిపిస్తున్న దృశ్యం ఇదే. భారత్‌లోకి చొరబడితే అక్కడ ప్రశాంతంగా ఉండవచ్చని ఇరుగు పొరుగు దేశాల వారందరికి బాగా తెలుసు.బంగ్లాతో మన దేశానికి 4096 కి.మీ అంతర్జాతీయ సరిహద్దు ఉంది. ఆ దేశం ఏర్పాటుకు దోహదం చేయడంతో బంగ్లాదేశీయులకు భారత్‌పై మరింత మక్కువ ఎక్కువ. వీలైనప్పుడల్లా బెంగాల్‌లోనో, అసోంలోనో విహరించి వెళ్తూంటారు. ఇప్పుడు బంగ్లాలో సంక్షోభం ఏర్పడడంతో 'అక్రమవలసలు' పెరిగిపోయి ఆయా రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కోవలసిన పరిస్థితులేర్పడ్డాయి. గత సోమవారం (5,ఆగస్టు) బంగ్లాలో తలెత్తిన సంక్షోభం అక్కడి హసీనా ప్రభుత్వాన్నే కూల్చివేసింది. దేశమంతా ఆందోళనల మంటల్లో చిక్కుకొంది. ప్రధానిగా ఉన్న బేగం హసీనా చివరికి పారిపోయివచ్చి భారత్‌లో తలదాచుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. నిజానికి అది హఠాత్తుగా చెలరేగిన సమస్య కాకపోవచ్చు. కానీ అధికార పీఠం అధిష్టించిన వారు సరైనమార్గంలో ఆలోచించకపోవడం, సరైన నిర్ణయాలు తీసుకొనకపోవడంతో విద్యార్థిలోకం ఆగ్రహావేశాలను చవి చూడవలసి వచ్చింది. రేగిన అరాచకానికి సాధారణ ప్రజలు వేల సంఖ్యలో నరకాన్ని అనుభవించారు. హసీనా భారత్‌కు చేరడంతో, శరణార్థులు కూడా అదే బాట పట్టారు. దీనితో సరిహద్దుల వద్ద తీవ్రఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.గత అయిదారు రోజులుగాబెంగాల్, అసోం,జార్ఖండ్‌లోనేగాక హైదరాబాద్ దాకా అవాంఛనీయ ఘటనలు అనేకం సంభవించాయి.గతంలో రోహింగ్యాల బెడదను ఎక్కువగా ఎదుర్కొనడంతో ఈ తాజా వలసలు అన్ని రాష్ట్రాలలో మరింత కలవరం కలిగించాయి.ఎవరు నిజమైన శరణార్థులో తెలియదు. వారి ముసుగులో ఉగ్రవాదులు చొరబడడం కూడా ఎక్కువైంది. ఒక్క బంగ్లా నుంచేగాక పొరుగునగల అప్ఘాన్ నుంచి కూడా గత రెండు మూడు రోజుల్లో చొరబాట్లు అధికమైనట్లు నిఘా వర్గాలు చెబుతున్నాయి. అవసరం లేకపోయినా అప్ఘాన్ నుంచి చొరబాట్లు ఎక్కువయ్యాయంటే, వారుకచ్చితంగా మిలిటెంట్లేనని చెప్పవచ్చు. అందుకే బంగ్లా,అప్ఘాన్,పాక్ సరిహద్దులను పూర్తిగా సీల్ చేసినట్లు అధికారులు అంటున్నారు కానీచొరబాట్లు ఆగలేదనే తెలుస్తోంది. గత సోమవారం నుంచి గురువారం దాకా బంగ్లాలో హింసాకాండ నిర్నిరోధంగా సాగుతూనే ఉంది. హసీనాకు చెందిన అవామీలీగ్ నాయకులు, కార్యకర్తలపై దాడులు మరింత అధికమయ్యాయి. దాని ప్రభావం పశ్చిమ బెంగాల్‌లోను, ముఖ్యంగా కోల్‌కతా నగరంలోను ఎక్కువగా కనిపించింది. కోల్‌కతాలోని అవామీలీగ్ మద్దతుదారులు, కొందరు కార్యకర్తల ఇళ్లపై జరిగిన దాడులు అటువంటివే. ప్రఖ్యాత జానపద కళాకారుడు రాహుల్ ఆనంద ఇంటిపై జరిగిన దాడితో చాలా మంది కళాకారులు కూడా ఆందోళన చెందారు.



చొరబాట్లు

బంగ్లా విపక్ష నాయకురాలు బేగం ఖలీదాజియా గృహ నిర్బంధం నుండి విడుదలకావడంతో ఆమె అభిమానులు,హసీనా అభిమానుల మధ్య పెద్దఎత్తునే ఘర్షణలు చెలరేగాయి. కోల్‌కతాలో వాటిప్రభావం కూడా ఎక్కువే కనిపించింది.ముఖ్యంగా హిందువుల ఆలయాలకు భారీగా రక్షణ కల్పించవలసి వచ్చింది. ఢాకా నుంచి ఢిల్లీ, కోల్‌కతాకు తిరిగి వస్తున్న ప్రవాస భారతీయులను గుర్తించి వారిని స్వస్థానాలకు పంపడం అధికారులకు తలకుమించిన సమస్యగా మారింది.చాలామంది వద్ద తగిన గుర్తింపుకార్డులు లేవనీ, ఆ కారణంగా ఎవరు ప్రవాసులో, ఎవరు అక్రమ వలసదారులో తెలియడంలేదనీ అధికారులు అంటున్నారు.'మీరు నా మాట వినకపోతే ఈఅధికారం నాకు అక్కరలేదంటూ' తాత్కాలిక ప్రభుత్వ సారధి మహ్మద్ యూనస్ దేశంలో యువతకు పిలుపునిచ్చినా పరిస్థితి ఇంకా పూర్తిఅదుపులోకి రాలేదనే తెలుస్తోంది. బంగ్లా నుంచి హైదరాబాద్‌కు కూడా పెద్దసంఖ్యలో ఆదేశీయులు తరలివస్తున్నారనే సమాచారంతో రాజధానిలోని పలు ప్రాంతాలలో నిఘాను బాగా పెంచారు. ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి అనుమానం వచ్చిన వారందరిని తనిఖీలు చేస్తున్నారు. ఈ అక్రమ వలసదారుల వల్ల స్థానికంగా ఎప్పటి నుంచో ఉన్న బంగ్లా దేశీయులు మరిన్ని కష్టాలను ఎదుర్కొంటున్నారు. పరిశ్రమలు, భవన నిర్మాణ రంగాలలో తాము అనేక సంవత్సరాలుగా హైదరాబాద్, మరికొన్ని చోట్ల కొనసాగుతూ స్థిరనివాసం ఏర్పరచుకొన్నామనీ,ఇప్పుడు కొత్తగా తలెత్తిన చొరబాటు సమస్య వల్ల తమకు ఉపాధికోల్పోయి నిలువనీడలేని పరిస్థితి ఏర్పడుతున్నదనీ వాపోతున్నారు. ఈసమస్యను ప్రభుత్వం,అధికారులు పట్టించుకొనకపోతే అనవసరంగా కొత్తసమస్యలు సృష్టించుకొన్నట్లవుతుంది. పోలీసు తనిఖీల బెడదతో చాలా మంది బంగ్లాదేశీయులు అజ్ఞాతంలోకి వెళ్తున్నారనీ, దానివల్ల వారిబంధువులు చిక్కులను ఎదుర్కొంటున్నారనీ తెలుస్తోంది. అక్రమంగా చొరబడిన బంగ్లాదేశీయులు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తిరువనంతపురంలో ఎక్కువగా ఆశ్రయం పొందుతున్నట్లు సమాచారం.బంగ్లాలో మైనారిటీల మీద జరుగుతున్నదాడుల ప్రభావం కోల్‌కతా,అగర్తలా, గువాహతి, రాంచి తదితర ప్రాంతాలలో ఎక్కువగా కనిపిస్తోంది. బెంగాల్‌లోని జల్పైగురి సరిహద్దుల వద్ద కొన్ని వందలు, వేలమంది బంగ్లా దేశీయులు గుమి కూడి తమను భారత్‌లోకి రానివ్వాలంటూ అధికారులతో ఘర్షణపడుతున్నారట. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినా శాంతిభద్రతల సమస్య ఇప్పట్లో పరిష్కారం కాకపోవచ్చనే అభిప్రాయమే వినిపిస్తోంది. హసీనా నాయకత్వంలోని ప్రభుత్వం వైదొలగినా అసలు సమస్య అక్కడి విద్యార్థి సమూహంలో ఉన్నదనీ, వారి ఉపాధి డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించనంత వరకు ఏదోఒక రూపంలో 'అశాంతి' పెల్లు బుకుతూనే ఉంటుందనీ అంటున్నారు. యూనస్ ప్రభుత్వం తొలుత దానిపై దృష్టి కేంద్రీకరించవలసి ఉంది. మంట చల్లారితే పొగలు, సెగలు కూడా తగ్గిపోతాయి. చొరబాట్లు కూడా వాటంతటవే ఆగిపోతాయి.భారత్ ప్రభుత్వం కూడా ఈ విషయంలో బంగ్లా కొత్త ప్రభుత్వానికి చేయి అందించవలసి ఉంది. ●

# అధ్యక్ష పీఠంపై ఆధునిక 'నియంత'

ట్యునీషియా

**గన్ని మోహన్**


ఉత్తర ఆఫ్రికా దేశం అయిన ట్యునీషియాలో అధికార మార్పిడి వెంటవెంటనే జరిగిపోతోంది. అధ్యక్షుడి గుప్పిట్లో అధికారాలుండటంతో ప్రభుత్వ పెద్దలను స్వేచ్ఛగా మార్చివేస్తున్నారు. అధ్యక్షుడు కైస్ సైయిద్ ప్రస్తుత ప్రధానమంత్రి అహ్మద్ హచానిని డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించి దేశంలో సంచలనం సృష్టించారు. కేవలం ఏడాదికాలం మాత్రమే పదవిలో ఉన్న హచానిని డిస్మిస్‌చేసి ప్రభుత్వంలో సాంఘిక వ్యవహారాల మంత్రిగా పని చేస్తున్న కామెల్ మద్దౌరిని ప్రధానిగా ప్రకటించారు. అంతకుముందు ప్రధానిగా ఉన్న నాజ్‌లా బౌడెన్ స్థానంలోనే మహ్మద్ హచానిని నియమించిన సైయిద్ హఠాత్తుగా ఆయన్ను కూడా డిస్మిస్‌చేసి మద్దౌరిని ఇప్పుడు గద్దెపైకి తెచ్చారు. నియంతృత్వానికి మారుపేరుగా కొనసాగుతున్న సైయిద్ తీరును ఇప్పుడు దేశంలో సర్వత్రా ఎండగడుతున్నారు. తనకు ఎదురులేదన్నట్లుగా రాజ్యాంగాన్ని సైతం పునర్‌నిర్వచించుకున్న సైయిద్ ఇప్పుడు తన రెండోసారి అధ్యక్ష ఎన్నిక కోసం తన అనుకూలురందరినీ అందలాలు ఎక్కిస్తున్నారు. ఈ హఠాత్పరిణామాలు, మార్పిడికి గల కారణాలను కూడా అధ్యక్షుడు వెల్లడించలేదు. దేశాధ్యక్షుడుగా సైయిద్ వచ్చిన తర్వాత ఆరో ప్రధానిగా మద్దౌరి వచ్చారు. వాస్తవానికి వచ్చే అక్టోబరులోనే దేశ అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. తాను రెండోసారి అధ్యక్ష బరిలోకి దిగుతానని ప్రకటించిన సైయిద్ అందుకు అనుగుణంగా తనపావులు కదుపుతున్నాడని, అందుకే ఈ మార్పులని దేశ ప్రజలు భావిస్తున్నారు. ప్రతిపక్ష నేతలను జైళ్లలో కుక్కారు. నిరసనలను అణిచివేసారు. ప్రతికూల కథనాలు రాసిన జర్నలిస్టులు, సంపాదకులను కూడా జైళ్లలోకి నెట్టేసిన అధ్యక్షుడు కైస్ తన నిరంకుశ వైఖరితోనే ఐదేళ్లకాలం నెట్టుకొచ్చారు. తిరిగి రెండోసారి కూడా ఎన్నికయ్యేందుకు శతవిధాల పథక రచనలు చేస్తున్న సైయిద్ ఇప్పుడు హఠాత్తుగా ప్రధానిని మార్చివేసి తన కేబినెట్‌లో ఉన్న సాంఘిక సంక్షేమ మంత్రిని ప్రధానిగా నియమించడం వెనుక ఆంతర్యం కేవలం తనకువ్యతిరేకత కనిపించకూడదన్న లక్ష్యమే కనిపిస్తోంది. ఇప్పటికే దేశం మొత్తం సామాజిక అసంతృప్తి పెరిగిపోయింది. అసమానతలు పెచ్చుమీరడంతోపాటు ఆర్థిక సమస్యలు సవాళ్లకూడా ఉన్నాయి. ద్రవ్యోల్బణం శరవేగంతో పెరుగుతూపోతోంది.ప్రపంచ దేశాల్లోనే ఎక్కడాలేని విధంగా నిరుద్యోగం ఏటికేడాది పెరిగిపోతూ ప్రభుత్వాధినేతలను వెక్కిరిస్తోంది అలాగే ప్రభుత్వం ప్రతిపక్షాలమధ్య ఉన్న సంబంధాలు కూడా మరింత సమస్యాత్మకంగా మారాయి. ప్రతిపక్షంలోని కీలకనేతలందరూ ఇప్పుడు జైళ్లలో ఉన్నారు. వారిలో కొందరు అధ్యక్ష అభ్యర్థిగా పోటీ చేసే సత్తాఉన్నవారుకూడా లేకపోలేదు. అంతేకాకుండా మరికొందరిని ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం వేటు వేసినవారు కూడా ఉన్నా రు.2011 అరబ్ తిరుగుబాట్లనుంచి అవతరించిన అత్యంత ప్రగతిశీల ప్రజాస్వామ్య దేశంగా అభినందనలు అందుకున్న ఈదేశం ఇప్పుడు మళ్లీ కల్లోలం బారిన పడుతోంది.



కైస్ సైయిద్

ప్రస్తుత అధ్యక్షుడు 66ఏళ్ల పూర్వ పు న్యాయవిద్య ఆచార్యుడు కైస్ సైయిద్ 2019లో అధికారంలోకి వచ్చారు. ట్యూనీషియాను మరింతప్రగతిశీల దేశంగా మారుస్తానన్న హామీ తో పగ్గాలుచేపట్టారు. కానీ రానురాను ఆయనపై వ్యతిరేకత పతాకస్థాయికి చేరిపోయింది. విద్యుత్ కొరత, తాగునీటి కొరతలు తీవ్రస్థాయికి చేరి ఆయనపై వ్యతిరేకతను మరింత పెంచాయి. పార్లమెంటును రద్దుచేసి రాజ్యాంగాన్ని తిరగరాసి కొత్త రాజ్యాంగం తనకు అనుకూలంగా మలుచుకున్నారు. తన అధికారానికి ఢోకాలేకుండా కొత్తరాజ్యాంగంలో తనకు మాత్రమే అధికారాలుండేలా చేసుకోగలిగారు. కొత్త రాజ్యాంగం ప్రకారం దేశ అధ్యక్షుడు ఏకపక్షంగా ప్రధాన మంత్రి లేదా మొత్తం కేబినెట్‌ను రద్దుచేసి కొత్త కేబినెట్, కొత్తప్రధాన మంత్రిని నియమించుకోవచ్చు. 2014లో ఉన్న రాజ్యాంగం స్థానే 2022లో ఆయన తెచ్చిన కొత్త రాజ్యాంగంతో ఇప్పుడు సైయిద్ ట్యునీషియాలో అన్నీ తానే అన్నట్లుగా చేసుకోగలిగారు. గత రాజ్యాంగంలో ప్రభుత్వం ఏర్పాటుకు పార్లమెంటుకు మాత్రమే విస్తృత అధికారాలు కల్పిస్తే వాటిని మార్చి కేవలం అధ్యక్షుడికి మాత్రమే ఆ అధికారాలు ఉండేవిధంగా ప్రస్తుత అధ్యక్షుడు రూపకల్పన చేసుకోగలిగారు. అందుకు అనుగుణంగానే పోటీయే లేకుండా ఉండేందుకు వ్యూహాలు అమలు చేసాడు. ఎన్నాహ్‌దా రాజకీయ పార్టీనేత ప్రతిపక్ష కీలక నేత రాచెడ్ ఘన్నౌచిని జైలుకు పంపించాడు. న్యాయవాది అబిర్ మౌస్సీని గత ఏడాది అరెస్టు చేసారు. ఎన్నికల ప్రక్రియను విమర్శించారని సైబర్ నేరం కింద ఆయన్ను అరెస్టు చేసారు.సైయిద్ విమర్శకులు అనేకులు ఇప్పుడు కటకటాల ఊసలు లెక్కిస్తున్నారు. దేశంలో పెరిగిపోతున్న వ్యతిరేకతను బుజ్జగించే ప్రయత్నాలు ఒక పక్కచేస్తూనే మరోవైపు తాను రెండోసారి ఎన్నికయ్యేందుకు మార్గం సులువు చేసుకోవాలన్న లక్ష్యంతో తన వ్యతిరేకు లందరినీ జైళ్లకు పంపిస్తున్న సైయిద్ రెండోసారి పదవిలోకి రావడం కష్టమేనన్న భావన దేశవ్యాప్తంగా ఇప్పుడు మారుమోగుతోంది. 1.64 లక్షల చదరపు కిలోమీటర్ల వైశాల్యం ఉన్న ఈ దేశంలో జనాభా కూడా తక్కువే. 1,17,08,370 మంది జనాభా. 99శాతం సున్నీ ఇస్లామ్ మతం ఎక్కువ ప్రాబల్యంలో ఉంది. క్రైస్తవులు, జ్యూష్‌లు, షియా ముస్లింలు, బహైస్ ఇతర తెగలుగా కొనసాగుతున్నా సున్నీ ముస్లింల ప్రాబల్యమే అధికం. తీవ్రస్థాయి నియంతృత్వంతో కొనసాగుతున్న ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ పాలన పగ్గాలు చేపట్టడం కూడా కష్టమేనని చెపుతున్న క్రమంలో వచ్చే అక్టోబరులో జరిగే ఎన్నికలు ఇప్పుడు కైస్ సైయి దేకు కీలకం అయ్యాయి. అయితే అణిచివేతల క్రమంలో ఆయనపై పెరుగుతున్న అసమ్మతి, వ్యతిరేకతను ఆయన పట్టించుకోకపోతే రెండోసారి అధ్యక్ష పీఠం గగనమేనని ఆయన వైఖరే స్పష్టం చేస్తోంది. ●

# మద్య నిషేధంతోనే భవితకు భరోసా!



మన్నారం నాగరాజు

మద్యం మత్తులో యువత చిత్తవుతున్నది. చిన్న వయసులోనే భర్త దూరమైన వారెందరో.తాగు, ఊగు, జోగు, సావు అన్నట్టు గత ప్రభుత్వ హయాంలో సాగింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తదో! మద్యాన్ని ఎలా అరికడుతుందో వేచిచూడాల్సి ఉన్నది. మత్తు పదార్థాల వినియోగాన్ని నిరుత్సాహపరుస్తూ, ఆరోగ్య భారతావనికి బాటలు పరవడం పాలకుల విద్యుక్తధర్మంగా 47వ రాజ్యాంగ అధికారణ నిర్దేశిస్తోంది.దాన్నితుంగలో తొక్కుతూ ఊరూవాడా మద్యపుటేర్లను గత ప్రభుత్వం పారించింది. సర్కారీ విధానాలతో సామాజిక సంక్షోభం కమ్ముకుంటోంది. దేశవ్యాప్తంగా లక్షల కుటుంబాలను పేదరికంలోకి నెట్టి దరిద్రపు ఊబిలోకి నెట్టుకుపోతోంది.తండ్రుల హఠాన్మరణంతోకుటుంబ పోషణభారాన్ని తలకెత్తుకుంటున్న పిల్లలు అనివార్యంగా దూరమవుతున్నారు. వారిలో అత్యధికులు క్రమేణా మత్తుకు బానిసలుగా మారి చదువులకు దూరమవుతున్నారు. పరిధులు దాటిన సురాసేవనంతో తీవ్ర అనారోగ్యంపాలైకట్టుకున్న భార్యలు, కడుపున పుట్టిన బిడ్డలను అనాథలుగా మిగిల్చి యుక్తవయసులోనే కన్నుమూస్తున్నారు. మద్యం కారణంగా భారత్‌లో సంవత్సరానికి 2.60లక్షల ప్రాణాలు అర్థాంతరంగా కడతేరిపోతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ 2018లో ప్రకటించింది. ఆ మహమ్మారితో వచ్చేరోగాలు, దాని మూలంగా చోటుచేసుకునే రహదారి ప్రమాదాలు, ఆత్మహత్యలు వంటివాటితో భారతదేశంలో యేటా అయిదులక్షల మందికి పైగా అసువులు బాస్తున్నారని అంతర్జాతీయ వ్యాధిభార (జీబీడీఆర్) నివేదికలో లోగడ లెక్కకట్టింది. సమాజ శ్రేయస్సుకు హానికరమైన మద్యం క్రయవిక్రయాలు నూరుశాతం అనర్థమైనవని సుప్రీంకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. ఆ హితోక్తిని పెడచెవిన పెడుతూ ప్రత్యేక విధానాలు, సృజనాత్మక పద్ధతులతో అనైతిక వ్యాపారాన్ని జోరుగా ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు సంక్షేమ రాజ్యభావనకు సమాధి కడుతున్నాయి. ఎన్నికల్లో గెలిస్తే ఇదిచేస్తాం, అది చేస్తాం అని చెబుతున్న రాజకీయపార్టీలు, లిక్కర్ ప్రవాహాన్ని అరికడతామని మాత్రం చెప్పడంలేదు.విచ్చలవిడి లిక్కర్ అమ్మకాల వల్ల రాష్ట్రంలో లక్షల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. వేల మంది మహిళలు, చిన్న వయసులోనే వితంతువులుగా మారుతున్నారు. పిల్లలను పెంచడానికి అష్టకష్టాలు పడుతున్నారు. లిక్కర్ను ఆదాయ మార్గంగా మాత్రమే చూస్తున్న గత ప్రభుత్వం ఇవేవీ పట్టించుకోవడం లేదని ఇన్నేళ్లుగా ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. మద్యం అమ్మకాలను పెంచుకోవడానికి ఎక్సైజ్ అధికారులకు టార్గెట్లు పెట్టి ప్రభుత్వం పనిచేయిస్తోందని ఆరోపించాయి. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలోనూ మద్యం ఏరులైపారుతోంది.ఎన్నికల్లో గెలిస్తే మహిళలకు నెలకు రూ.2,500ఇస్తామని ఓపార్టీ,రూ.3వేల చొప్పున ఇస్తామని మరో పార్టీ హామీ ఇచ్చాయి. కానీ తమ పార్టీలు అధికారంలోకి వస్తే లిక్కర్‌ను కట్టడి చేస్తామని మాత్రం ఏ పార్టీ చెప్పలేదు. ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే బెల్టుషాపులను అరికడతామని చెబుతోంది. అయితే మద్యం షాపులను తగ్గిస్తామని, తాగుడు అలవాటును మాన్పించే చర్యలు తీసుకుంటామని ఆ పార్టీ కూడా చెప్పడం లేదు. ఈ పదేళ్లలో మన రాష్ట్రంలో మద్యం అమ్మకాలు అతిభారీగా పెరిగిపోయాయి. సగటున ప్రతి రెండు గ్రామాలకు ఒక వైన్ షాపు ఉంది. వీటికి అనుబంధంగా ప్రతి గ్రామానికి రెండు,మూడు బెల్టుషాపులు నడుస్తున్నాయి. ఈ విచ్చలవిడి అమ్మకాలతో లక్షల మంది మద్యానికి బానిసలయ్యారు.తాగి తాగి రోగాలబారిన పడి, ట్రీట్‌మెంట్ కోసం ఆస్తులు అమ్ముకుని రోడ్డున పడుతున్నారు. అనారోగ్యంతో, యాక్సిడెంట్లతో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ తాగుడు వ్యవహారంతో వేల కుటుంబాలు పేదరికంలోకి వెళ్తున్నాయి. తాగుడుకు అలవాటుపడిన వ్యక్తులు పనిచేయడానికి కూడా బద్దకిస్తున్నారు. మద్యం కొనడానికి డబ్బుల కోసం తల్లిదండ్రులను, భార్యా పిల్లలను వేధిస్తున్నారు. ఈవేధింపులు తట్టుకోలేక తల్లిదండ్రులే తమ బిడ్డలను హత్య చేసిన ఘటనలు రాష్ట్రంలో అనేకం జరిగాయి. తాగుబోతు భర్తను భార్య




చంపడం, తాగివేధిస్తున్న తండ్రిని కొడుకులు, బిడ్డలు చంపడం వంటి అనేక ఉదాహరణలున్నాయి. వీటన్నింటిని పట్టించుకోకుండా మద్యాన్ని ఆదాయ మార్గంగా మాత్రమే ప్రభుత్వాలు చూస్తున్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు యేడాదికి రూ.10వేల కోట్లుగా ఉన్న లిక్కర్ రెవెన్యూ, ఇప్పుడు రూ.35వేల కోట్లు దాటింది. ఇక గత ప్రభుత్వంలో మద్యం అమ్మిన విధానం దాదాపు అక్షరాలా రూ. 2,04,547 లక్షల కోట్లు. తెలంగాణ రాష్ట్రంలో లిక్కర్ వినియోగం, అక్రమ రవాణాలను అరికట్టేందుకంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ధరలను తగ్గించిన దరిమిలా విక్రయాలు ఇరవై శాతం ఎగబాకినట్లు కథనాలు వెలుగుచూశాయి. దేశవ్యాప్తంగా 15యేళ్లకు పైబడిన స్త్రీ, పురుషుల్లో 20శాతం దాకా మద్యానికి బానిసలైనట్లు నిర్ధారిస్తున్న అయిదో జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ఫలితాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాగుడుతో కుటుంబాల వైద్యవ్యయభారం ఇబ్బడిముబ్బడై, ఉత్పాదకత కోసుకుపోయి 2011-50 మధ్య ఇండియా రూ.97.89 లక్షల కోట్లను కోల్పోనుందని అంతర్జాతీయ అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.ఇక రాష్ట్రంలో చిన్న వయసులోనే తోడును కోల్పోయి మహిళలు దిక్కులేనివారవుతున్నారు. కుటుంబ పోషణకు అష్టకష్టాలు పడుతున్నారు.గత కొన్నేళ్ల నుంచి చూస్తే లిక్కర్ మత్తులో, యాక్సిడెంట్లలోనే చాలా మంది మహిళల భర్తలు చనిపోయారు.విడో పింఛన్ల లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం15.5 లక్షల వితంతువులు ఉండగా అందులో 1,06,641 మంది 35 యేళ్లలోపు వాళ్లే ఉన్నారు. 40యేళ్లలోపు వాళ్లు 2.5 లక్షల మంది వరకు ఉన్నారు. రాష్ట్రంలో వృద్ధాప్య పింఛన్ల కంటే వితంతుపింఛన్లే ఎక్కువ ఇస్తున్నట్లు ప్రభుత్వ లెక్కలు చెప్తున్నాయి. లిక్కర్ను కంట్రోల్ చేయాల్సిన ప్రభుత్వం మరింత ప్రోత్సహిస్తున్నది. బీఆర్ఎస్ పాలనలో గల్లీగల్లీకి వైన్స్,బెల్ట్ షాపులు తెరిచి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మహిళలు ఆనాడు మండిపడ్డారు. తాగుడుకు బానిసై కొందరు, మద్యంమత్తులో బండ్లు నడిపి యాక్సిడెంట్లపాలైఇంకొందరు చనిపోతున్నారని వాళ్లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో 40యేళ్లలోపు పెండ్లయిన మగవాళ్ల మరణాలకుప్రధాన కారణాలు లిక్కర్, యాక్సిడెంట్లు,సూసైడ్లు కనిపిస్తున్నాయి. 35శాతం మంది తాగుడుకు బానిసై, ఇతర మత్తుపదార్థాలకు బానిసై చనిపోతుండగా 45శాతం మంది అనారోగ్య కారణాలు, ఆత్మహత్యలతో కన్నుమూస్తున్నారు. మరో 20 శాతంమంది రోడ్డు యాక్సిడెంట్లలో ప్రాణాలు కోల్పోతున్నారని క్రైంరికార్డ్స్ చెప్తున్నాయి. ఇందులో లిక్కర్‌ను యాక్సిడెంట్లను కంట్రోల్ చేయాల్సిన గత సర్కారు ఆ బాధ్యతను గాలికి వదిలేసింది.యాక్సిడెంట్ల కంట్రోలు పోలీసులు పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఫలితంకనిపించట్లేదు. రాష్ట్రంలో 2020లో 16,898 యాక్సిడెంట్లలో 6,033 మందిచనిపోతే, గతేడాది19.248 యాక్సిడెంట్లలో 6,690మంది కన్నుమూశారు. చనిపోతున్న వాళ్లలో 50 శాతానికిపైగా 20నుంచి40 యేళ్ల మధ్య వయస్సున్నవాళ్లు ఉన్నారు. 50నుంచి 60శాతం యాక్సిడెంట్లకు డ్రంక్ అండ్ డ్రైవ్‌లే కారణమని పోలీసు ఇన్వెస్టిగేషన్‌లో తేలుతున్నా గత సర్కారుమాత్రం లిక్కర్ కంట్రోల్‌కు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గతప్రభుత్వం 2020లో రోజుకు రూ. 74కోట్ల లిక్కర్ అమ్మితే 2021లో అది రూ.82 కోట్లకు చేరింది. లిక్కర్ ద్వారానే సర్కారు గతేడాది రూ.30వేలకోట్లు సంపాదించింది. రాష్ట్రంలో ప్రస్తుతం సర్కారు ఇస్తున్న వృద్ధాప్య పింఛన్ల కంటే వితంతు పింఛన్లే ఎక్కువ ఉంటున్నాయి. 12.05 లక్షల మందికి వృద్ధాప్య పింఛన్లు ఇస్తుండగా 14.50 లక్షల మంది వితంతు పింఛన్లు తీసుకుంటున్నారు. వీరిలో 50 ఏళ్లలోపు వయస్సుఉన్న వితంతువులు ఏకంగా ఐదు లక్షల 68వేల 563 మందిఉన్నారు.గతంలో కొత్తగా 1,59,482 మంది వితంతు పింఛన్ల కోసం అప్లయ్ చేసుకున్నారు.గత ప్రభుత్వం మూడేళ్లుగా ఎవరికీ కొత్త పింఛన్లు ఇవ్వకపోవడంతో వీరంతా ఆఫీసుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగారు. ఇక చిన్న వయస్సులో భర్తలను కోల్పోయిన పేదవితంతు కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంటోంది. వైన్ బెల్టు షాపులు తెరిచి ఆదాయమే పరమావధిగా చూసుకున్న గత సర్కారును మహిళలు రెస్ట్ తీసుకోమని ఇంటికి పంపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బెల్ట్ ఎత్తివేసి మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మకుండా నియంత్రణ పాటిస్తేనే ఆడపిల్లల బతుకులు బాగుపడతాయని భరోసా ఇవ్వాలి. ●

# విజయవాడ వార్త

## జగ్గయ్యపేటలో అన్నక్యాంటీన్ ప్రారంభానికి సన్నాహాలు

**జగ్గయ్యపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలో అన్నక్యాంటీన్ ప్రారంభించేందుకు సన్నాహాలను పూర్తిచేశారు. జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీమున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు, కూటమి నాయకులు శనివారం అన్నక్యాంటీన్ భవనాన్ని పరిశీలించారు. పట్టణం నుండి విజయవాడకు పోవు మార్గంలో కమలా సినీ థియేటర్ సమీపంలో గతంలో నిర్వహించిన భవనంలోనే తిరిగి అన్నక్యాంటీన్ ఏర్పాటుకు అవసరమైన మరమ్మతులను పూర్తిచేశారు. ఈనెల 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఈక్యాంటీన్‌ను ప్రారంభించనున్నట్లు ఎంఎల్ఏ రాజగోపాల్ తెలిపారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం పేదలకు అన్నంపెట్టే అన్న క్యాంటీన్‌ను మూసివేసిన అసమర్థ ప్రభుత్వమని విమర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే గం.24ల్లో చరిత్రలో నిలిచి పోయేలా ఐదు ఫైళ్ళపై సంతకాలు చేశారన్నారు. అందులో అన్నక్యాంటీన్ పునఃప్రా రంభం కూడా ఉననదన్నారు. కాగా కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్ నకిరికంటి వెంకట్, కర్ల జోజి, మాజీ కౌన్సిలర్లు కటికల అనిల్‌కుమార్, కొర్రకూటి సైదులు, కావేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




అన్నక్యాంటీన్ ఏర్పాటు పనులు పర్యవేక్షిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

**జగ్గయ్యపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణ శివారులోని ముక్త్యాల రోడ్ పద్మావతి నగర్‌లో ఆటోను రోడ్డుపక్కన నిలిపి ఒక మహిళను దించుతూ ఆటో పక్కన నిలబడివున్న డ్రైవర్ అనుమాల శ్రీనును రాంగ్ రూట్‌లో వేగంగా దూసుకువచ్చిన లారీ ఢీ కొనటంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ప్రభుత్వాసుపత్రికి చేర్చి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలిస్తుండగా మార్గమధ్యంలోనే శ్రీను మృతి చెందాడు. కె అగ్రహారం గ్రామానికి చెందిన మృతుడు శ్రీనుకు భార్య, ఇరువురు సంతానం ఉన్నారు. శ్రీను మరణంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో దుఃఖంలో మునిగిపోయింది. పోషించే ఇంటి యజమాని మరణంగా ఈ కుటుంబానికి తీరని శాపంగా పరిణమించింది. చిల్లకల్లు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.



## ప్రతి ఇంట్లో జాతీయ జెండా ఎగరాలి

**గుంటూరులో జరిగిన హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని**

**గుంటూరు క్రైమ్,ఆగస్టు 10,ప్రభాతవార్త :** "ప్రతి ఇంట్లో మువ్వన్నెల జాతీయ జెండా రెపరెప లాడలి ప్రతి ఒక్కరూ దేశభక్తితో మెలగాలి" అని గ్రామీణాభివృద్ధి,కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర మాట్లాడారు.ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా 3.0కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో దేశవా ్యప్తంగా ఆవిష్కరిస్తున్న క్రమంలో స్థానిక కలెక్టరేట్ సబ్‌పోస్టాఫీస్‌లో పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు.ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని, ఈ సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలని ప్రజలను ఈ సందర్భంగా పెమ్మసాని కోరారు.కార్యక్రమానంతరం పోస్టాఫీసు ప్రాంగణంలో అధికారులతో కలసి పెమ్మసాని మొక్కలు నాటారు.పోస్టాఫీసు అధికారులతో సంబంధిత పోస్టాఫీసుల్లోజాతీయ జెండాలను కొనుగోలు నిమిత్తం అందుబాటులో ఉంచుతున్నామన్నారు. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి,డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ హెడ్ క్వార్టర్స్ ఏపి సర్కిల్ జగదీష్, చీఫ్ పోస్టు మాస్టర్ ఏపి సర్కిల్ డిఎస్‌విఆర్ మూర్తి, గుంటూరు సూపరిం టెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు యలమందయ్య తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ నాయకులు ఆనందాల వెల్లువ...

**నందిగామ ఆసగ్ట 10 ప్రభాతవార్త:** నందిగామ మండల పరిధిలోని అడవిరావులపాడు గ్రామంలో గతంలో కంటే అత్యధికంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదైన సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు సూర శ్రీనివాసరావు జనసేన నాయకలు సూర సత్యనారాయణ ఆధ్వర్యంలో జనసైనికులు వీవ మహిళలు లతో కలిసి శనివారం ఆనందోత్సవాలు జరుపుకునానరు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందిగామ నియోజక వర్గం జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి విచ్చేశారు. తొలుతగ్రామంలో కొలువై యున్న గ్రామదేవతలకు ఆషాడ మాసం సారెనుతంబళ్లపల్లి రమాదేవి చేతుల మీదుగా అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా రమాదేవి మాట్లాడుతూ జనసేన పార్టీ కోసం జెండా పట్టుకున్న ప్రతి ఒక్క జన సైనికులు వారి కుటుంబాలు బాగుండాలనూ సంకల్పంతో జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ క్రియాశీలక సభ్యత్వాలను ప్రారంభించడం జరిగిం దన్నారు. ఇప్పటి వరకు 18 కోట్ల రూపాయలు ప్రమాద బీమా అందజేయడం జరిగిందన్నారు. 344 మరణిం చిన జనసైనికు ల కుటుంబాలకు ప్రతి ఒక్కరికి 5లక్షల రూపాలయ ఆర్థిక సాయం అందించి పార్టీవారికి అండగా ఉందన్నారు.

## 17 డ్వాక్రా షాపులకు దరఖాస్తులు స్వీకరణ

**నందిగామ, ఆగస్టు 10, ప్రభాతవార్త:** నందిగామ రైతు బజార్ నందు డ్వాక్రా 17 దుకాణాలకు ప్రభుత్వ నిబంధనకు లోబడి దరఖాస్తులు కోరడమైనది. ఖాళీయేడా డ్వాక్రా షాపులకు అర్హత గల డ్వాక్రా సభ్యులువారు ఈ దుకాణాలకు అర్జీలను దాఖలు చేసుకోవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ ఒక ప్రకటన ద్వారా శనివారం తెలియజేయడం జరిగినది. అర్హులైన డ్వాక్రా గ్రూపు సభ్యులు వారం రోజులలో మీ యొక్క దరఖాస్తులను ఎస్టేట్ అధికారి రైతు బజార్ నందిగామ వారికి గాని లేదా ఏడిఎం కార్యాలయం గొల్లపూడి వారికి గాని మీ దరఖాస్తులను అందజేయాలని వారు తెలియజేశారు.

## నందిగామ రూరల్ సిఐగా చవాన్

కంచికచర్ల ఆగస్టు 10 ప్రభాతవార్త: కంచికచర్ల పట్టణ పరిధిలోని రూరల్ సిఐ కార్యాలయంలో నంది గామ రూరల్ సీఐగా చవాన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలా పాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు. లా అండ్ ఆర్డర్ కంట్రోల్లో ఉంచుతానన్నారు. కంచికచర్ల చందర్లపాడు వీరులపాడు ఎస్సైలు ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.



## తడి చెత్తని, పొడి చెత్తని వేరు చేసే విధానంపై కార్మికులకు శిక్షణా

కంచికచర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త: కంచికచర్ల మండలంలో మూడు రోజుల సర్పంచుల గ్రేడ్ వన్ టు ఫైవ్ సెక్రటరీల రీ ఫ్రెష్ ట్రైనింగ్ లో బాగంగా శానిటేషన్ మరియు గ్రీన్ అంబాసిడర్ల సేఫ్టీ అండ్ డిగ్నిటీని ఎలా కాపాడాలో తెలియజేస్తూ ఈరోజు కంచికచర్ల మండలంలోని సర్పంచులు సెక్రటరీలు, గ్రీన్ అంబాసిడర్స్ అందరూ స్థానికి ఒకటో వార్డులో డోర్‌టు డోర్ డ్రై వెట్ వేస్ట్ కలెక్షన్ పై ప్రజలకు



అవగాహన కల్పిస్తూ వేస్ట్ డ్రై వెట్ కలెక్ట్ చేసి , ఎస్ డబ్ల్యూ పిసి వద్ద తడి చెత్తని, పొడి చెత్తని వేరుచేసే విధానంపై మెటీరియల్ రికవరీ యూనిట్ పనిచేసే విధానంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. అన్ని గ్రామ పంచాయతీలు ఈ విధంగా తడి చెత్తను పొడి చెత్తను మరియు హానికరమైన చెత్తను వేరుచేసి గ్రామపంచాయతీలు అన్నీ కూడా ఆరోగ్యకరమైన క్లీన్ గ్రీన్ విలేజెస్ గా తీర్చిదిద్దాలని శిక్షణలో తెలియజేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మినిస్టర్ ఆదేశముల మేరకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో కంచికచర్ల మండలంలోని సర్పంచులు గ్రేడ్ వన్‌టు ఫైవ్ సెక్రటరీలు, అధికారులు గ్రీన్ అంబాసిడర్స్ పాల్గొనడం జరిగింది.

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

గుంటూరు కల్చరల్,ఆగస్టు 10,ప్రభాతవార్త : స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా శనివారం గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి సందర్భంగా శుభ గాత్రి ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపకులు నాట్యాచార్యులు బీరక సురేష్‌బాబు శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శనతో అలరించారు.కుమారి యశస్వి శుభ గాత్రి, రమ్య,నిఖిత,కీర్తన చైత్ర హాసిని,హన్సిక,అక్షిత, ఆశీషా,శ్రీకరి,రేష్మ,చైత్ర చౌదరి,దీప్తి,విధూషలు చక్కటి హావాభావాలతో నృత్యంచేశారు.వీరికి నట్టువాంగం బీరక సురేష్‌బాబు,గాత్రం సిహెచ్ శాంతి,బంకుపల్లి విద్యాసాగర్,నూజివీడు, వయొలిన్‌పై నాగేశ్వరరావు,మృదంగంపై వెంకట భరద్వాజ్,ఘటంపై ఎం.హరిబాబు,వేణువుతో వనమాలి చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.తొలుత కార్యక్రమాలను డాక్టర్ లలిత్ ప్రకాష్‌చంద్ర,ముఖ్యఅతిథి డాక్టర్ ప్రవీణ్ నల్లపాటి,ఆలయ కమిటీ అధ్యక్షుడు సిహెచ్ మస్తానయ్య,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రకాశనంతో ప్రారంభించారు.ఉపాధ్యక్షులు డాక్టర్ రాజరా జేశ్వరీ, ఎం.మీనాక్షి,పి.లలితదేవి, కార్యదర్శి ఎం.మంగాదేవి,కోశాధికారి ఎం.విజయలక్ష్మి,ఉప కార్యదర్శి ఎం.మాధవి కృష్ణల ఆధ్వర్యంలో కళాకారులను అతిథులను ఘనంగా సత్కరించారు.






## అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత వైకాపా నేతలకులేదు: ఎమ్మెల్యే

**నందిగామ ఆగస్టు 10 ప్రభాతవార్త:** విజయవాడలో అంబేద్కర్ స్మృతివనంలో విగ్రహానికి ఉన్న జగన్ పేరును అర్ధరాత్రి ఎవరో ఆగంతకులు తొలగిస్తే వైసీపీ నేతలు సిగ్గులేకుండా నానా యాగీ చేస్తున్నారని నందిగామ ఎమెమల్యే తంగిరాల సౌమ్య ధ్వజమెత్తారు. అంబేద్కర్ విగ్రహంపై చిన్న గీత కూడా పడలేదని, కానీ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేయటం సిగ్గుచేటన్నారు. దీన్ని ప్రభుత్వానికి ఆపాదించటం సరికాదని ఈ ఘటనకు ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వంపై బురద చల్లే పనులు మానుకోవాలని హితవు పలికారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పిస్తూ ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించాలని చెప్పిన డా॥బి ఆర్ అంబేద్కర్ మాటలను గత అయిదేళ్లలో వైసీపీ నేతలు ఒక్క రోజైనా అనుసరించలేదన్నారు. డా॥బి ఆర్ ఆంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని చెత్తబుట్టల్లో పడేసి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన ఫ్యాడలిస్టు జగన్రెడ్డి అన్నారు. రాజధాని నడిబొడ్డున 30 ఎకరాల విస్తీర్ణంలో అమరావతిలో చేపట్టిన స్మృతివనానిన అర్థాంతరంగా నిలిపివేసి రాజకీయ ప్రయోజనాల కోసం హడావుడిగా అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేశారన్నారు. అమరావతి అంబేద్కర్ స్మృతివనంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. జగన్ పాలనలో ఆయని గుర్తు చేశారు. రూ.170 కోట్లతో చేపట్టిన అంబేద్కర్ విగ్రహం రూ.404 కోట్లకు చేరింది. ఇందులో కూడా.రూ.258 కోట్లు వైసీపీ నేతలు స్వాహా చేసిన ఆరోపణలున్నాయన్నారు. అంబేద్కర్ పేరు కంటే పెద్ద అక్షరాలతో జగన్ పేరు పెట్టుకుని రాజ్యాంగ నిర్మాతనే అవమానించిన తీరుకు నిరసనగా కొందరు జగన్ పేరును తొలగించారన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఉండాల్సిన అంబేద్కర్ పేరు స్థానంలో జగన్‌రెడ్డి పేరు పెట్టడం రాజ్యాంగ నిర్మాతను అవమానించడం కాదా? ఆ పేరును తొలగిస్తే అంబేద్కర్ పేరు తొలగించారంటూ చేస్తున్న దుష్ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదన్నారు.



## పాలకా... మమ్మల్ని మరచారా

**పెనమలూరు ఆగష్టు 9 ప్రభాతవార్త :** పెనమలూరు మండలంలోని తాడిగడప వంద అడుగులరోడ్డు వద్ద వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరితారక రామారావు, వంగవీటి మోహనరంగ,డా.బి.ఆర్. అంబేద్కర్, ఏ.పి.జె.అబ్దుల్‌కలాం ,బాబూజగజ్జీవనరామ్,శ్రీ జ్యోతిరావుగోవిందరావుపూలే విగ్రహాలు ప్రారంభానికి నోచుకోక వెలవెలబోతున్నాయి.ప్రతిష్టాత్మకమైన బందరురోడ్డు వెంబడి వీటిని ఏర్పాటు చేయడంతో నిత్యము ప్రయాణిస్తున్న ప్రజలను, పాలకవర్గ నిర్లక్ష్యాన్ని గుర్తుచేస్తున్నట్లు న్నాయి.గత వైసీపీ పెనమలూరు ఎమ్మెల్యే కొలుసుపార్థసారథి సారథ్యంలో విగ్రహాలను నెలకొల్పగా ఎలక్షన్స్ పనుల లో ఉండి జాగుకావడం తో ఎన్నికలకోడ్ రానేవచ్చింది. అంతా మిన్నకున్నారు. మారిన ప్రస్తుత టిడిపి ప్రభుత్వ పాలకులు పట్టించుకోవడంలేదు.స్వేచ్ఛస్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు అర్పించిన ఉద్యమకారులు, జ్ఞానవీరులు విగ్రహాలకు ఆవిష్కరణలు, పరిశుభ్రతా ఏర్పాట్లు లేవా అని చూసే మనలను ప్రశ్నించినట్లుగా ఉంది.ప్రారంభించకుండానే బాబూజ గజ్జీవనరామ్ విగ్రహానికి కళ్ళజోడు ఊడిపోతుంది. విగ్రహప్రాంగణంలోని భద్రతా సిబ్బంది లేకపోవడంతో శునకాలు స్వైరవిహారం చేస్తూ అపరిశుభ్రవాతావరణాన్ని కల్పిస్తున్నాయి.నిర్లక్ష్యవైఖరిని వీడి అధికారులు స్పందించి, పాలకులు ముందుండి స్వాతంత్ర్యదినోత్సవము రోజున అన్నా విగ్రహాలకు విముక్తి కలిగించాలని,స్వాతంత్ర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



## రాష్ట్రంలో దళితులను విభజించి పాలిస్తున్నారు

**- మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

గుంటూరు విద్య,ఆగస్టు 10,ప్రభాతవార్త : దళితులపై బలహీన బహుజన వర్గాలపై రాష్ట్రంలో రోజురోజుకి దాడులు హత్యలు పెరిగిపోతున్నాయని దళితులను విభజించి పరిపాలిస్తున్నారని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసి జయప్రకాష్ కెనడీ ఆరోపించారు.స్థానిక లాడ్జి సెంటర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం.బిజెపి పార్టీల పోకడలపై ఆయన విమర్శనాత్మక వ్యాఖ్యలను చేశారు.రాష్ట్రంలో చంద్రబాబు చేస్తున్న కుటీల రాజకీయానికి కేంద్రం నుంచి బిజెపి కూడా తోడైందని విమర్శించారు. బారతదేశాన్ని మరో బంగ్లాదేశ్ చేయాలనుకుంటున్నారా అంటూ పాలకులను ప్రశ్నించారు.వర్గీకరణ గతంలో రాజ్యాంగబద్ధం కాదని ధరా ్మసనం లోని పలువురు న్యాయమూర్తులు తీర్పుఇచ్చి,ఇప్పుడు ధర్మాసనం లోనిపలువురు నా ్యయమూర్తులు సబబే అంటూ తీర్పు ఇవ్వడం ఎంతవరకు సబబంటూ ఆవేదన వ్యక్తంచేశారు.మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్ మాట్లాడుతూ వర్గీకరణ దొడ్డిదారి తీరు ్ర అని అభివర్ణించారు.విజయవాడలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం కింద భాగంలో వేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం దుర్మార్గమని మాల మహానాడు దీన్ని ఖండిస్తుందన్నారు.విలేకరుల సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బత్తుల అనిల్‌బాబు,పల్నాడు జిల్లా అధ్యక్షులు రవికుమార్,రాష్ట్ర కార్యదర్శి కొచ్చర్ల శోభన్‌బాబు,పల్నాడు నియోజకవర్గం నాయకులు కూకట్లపల్లి రాజు,అన్నలదాసు ప్రసాద్,కొప్పుల బాజీ,గుమ్మడి రవిబాబు,సరిపల్లె సనత్,కుమ్మరిగుంట కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ఆరోగ్యపథకం వెల్నెస్ సెంటర్‌కు మరిన్ని సౌకర్యాలు కల్పించాలి

**-ఏపి సెంట్రల్ ఎక్సైజ్ పెన్షనర్ల సంఘం**

**గుంటూరు నగరపాలక సంస్థ,ఆగస్టు 10,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్ల ప్రయోజనార్థం ఏర్పాటు చేసిన సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్‌స్కీమ్ (సిజిహెచ్ఎస్) వెల్నెస్ సెంటర్‌కు మరిన్ని ఆరోగ్యకరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఏపి సెంట్రల్ ఎక్సైజ్ పెన్షనర్ల సంఘం సిజిహెచ్ఎస్ కో-ఆర్డినేటర్ గుమ్మడి సీతారామయ్య చౌదరి కోరారు.కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సిజిహెచ్ఎస్ వెల్నెస్‌సెంటర్ తనిఖీకి వచ్చిన డాక్టర్ పెమ్మసాని ని ఆయన కలసి సిజిహెచ్ఎస్ సమస్యలను మంత్రి దృష్టికి తెచా ్చరు. వెల్నెస్ సెంటర్‌ను అప్‌గ్రేడ్ చేయాలని,ఇక్కడ అన్ని వైద్య పరీక్షా సదుపాయాలు కల్పించాలని మంత్రిని కోరారు. ఉమ్మడి గుంటూరు,ప్రకాశంజిల్లాలకు కలిపి ఒక్క వెల్నెస్ సెంటర్ మాత్రమే ఉన్నందున పెన్షనర్లు,ఉద్యోగులు తమ ఆరోగ్య అవసరాలకు ప్రతిసారి గుంటూరుకు రావడం వ్యయప్రయాసలతో కూడుకుందని, ప్రతి నూతన జిల్లాలోనూ ఒక వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రిని ఆయన అభ్యర్థించారు. స్పందించిన మంత్రి ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య అవసరాలకు తగిన చర్యలు తీసుకుంటానని సీతా రామయ్యకు తెలిపారు.సిజిహెచ్ ఎస్ డాక్టర్లు, ఎం.సి.హెచ్ కోటేశ్వర రావు, డి.తుకారామ్,బేగం అయేషా , రామారావు, మురళీ మంత్రికి స్వాగతం పలికారు.



## సైన్స్‌కు,సమాజానికి స్వామినాధన్ జీవితం అంకితం

**గుంటూరు,ఆగస్టు 10,ప్రభాతవార్త :** వ్యవసాయ రంగానికి,ఆహారభద్రతకు ఎం.ఎస్.స్వామినాధన్ చేసిన విశిష్టసేవలను ఎవరూ మర్చిపోలేరని ఆకలిపై పోరాటం జరిపిన శాస్త్రవేత్తగా దేశచరిత్రలో స్వామినాథన్ నిలిచిపోతారని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సీనియర్ సభ్యులు,మేధావులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్.స్వామినాధన్ జయంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో మానసిక వైద్యులు డాక్టర్ కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ శాస్త్ర ఆధారిత వ్యవసాయం,గ్రామీణాభివృద్ధితో అద్భుతమైన కృషిచేసిన స్వామినాధన్ ముందుండి నడిపించిన హరిత విప్లవం శాస్త్ర విజ్ఞానంలో లోతుగా పాతుకుపోయి కొనసాగుతూనే ఉందన్నారు.అభ్యుదయ రైతు బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయం కోసం తపించిన స్వామినాధన్ మానవ పురోగతి,పర్యావరణ,సుస్థిరతల మధ్య సున్నితమైన సమతుల్యం ఉండాలని చేప్పేవారన్నారు.రాడికల్ హ్యూమనిస్టు నాయకుడు కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన స్వామినాధన్ సైన్స్ ,సమాజానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు టివి సాయిరామ్,సత్యనారాయణ, ఝాన్సీ నివాళులర్పించారు.



## ప్రాథమిక విద్యా బోధనలో ఆధునికత్వంతో కూడిన ప్రమాణాలు అవసరం

**ప్రముఖ విద్యావేత్త డాక్టర్ రాయ కె.రమ**

**గుంటూరు విద్య,ఆగస్టు 10,ప్రభాతవార్త :** ప్రీ ప్రైమరీ,ప్రైమరీ విద్య బోధించే ఉపాధ్యాయులు ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న ఆధునిక విద్య పాఠ్యాంశాలకు అనుగుణంగా తమని తాము మలుచుకుంటూ బోధించాలని తద్వారా పిల్లల సమగ్రాభివృద్ధికి పసితనంలోనే బాటలు వేసిన వారవుతారని నేషనల్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్ గెస్ట్ ఫ్యాకల్టీ డాక్టర్ రాయ కె.రమ పేర్కొన్నారు.శనివారం స్థానిక నగరంపాలం ప్రజ్ఞ మెడి,టెకో ్న విద్యాసంస్థలో ప్రీ ప్రైమరీ,ప్రైమరీ ఉపాధ్యాయులకు జాతీయ విద్యా విధానం,జాతీయ కరిక్యూలమ్ ఫ్రేమ్ వర్క్‌తోపాటు చైల్డ్ ప్రొటెక్షన్ చట్టంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం ప్రముఖ విద్యావేత్తలచే నిర్వహించారు.ముఖ్యవక్తగా పాల్గొన్న డాక్టర్ రాయ రమ మాట్లాడుతూ గత దశాబ్ధకాలంగా పాత మూస బోధనలకు భిన్నంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన జాతీయ విద్యా విధానంకు రూపకల్పన చేస్తున్నారన్నారు.కాలానుగుణంగా పిల్లల్లో వారి ఐక్యూ లెవల్స్‌కు తగ్గట్లుగా వారి సమగ్ర వికాసానికి బోధనాంశాలు ఉండాలన్నారు.

## తెదేపాలో చేరిన వైసిపి సర్పంచ్, పలువురు వార్డు సభ్యులు, నాయకులు

**కంచికచర్ల, ఆగస్టు 10, ప్రభాతవార్త:** కంచికచర్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్, పలువురు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, వైసీపీ నాయకులు శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు...టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు తెలిపిన వివరాల ప్రకారం కంచికచర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు అద్యక్షతన నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఆధ్వర్యంలో పంచాయతీ గ్రామ సర్పంచ్ వేల్పులు సునీత, ఆమె భర్త వేల్పుల శ్రీనివాసరావు, మరియు గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు 2వ వార్డు గొర్రెపాటి సతీష్, 3వ వార్డు శేషం సుధా మధు, 10 వ వార్డు షేక్ ఖారిమా బుడే, 14వ వార్డు కావాటి ఉషారాణి రాంబాబు, 15వ వార్డు ఓర్సు నరసింహారావు 16వ వార్డు చెన్నంశెట్టి కుమారి ప్రసాద్, లు సర్పంచ్ మరియు ఆరుగురు పంచాయతీ వార్డు మెంబర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. అదేవిధంగా సీనియర్ వైసిపి నాయకులు లగడపాటి నాగేశ్వరరావు, పుల్లగూర బాబు, వైసిపి పట్టణ మాజీ అధ్యక్షులు దాసరి రాము, బీసీ సెల్ నాయకులు జొరిగ కిషోర్ 7 వ వార్డు వైసిపి పార్టీ ఇంచార్జ్ గ్రంథి వెంకటేశ్వరరావు, కట్టా తిరపతి రావు, బాణావత్ సురేష్ (వాలంటీర్) బర్రె విష్ణు(రైతుబజార్) చలవాది లక్ష్మణరావు, ఆవుల రాంబాబు మంగిశెట్టి ప్రతాప్, మాగంటి నరేంద్ర బాబు చల్లా చిట్టిబాబు, పందిర్ల శివాజీ, మేరగ బుజ్జి, తదితరులకు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న సంక్షేమం పలు అబివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కంచికచర్ల పట్టణానికి చెందిన వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని రానున్న రోజుల్లో వైసీపీ చెందిన పలువురు నాయకులు టిడిపి పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలోక టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఏఎంసీ మాజీ ఛైర్మన్‌క నన్నపనేని లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకలు గుత్తా రత్నం, దమ్మాలపాటి రాజా, తాడపనేని లక్ష్మణరావు, నన్నపనేని సాంబశివరావు, నన్నపనేని బాబు, గుర్రం రామకృష్ణ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లడి కోటేశ్వరరరావు, టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు వార్డ్ మెంబర్ గుత్త ఓంకార్, గూడవల్లి గణేష్, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమ వెంకట్రావు, నంబూరు నాగేశ్వరరావు, వేమా కిషోర్, తల్లపనేని వెంకటేశ్వరరరావు. దుర్గారావు, అనుమోఉ వాసు, షేక్ జానీ కోపూరు ఫణి, కొల్లికొండ మోహన్, నంబూరు దుర్గారావు, ఎస్టీ సెల్ విజయవాడ పార్లమెంటరీ కార్యనిర్వహక కార్యదర్శి బాణావత్ సుధాకర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ సైదులు తోటకూర దుర్గా, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు నల్లనాగుల అరుణ, షేక్‌మస్తాన్, రొంపిచర్ల శ్యామ, వాసు బర్రె, శంకర్రావు బర్రె, శేషం కనకరత్నం, కొండూరు శరత్, గొర్రెపాటి గాంధీ, నగరకంటి ఏసోబు,జల్లి విల్సన్ చలువాది నాగేశ్వరరావు బూత్ కన్వీనర్ తోట నాగమల్లేశ్వరరావు, పఠాన్ బాజీ ఖాన్, ఇమ్రాన్, నాగవరపు స్వామి, కేబుల్ రాజేంద్రప్రసాద్, షేక్ మున్ని, చంద్రకళ, ఓర్సు రాజేష్ వల్లెపు శ్రీనివాసరావు, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోటల్స్ గా మారిన వైకాపా కార్యాలయం

నందిగామ ఆగస్టు 10 ప్రభాతవార్త: వైసిపి పార్టీ రాష్ట్రంలో ఒక్క సారి గా ఓడిపోవడంతో పార్టీకి సంబంధించిన పార్టీ కార్యాలయం ఖాళీ చేయడంతో పార్టీ కార్యాలయం హోటల్స్ గా మారిపోతున్నా వైనం కంచికచర్ల ప్రధాన జాతీయ రహదారిపక్కన గల నెహ్రూ సెంటర్ నందు గల వైసిపి పార్టీ కార్యాలయం హోటల్స్ మారిపోయినది. ఈ హోటల్ ఆదివారం ప్రారంభానికి సిద్ధం చేశారు.



## త్యాగరాజస్వామి కళావేదికపై గాత్ర,వయోలిన్ కచేరిలు

**గుంటూరు కల్చరల్,ఆగస్టు 10,ప్రభాతవార్త :** నాగార్జున సాంస్కృతి కేంద్రం మరియు నాగార్జున సంగీత నృత్య పాఠశాల 2/14 బ్రాడీపేట ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి కళావేదిక పై గాత్రకచేరి,వయోలిన్ కచేరి జరిగింది.గాత్ర కచేరిలో ఎస్.శాంతి మరియు సింగరాజు సత్యసాయి విజయలక్ష్మి,కె.రాజ్యలక్ష్మి పాల్గొ న్నారు.మృదంగం పై వి.కే.శాస్త్రి, వయోలిన్ పై కె.రాజలక్ష్మి సహకారం అందించారు. కార్యక్రమంలో జస్టిస్ కె.జి.శంకర్ పాలొ ్గన్నారు.కార్యక్రమంలోపిఎస్ఎన్ మూర్తి, సెక్రటరీ నాగార్జున కల్చర్ సెంటర్ మరియు డాక్టర్ ఎం.ఎస్.శ్రీధర్ సెక్రటరీ నాగార్జున స్కూల్ ఆఫ్ మ్యూజిక్ మరియు డాక్టర్ కె.సూర్యనారాయణ, జనరల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వారి ఆధ్వర్యంలో జరిగింది.



## నేడు అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు ,ఆగస్టు 10,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ప్రతిఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ ్యసభలో భాగంగా ఈ వారం మూత్రవ్యవస్థ సంబంధిత వ్యాధులు-నివారణపై-చికిత్స అంశంపై సభ ఏర్పాటుచేయబడింది.ఆదివారం ఉదయం 11 గంటలు అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వ హించే ఆరోగ్యసభకు సీనియర్ యూరాల జిస్టు డాక్టర్ ఎం.వి.సత్య నారాయణ గుప్తా ప్రధానవక్తగా పాల్గొంటారని సంస్థ కార్యదర్శి కొండా శివరామి రెడ్డి తెలిపారు.కిడ్నీ మూత్రా శయం,ప్రోస్టేట్ క్యాన్సర్లు,కిడ్నీ స్టోన్ ఇతర కిడ్నీ వ్యాధులు తదితర ఆరోగ్యసమస్యలపై అవగాహన కలగ చేయడం, చికిత్స విధానాలపై స్పష్టత ఇవ్వడం జరుగుతుం దని, ఆరోగ్యాభిలాషులంద రూ ఆరోగ్యసభకు హాజరుకా వాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## కేరళ వరద బాధితులను ఆదుకొందాం సహకరించండి!

### -ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు




కేరళ వరద బాధితులకు విరాళాలు సేకరిస్తున్న ప్రజానాట్యమండలి సభ్యులు

**పొన్నూరు, ఆగస్టు 10,ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కేరళ రాష్ట్రంలో వయనాడ్ జిల్లాలో అనేక గ్రామాలు ముంపుకు గురవడం తోపాటు కొండ చరియలు విరిగి పడడంతో అనేక గ్రామాలు స్మశానంగా మారాయని, అక్కడి ప్రజలను ఆదుకునేందుకు సహకరించాలని ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా ఆదివారం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనేక మంది శవాలుగా మారడంతోపాటు ఇంకా కొంత మంది శిథిలాల కింద చిక్కుకొని పోయారన్నారు. తల్లుల కోల్పోయిన బిడ్డలు,వృద్ధులు, ఎంతోమంది అనాథలుగా మారారన్నారు. వీరందరిని ఆదుకోవడం మానవ ధర్మమన్నారు. సంఘటన జరిగిన జిల్లాల విపరీతమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం భారీగా సంబవించిందన్నారు. బాధిత ప్రజలను ఆదుకొనేందుకు విరాళాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు. విరాళాలను అక్కడి ముఖ్యమంత్రికి పంపి బాధితులకు అందేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వయనాడ్ జిల్లాలో జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం గురించి ప్రజా నాట్యమండలి కళాకారులు గుంటా రాజేంద్రప్రసాద్ పాడిన బలై పోయారు ఎందరో....బలై పోయారు ఎందరో... అనే పాట ప్రజలను బాగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, గాయకులు చిట్టిబాబు, భరత్‌కుమార్, హనీఫ్, నవదీప్ తేజ, సాత్విక్, వి.చైతన్య, దాసరి అంకయ్య, చింతా వాసు తదితరులున్నారు.

# ఐదేళ్ళుగా సర్పంచులను జీరో చేసిన జగన్ ప్రభుత్వం

**-ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణాభివృద్ధి**
**-రాష్ట్ర సర్పంచుల సంఘం నాయకులతో పెమ్మసాని**

గుంటూరు క్రైమ్, ఆగస్టు 10,ప్రభాతవార్త : గ్రామాభివృద్దికి సర్పంచులదే కీలకం అలాంటి సర్పంచ్‌లను గడిచిన ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం జీరో చేసింది.ఉపాధిహామీ పథకం నిధులను దారి మళ్ళించి గ్రామాభివృద్ధి ని నిర్వీర్యం చేసిందని గ్రామీణాభివృద్ధి , కమ్యూనికేషన్స్ శాఖ కేంద్రసహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.స్థానిక ఎంపి కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం రాష్ట్ర సర్పంచుల సంఘం అసోసియేషన్ నాయకులతో డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమావేశమయ్యారు.సర్పంచుల ఇబ్బందులు,గ్రామాల్లోని సమస్యలు,దారి మళ్లిన నిధుల తదితర వివరాలపై ఈ సమావేశంలో చర్చించారు .పక్కదారి పట్టిన ఎ.ఆర్.జి(నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్) నిధుల వివరాలు,గ్రీన్ అంబాసిడర్ల జీతాల భారం,స్థానికంగా చెరువులు కూడా బాగు చేసుకోలేని పలు సమస్యలను ఈ సందర్భంగా సర్పంచ్‌లు పెమ్మసాని దృష్టికి తీసుకొచ్చారు.అధికారం చేతిలో ఉన్నా అభివృద్ధి చేసుకోలేకపోయామంటూ పలువురు సర్పంచ్‌లు వాపోయారు.ఉపాధి హామీ పథకం ద్వారా ఇక నుంచైనా నిధులను సమకూర్చాలని అసోసియేషన్ నాయకులు కోరారు.అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ నరేగా నిధులను ఉపయోగించుకునేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జలజీవన్ మిషన్,స్వచ్ఛభారత్,ఉపాధి హామీ పథకాల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులను,మ్యాచింగ్ ఫండ్స్‌ను అందిపుచ్చుకునేలా తీవ్రంగా కృషి చేస్తున్నామని వివరించారు.అలాగే పంచాయతీల్లో పనిచేసే గ్రీన్ అంబాసిడర్ల జీతాలను పంచాయతీలపైనే భారం మోపిన జగన్ ప్రభుత్వ తీరును ఈ సందర్భంగా ఆయన తప్పుబట్టారు.జగన్ ప్రభుత్వంలో పంచాయతీలు కనీస సౌకర్యాలకు కూడా ఖర్చు పెట్టుకోలేని స్థితిలోనికి వెళ్ళాయని,ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో పంచాయతీలను అభివృద్ధి దిశగా నడిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపి పంచాయతీరాజ్ ఛాంబర్ ప్రెసిడెంట్ వైవిబి రాజేంద్రప్రసాద్ తోపాటు అన్ని జిల్లాల నుంచి సర్పంచులు పాల్గొన్నారు.



## అధికారులు అశ్రద్ధ మాని అభివృద్ధికి కృషి చేయాలి

### -పట్టణాభివృద్ధి కమిటి కన్వీనర్ షేక్ యాసిన్‌బాబా

**పొన్నూరు, ఆగస్టు 10,ప్రభాతవార్త:** మునిసిపల్ అధికారులు అశ్రద్ధ మాని పొన్నూరు పట్టణాభివృద్ధిపై శ్రద్ధ పెట్టాలని పట్టణాభివృద్ధి కమిటి కన్వీనర్ షేక్ యాసిన్‌బాబా కోరారు. పట్టణంలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయన్నారు. సమస్యలు పరిష్కారానికి ఆదాయం సమకూర్చుకునేందుకు ఏర్పాటు చేసిన కొప్పాక వెంకయ్య కూరగాయల మార్కెట్ షాపుల్లో పలు షాపులు ఖాళీగా ఉన్నాయన్నారు. మునిసిపల్ అధికారులు ఖాళీగా ఉన్న షాపులను అద్దెకు ఇచ్చి ఆదాయాన్ని సమకూర్చు కోవాలన్న ఆలోచన లేకపోవడం బాధాకరమన్నారు. అదే మన సొంత ఆస్తులు అయితే ఈ విధంగా పట్టించు కోకుండా ఖాళీగా ఉంచుతామా..? అని ప్రశ్నించారు. ప్రజల నుండి వసూలు చేస్తున్న వివిధ రకాల పన్నులను జాగ్రత్తగా వినియోగించి, అభివృద్ధికి పాటు పడాల్సిన అధికారులు మిన్నకుండి పోవడం చాలా ధారుణమన్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు అశ్రద్ధను వీడి పట్టణాభివృద్ధిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారని యాసిన్ బాబా తెలిపారు.



నిరుపయోగంగా ఉన్న షాపింగ్ కాంప్లెక్సులోని షాపులు

## ఉద్యమ నేతల త్యాగాలు మరువలేము

### -యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు కుసుమకుమారి

పొన్నూరు, ఆగస్టు 10,ప్రభాతవార్త: ఎందరో ఉద్యమ నేతల త్యాగాల ఫలితమే నేడు ఉపాధ్యాయులు అనుభవిస్తున్న సౌకర్యాలు అని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు కుసుమకుమారి అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలు యుటిఎఫ్ కార్యాలయంపైన నూతనంగా నిర్మాణం చేసిన కామ్రేడ్ లగడపాటి కృష్ణ స్వరూప్ మీటింగ్ హాలును ఆమె ప్రారంభించారు. గౌరవాధ్యక్షుడు ఐ.శ్రీనివాసరెడ్డి యూట్యూబ్ జెండాను ఆవిష్కరించారు. సభలో కుసుమకుమారి మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 50వ సంతాలు పూర్తిచేసుకున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమ నేతల త్యాగాలను మరవలేమన్నారు. ప్రతి ఒక్కరూ ఉద్యమ నేతల స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం ద్వారానే సామాజిక న్యాయం పరి రక్షించబడు తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలు బల హీనపడడానికి కారణమైన 117జీవోను రద్దు చేయా లని డిమాండ్ చేశారు. ప్రస్తుతం చేపట్టనున్న ఉపాధ్యా యుల సర్దు బాటును జీవో 117ద్వారా కాకుండా జీవో 53ద్వారా చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒక మండల స్థాయిలో యుటిఎఫ్ కార్యాలయం, మీటింగ్ హాలు నిర్మించడం అభినందనీయమన్నారు. ఇందుకు కృషిచేసిన ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రచురణల కమిటి పూర్వపు ఛైర్మన్ తాండవ కృష్ణ మాట్లాడుతూ చేబ్రోలు మండల కార్యాల యాన్ని ఉద్యమ కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్యాలయ అభివృద్ధికి ఉపాధ్యాయులు, విద్యారంగ శ్రేయోభి లాషులు,యుటిఎఫ్ అభిమానులు సహకరించిన తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.కళాధర్, మలకా శివ సాంబిరెడ్డి, లగడపాటి కృష్ణస్వరూప్, కస్తూరి, వేణు గోపాల్, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.



## శెట్టి గోపి మరణం పార్టీకి తీరనిలోటు

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఆగస్టు 10,ప్రభాతవార్త:** టిడిపి సీనియర్ నాయకుడు శెట్టి లింగేశ్వరరావు మనవడు శెట్టి గోపి మృతి పార్టీకి, మృతుని కుటుంబానికి తీరనిలోటని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక 30వ వార్డుకు చెందిన సీనియర్ నాయకుడు లింగేశ్వరరావు మనవడు ఇటీవల సాగర్ కాలువలో పడి దురదృష్టవశాత్తు మరణించిన విషయం విదితమే. ఆదివారం గోపి పెద్ద కర్మ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ మృతుడు గోపి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల సాంబశివరావు, పఠాన్ అహమ్మద్‌ఖాన్, ఆకుల శివయ్య, తోట ప్రసాద్, యక్కటి పద్మారావు తదితరులున్నారు.



శెట్టి గోపి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ, నాయకులు

## కాల్చిన మొక్కజొన్నలు ఆరోగ్యానికి ఎంతో మేలు: డాక్టర్ ఆర్ శ్రీనివాస్

**నూజెండ్ల,ఆగస్టు10,ప్రభాతవార్త:** వర్షాకాలంలో విరివిగా లభించే కాల్చిన మొక్కజొన్న పొత్తులు తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ప్రభుత్వ వైద్యాధికారి ఆర్. శ్రీనివాస్ తెలిపారు. మొక్కజొన్నలోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. అలాగే విటమిన్ ఏ,బిలు పుష్కలంగా ఉండటం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని అంటున్నారు. ఫైబర్ అధికంగా ఉండి జీర్ణవ్యవస్థను మెరుగపరుస్తుందని, మలబద్ధకం, ఎసిడిటి, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయని చెబుతున్నారు. కిడ్నీల్లో రాళ్ళు చేరకుండా కూడా దోహదపడటంతోపాటు మరె న్నో అనారోగ్య సమస్యలు దూరమవుతాయని వైద్యులు శ్రీనివాస్ తెలుపుతున్నారు. అందరికీ అందుబాటులో ఉండే మొక్కజొన్న పొత్తులు తీసుకోవడం ద్వారా ఆర్యోగం పదిలం చేసుకోవచ్చని అంటున్నారు.

## జనసేన నేతలకు సన్మానం

**మాచర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ నాలుగో విడత క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం భారీ స్థాయిలో జరగడానికి కృషి చేసిన జనసేన నేతలు గుండాల రవి, రుద్రాల రవిలను గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు సన్మానించారు. గుంటూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## రెంటచింతల ఎస్ఐగా సీహెచ్ నాగార్జున

**రెంటచింతల, ఆగస్టు 10 ప్రభాతవార్త:** రెంటచింతల మండల ఎస్ఐగా సీహెచ్ నాగార్జునను నియమిస్తూ జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. 2018 బ్యాచ్‌కు చెందిన నాగార్జున కావలిలో బీటెక్ పూర్తి చేసిన అనంతరం ఎస్ఐగా ఎంపికయ్యారు. గతంలో ఈయన గురజాల, తాడికొండ ప్రాంతాల్లో ఎస్ఐగా పనిచేసి అనంతరం డిస్ట్రిక్ట్ క్రైం బ్యూరోలో పనిచేస్తున్నారు. ఎన్నికల ఘర్షణ అనంతరం మే 16న ఎస్ఐగా ఉద్యోగ బాధ్య తలు చేపట్టిన ఆంజనేయులును నెల్లూరు జిల్లాకు బదిలీ చేసినట్లు సమాచారం.



## ఆధునిక సమాజానికి ఆనవాళ్లు ఆదివాసీలు

**రెంటచింతల, ఆగస్టు 10 ప్రభాతవార్త:** ఆధునిక సమాజానికి గత కాలపు ఆనవాళ్లుగా ఆదివాసులు నిలిచారని పాఠశాల ప్రిన్సిపాల్ యస్ మోహన్ అన్నారు. శుక్రవారం రాత్రి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ ప్రపంచంతో సంబంధం లేకుండా ఇప్పటికీ చాలా తెగలు సమిష్టి జీవన పద్ధతులు, సహజీవనం సాగిస్తూ పారదర్శకతకు నిలువెత్తు సాక్షులుగా నిలుస్తున్నారన్నారు. 2004 సంవత్సరం నుంచి మన దేశంతోపాటు దాదాపు 93 దేశాలు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా యన్నారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును వినియోగించుకొని బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించి మీ కుటుంబాలకు ఆసరాగా నిలవాలన్నారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**మాచర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త:** పట్టణంలోని పాత రైలుకట్ట ప్రాంతానికి చెందిన షేక్ అహ్మద్ సలీం (42) శుక్రవారం అర్ధరాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. అహ్మద్ సలీం పట్టణంలోని కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. కాగా రైలుకట్ల ప్రాంతంలో నూతన ఇల్లు నిర్మించి రంగులు వేయిస్తున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి నూతన గృహంలోకి వెళ్లి పిల్లర్‌కు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య మునీషాబేగం ఫిర్యాదుతో సీఐ ప్రభాకరరావు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.



## సెయింట్‌ఆన్స్ స్కూల్‌లో జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ కోచింగ్ క్యాంపు

**మాచర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త:** పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ కోచింగ్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈక్యాంపును శనివారం ప్రిన్సిపాల్ సిస్టర్ సుజాత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ క్యాంపు వారం రోజుల పాటు జరుగనుంది. కోచ్‌గా బాలకృష్ణ వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో పీడీ కుమార్, మణికంఠ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## యూటీఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు

**మాచర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో శనివారం యూటీఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు శ్రీనివాసరాజు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ ఎంతగానో కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, నాసర్‌రెడ్డి, ఆయేషా సుల్తానా, గాలీబు, ఈశ్వరయ్య, సత్యనారాయణ, నాగరాజు, బాలాజీ నాయక్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## గజాపురం తండాలో వైద్య శిబిరం

దుర్గి, ఆగస్టు 10, ప్రభాతవార్త : గజాపురం తండా, మల్లిఖార్జునగూడెంలలో దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యశిబిరం జరిగింది. ఎస్టీ తండాలలో ప్రత్యేక వైద్య శిభిరాలు నిర్వహించాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పిహెచ్‌సి వైద్యాధికారి సైదులు వైద్యపరీక్షలు నిర్వహించారు. 60 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. వైద్యశిబిరంలో పిహెచ్‌సి హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బంది లాగ్యానాయక్, శ్రీలక్ష్మీ, సుబోద్, సద్గురుబాబు, వైద్యసేవలు అందించారు.



## పూర్తిస్థాయి మౌళిక వసతుల కల్పన ఉంటేనే విద్యలో విద్యార్థి రాణించేది

**యడ్లపాడు, అగష్టు 10, ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థికి విద్యలో రాణించాలంటే కళాశాలలో అన్నిరకాలైన వసతుల రూపకల్పన తప్పని సరిఅని, అటువంటి రూపకల్పన అందించితే మంచి ఉన్నత స్థాయికి చేరుకుంటాడని అటువంటి అన్నిరకాలైన వసతులు రూపకల్పనలో రాజీ పడకుండా పూర్తిస్థాయిలో అందించటం మాలక్ష్యమని మిట్టపల్లి కళాశాల సెక్రటరీ మరియు వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి సత్యనారాయణ, కిషోర్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మిట్టపల్లి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో 2024-25వ విద్యాసంవంత్సరానికి సంబంధించిన మొదటి సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకలలో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ నూరు శాతం అడ్మిషన్స్ ఇఎపిసిఎటి కౌన్సిలింగ్‌లో సాధించామని, అందుకు కారణమైన మరియు తమ కళాశాల ఎంపిక చేసుకున్న విద్యార్దులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి సమావేశాన్ని ప్రారంభించారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపికృష్ణ, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి రవికాంత్ కళాశాలలో విద్యార్దులకు అందుబాటులో ఉన్న వసతులు వాటికి సంబంధించి వివరాలను విద్యార్దులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు మరియు కళాశాల ఎం సిహెచ్ శ్రీనివాసరావు, విద్యార్దులు మరియు వారి తల్లిదండ్రులు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా నాయకులపై తెదేపా నాయకుల పిర్యాదు

**రొంపిచర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త :** వైఎస్సార్‌సీపీ నాయకులపై శనివారం రొంపిచర్ల, నరసరావుపేట పోలీస్‌స్టేషన్‌లలో తెలుగుదేశంపార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. రొంపిచర్ల పోలీస్‌స్టేషన్‌లో పార్టీ నాయకులు కుమ్మెత కోటిరెడ్డి, కొలికొండ కొండలు, మాజీ ఎంపిపి మొండితోక రామారావు, శ్రీనివాసరెడ్డిలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వైకాపా నాయకులపై కేసులు నమోదు చేయాలని వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి, వారి అనుచరులు సిఎం చంద్రబాబును అసభ్యపదజాలంతో ధూషిం చారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఇటు వంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలకు, అభ్యం తరకరమైన ప్రసంగాలకు స్థానం లేదన్నారు. ఇప్పటికైనా తమ తీరు మార్చుకోవాలని, ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పినా వారి తీరు మారడం లేదని విమర్శించారు.



రొంపిచర్ల పోలీస్‌స్టేషన్ వద్ద టిడిపి నాయకులు

**నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు :** నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్‌లో టిడిపి నాయకులు కొట్టా కిరణ్, నేలటూరి మురళి, మానుకొండ జాహ్నవి తదితరులు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో వైకాపా నాయకులపై ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఏకవచనంతో మాట్లాడటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని ఏకవచనంతో మాట్లాడి ధూషించడం దారుణమన్నారు. ప్రజలు ఎన్నికల్లో ఛీ కొట్టినా వారు తమ తీరు మాత్రం మార్చుకోవడం లేదన్నారు. శిలాఫలకాలను ధ్వంసం చేసే సంస్కృతి టిడిపికి లేదన్నారు. చదువుతో పాటు సంస్కారం కూడా నేర్చుకోవాలని టిడిపి నాయకులు హితవు పలికారు.

## కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పరామర్శ

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం పట్టణంలో పర్యటించారు. పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక 15వ వార్డులో వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఆనంద్‌బాబు కుమారుడు అమృతపూడి వెంకటసాయి కూర్యాన్ మృతి చెందిన సమాచారం తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళారు. వెంకటసాయి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటసాయి మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఆయన తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని ఆనంద్‌బాబు కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి వెంట స్థానిక వార్డు నాయకులు, వైకాపా కార్యకర్తలు ఉన్నారు.



## అనంతపూర్ - ప్రకాశం జిల్లా జట్ల మధ్య క్రికెట్ పోటీ

**నరసరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :** స్థానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు బాలుర అంతర్‌జిల్లాల క్రికెట్ పోటీలను శనివారం నిర్వహించారు. అనంతపూర్ - ప్రకాశం జిల్లాల జట్ల మధ్య జరిగిన పోటీలో తొలుత బ్యాటింగ్ చేసిన అనంతపూర్ జట్టు 324 పరుగులు చేసింది. భార్గవరాజు 86 పరుగులు, మనోజ్ 69 పరుగులు చేశారు. ప్రకాశం జిల్లా జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 284 పరుగులు చేసింది. కె.ఆనంద్ 135 పరుగులు చేశారు. ఎస్.అఖిల్ 48 పరుగులు చేశారు. అనంతపూర్ జట్టు సెకండ్ ఇన్నింగ్స్‌లో 65 పరుగులు చేసి మొత్తం 105 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతుంది. గ్రౌండ్ ఇన్‌చార్జి సీతాపతిరావు మ్యాచ్‌లను పర్యవేక్షించారు.

# నూతన విధానం వైపు మొగ్గుచూపుతున్న రైతులు

**సాగుకు పూర్తిస్థాయిలో సమాయత్తమైన రైతు**

**యడ్లపాడు, అగష్టు 10, ప్రభాతవార్త :** ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎప్పుడు పడితే అప్పుడు కురుస్తున్న వర్షాలకు రైతన్నలు సమస్యల సుడిగుండంలో పడి సతమతమవుతున్నారు. గత నాలుగైదు సంవత్సరాల నుండి పంటలు అన్నీ నష్టాలనే చూపుతున్నా, దానికి భిన్నంగా గత ఏడాది ఒకింత అశాజనకంగా సంవత్సరం ప్రారంబమైనదిగదా అనుకుంటే దానికి అనుగుణంగా అప్పుడప్పుడు క్రమం తప్పకుండా కురిసిన వర్షాలకు ప్రత్తి పంట ఇతర పంటలు రైతులకు అశాజనకంగా ఎదుగుదల సాగింది. కాని ఏఇతర అపరాల పంటలు పెట్టుబడులు కూడా రాకుండా నష్టాలను చూపాయి. వాటికి ఒకి ంత రైతులు నిరాశ వెలుబుచ్చినా ప్రత్తి ఉందిగా అన్ని నష్టాలను పూడుస్తుందిలే అన్న ధీమాగా ఉన్న రైతన్నలకు ఇది కూడా అవే పంటల జాబితాలోకి చేరక తప్పలేదు. గతేడాది అల్పపీడన ప్రభావం వల్ల కురిసిన భారీ వర్షాలకు వాగులు, చెరువులు, కుంటలు పొంగి పొర్లి పంటలను ము ంచెత్తాయి. ఒక్కసారిగా అకాల వర్షం ప్రభావం అశలు అన్నీ అడియాశలుగా మిగిల్చిందని, ఎక్కడి ప్రత్తి అక్కడ పొలంలో తడిచి పోవటం వల్ల అదిదేనికి పనికి రాకుండా పోయిందని, ఇప్పటి వరకు ఉన్న డబ్బులు పెట్టుబడుల రూపంలో పెట్టామని, ఇప్పుడు చేతికందిన పంట కళ్ళము ందే పాడై పోతున్నదని వారంటున్నారు. పేరుకుపోతున్న అప్పులు కొంత వరకు తీరి వడ్డున పడవచ్చులే అనుకున్న అన్నదాతకు రుతుపవనాల వచ్చిన అకాల వర్షం రైతులకు కంటిమీదకునుకు లేకుండా చేసిందన్నారు. ప్రతి రైతు సొంత భూమి ఉన్నా లేకున్నా కౌలు భూములను వేల రూపాయలు వెచ్చించి ఈ పంటలను సాగుచేయుచున్నారు. ఉన్న అప్పులు తీరితే గాని కొత్తవి ఇవ్వటం జరుగుతుందని అంటున్నార నిరైతులు తెలుపుతున్నారు. ఉన్న అప్పుల సంగతి ఏమిటి.. కోత్త రుణాల మాటేమిటి. ప్రతి ఏడాదికేడాదికి అప్పులు పెరగటం తప్ప మరేమి కనపడటం లేదని, అందుకు పొలంవేయాలాలేదా అనే సందిగ్ధంలో పడ్డామని కౌలు రైతులు అంటున్నారు.

**నూతన విధానం వైపు రైతుల దృష్టి :** ఒక ప్రక్క ప్రకృతివైపరిత్యాలు మరో ప్రక్క అప్పుల భారాన్ని తట్టుకొనే విధంగా రైతులు వీటి అధికమించే విధంగా నూతన విధానాలవైపు దృష్టి సారిసున్నారు. ఇప్పటికే మండల వివిధ గ్రామాలలో సుమారు వెయ్యి హెక్టారులలో ఇప్పటికే సాగులో ఉన్నాయని, స్థానిక వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు. పెట్టుబడులు తగ్గించుకొనే విధంగా అధికంగా ఎరువుల విక్రయాలు చేయకుండా కావాల్సినంత వరకే కొనుగోలు చేయటం వాటిని అరకలు, కూలీల భారం తగ్గించుకొనే విధంగా యంత్రాల సహాయంతో ఒక ప్రక్క ఎరువులను మొక్కలకు అందించటం మరొప్రక్క ఒక్కసారే గుంటక వంటివి రెండు ఒక్కసారే సద్వినియోగం చేసుకొనే విధంగా సాగునిర్వహించుతున్నారు. అదే అరకలు, కూలీల సహాయంతో అయితే ఎక్కువ ఖర్చు మరియు రోజుల తరబడి సమయం వెచ్చించటం జరుగుతుందని, అదే యంత్ర సహాయంతో పనులు వేగవంతమే కాకుండా కొంతలో కొంత ఖర్చు అదాఅవ్వటం సమయాపాలన తగ్గటం జరుగుతుందని, ఇంతే కాకుండా అరకలతో కాకుండా యంత్రాల సహాయంతోనే గుంటకలు, గొర్రులు వంటి వాటిని వినియోగించుకుంటున్నామని అంటున్నారు. దీని ద్వారా ఖర్చు కొంత వరకు అదా అవుతుందని తెలుపుతున్నారు.



పొలంలో ట్రాక్టర్ సహాయంతో ఎరువులు పెడుతున్న రైతులు

## ఎన్ఇసి కళాశాలలో ఘనంగా 27వ ఓరియంటేషన్ డే

నరసరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త : ఎన్ఇసి కళాశాలలో ఘనంగా 27వ ఒరియంటేషన్ డే, 7వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తితో పాటు ప్రముఖ నటులు కొండిపర్తి ప్రదీప్, మేనేజర్ కృష్ణకాంత్, ఎస్.శ్రీకాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ యస్.వెంకటేశ్వర్లు కార్యక్రమంలో పాల్గొని సందేశం ఇచ్చారు. అధునాతన సాంకేతికత విద్యావిధానంలో ఎన్ఇసి కళాశాల ముందంజలో ఉందన్నారు. ఇంజనీరింగ్ విద్యకు సంబంధించి అత్యధికంగా ప్లేస్‌మెంట్స్‌ను అందిస్తూ బంగారు భవిష్యత్తును విద్యార్థులకు యాజమాన్యం అందించడం సంతోషమని వక్తలు తెలిపారు. 2024కు సంబంధించి కళాశాల నుండి ఇంజనీరింగ్, ఎంబిఏ, ఎంసిఏ, ఎంటెక్ విభాగాలలో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## 13న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారి తిరుణాళ్ళ

**యడ్లపాడు, అగష్టు 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 32వ తిరుణాల సందర్భంగా సోమవారం నుండి అంకురార్పణ కార్యక్రమాలు ప్రారంభించటం జరిగిందని అలయ అర్చకులు పరాంకుశం హనుమాచార్యులు తెలిపారు. 12వ తేది సాయంత్రం 7.30గంటల నుండి అంకురార్పణ, విష్వక్సేన పూజ, అరాధన, పుణ్యా హవచనం, అఖండ స్థాపన, దీక్షమత్స్యగ్రహణము వంటి కార్య క్రమాలను నిర్వహిం చటం జరిగిందన్నారు.



## స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

**సత్తెనపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :** స్కూల్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. గుంటూరు నగర మాజీ మేయర్, నియోజకవర్గ యువ నాయకులు కన్నా నాగరాజు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని 17వ వార్డులో ఈ కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వారు తెలియజేశారు.



## కిమ్స్‌వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**బాపట్ల,ఆగస్టు10,ప్రభాతవార్త:** రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి ఒంగోలు కిమ్స్ హాస్పటల్ సిద్ధంగా ఉన్నట్లు డాక్టర్ అశోక్ యాదవ్ తెలిపారు.పట్టణంలోని ఎన్జీవోహోమ్‌లో కిమ్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో మాజీ సైనికులకు వారి కుటుంబ సభ్యులకు శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.వైద్య రంగంలో ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కిమ్స్ హాస్పటల్‌లో ఈహెచ్ఎస్ కార్డుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.ఈ శిబిరంలో కంటికి, గుండె,ఎముకలకు సంబంధించిన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించటం జరిగిందన్నారు.అతి త్వరలో కిమ్స్ వైద్యశాలలో క్యాన్సర్ కు సంబంధించిన సేవలు కూడ ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ రామాంజనేయులు, డా వెంకటరెడ్డి,అశోక్ కుమార్‌లు తమ వైద్యసేవలను రోగులకు అందించారు.వైద్య శిబిరంలో 250మందికి పైగ రోగులకు వైద్యసేవలు అందించారు.వారిలో 90మందికి ఒంగోలు కిమ్స్ హాస్పటల్‌లో ప్రత్యేక వైద్యం తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పటల్ మేనేజర్ అమర్‌నాథ్, మార్కెట్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ, కిమ్స్ హాస్పటల్ వైద్యులు, బాపట్ల జిల్లా మాజీ సైనికుల ఛైర్మన్ రెడ్డి శ్రీనివాసవర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న కిమ్స్‌వైద్యులు

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో యుటిఎఫ్ ముందంజ

**కర్లపాలెం,ఆగస్టు10,ప్రభాతవార్త:** ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో యుటిఎఫ్ ముందంజలో ఉంటుందని విశ్రాంత ఉపాధ్యాయులు వి.శేషవర్యరావు అన్నారు. కర్లపాలెం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం కర్లపాలెం యుటిఎఫ్ అధ్యక్షులు బి.వి శ్రీనివాస్ అధ్యక్షత వహించగ శేష వర్యరావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగంను బలోపేతం చేయాలన్నారు. అనంతరం యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రతినిధులు సి.హెచ్ ప్రభాకర్,పోలీసునాయుడు,సి.హెచ్ అజేయ్ కుమార్,పి.బాబ్జీ,జె డెవిడ్,కె విమలమ్మ,ఎ శ్రీనివాస రెడ్డి,బి ఎసుదాసు,కె సతీష్ పాల్గొన్నారు.



## ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందజేత

**నరసరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :** బొల్లు రాజేశ్వరి – కృష్ణారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. వివరాలను ట్రస్ట్ ఛైర్మన్ బొల్లు వెంకట కృష్ణారావు, సభ్యులు బొల్లు వెంకటేశ్వర్లు, బొల్లు నరసింహారావు, మద్దిపాటి రామకృష్ణ, జాష్టి గోపాలకృష్ణ, డాక్టర్ బొల్లు సాయిరాం, బొల్లు రాకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెదనందిపాడుకు చెందిన నూనె రేవతి, యశస్విని జూనియర్ ఇంటర్‌లో రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంక్‌ను సాధించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ కళాశాలలో ప్రస్తుతం రేవతి సెకండ్ఇయర్ చదువుతున్నారు. ఆమె విద్య అవసరాల కోసం రూ.20 వేలను ట్రస్ట్ అందజేసింది.



## ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయండి : కొమ్మాలపాటి

నరసరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త : ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని, ఆగస్టు 15వతేదీన 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి అన్నారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు హర్‌ఘర్ తిరంగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పల్నాడు జిల్లాలో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని ఈ సందర్భంగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపునిచ్చారు.

## రాజ్యాంగ పరంగా దళితుల హక్కులపై అవగాహన సదస్సు

**గుంటూరు విద్య,ఆగస్టు 10,ప్రభాతవార్త :** దళితులకు ఎందుకు ప్రాథమిక హక్కులు నిరాకరించబడ్డాయి.ముఖ్యంగా దళిత క్రైస్తవులకు అనే అంశంపై రాజ్యాంగపరంగా సివిల్ రైట్స్ సబ్జెక్టుపై ఏసీ కళాశాల సెమినార్ హాల్లో సదస్సు జరిగింది.సివిల్ రైట్స్ ఇన్షియేటివ్ ఇంటర్నేషనల్ సెక్యులర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు పెద్దఎత్తున మేధావులు,అధ్యాపకులు, విద్యావంతులు, దళిత క్రైస్తవ నేతలు,పెద్దలు విచ్చేశారు.విశ్రాంత ఐపిఎస్ అధికారి డాక్టర్ కె.బాబురావు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముఖ్యవక్తగా పులిగుజ్జు సురేష్ సదస్సులో పాల్గొని



దళితులకు,దళిత క్రైస్తవులకు సంబంధించిన పలు అంశాలను వివరించారు.మరో విశ్రాంత ఐపిఎస్ అధికారి శిఖామణి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి రాజ్యాంగపరమైన దళిత హక్కుల గురించి మాట్లాడారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 121,25లతోపాటు ప్రాథమిక హక్కులకు సంబంధించి ఆర్టికల్ 12 నుంచి 30వరకు ఉన్న హక్కుల వివరాలను పూర్తిస్థాయిలో అవగాహన పరిచారు.మనువాద సిద్ధాంతాల నుంచి దళితులను బయటపడాలంటే ఆత్మగౌరవ పోరాటాలు తప్పవని వక్తలు పిలుపునిచ్చారు.మరింత మంది అంబేడ్కర్ వాదులు ముందుకొచ్చి అంబేడ్కర్ ఆలోచన విధానాలకు మరింత బలాన్ని మద్దతును అందించాల్సిన అవసరం ఉందన్నారు.వివక్షతలను ఎదుర్కోవాలంటే ఐకమత్యంతో ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.సంఘ పరిధిలోని ప్రతి ఒక్కరిలో అవగాహన తీసుకురావాల్సిన బాధ్యత సంఘ కాపరులపై ఉందని విశ్రాంత ఐపిఎస్ అధికారులు సూచించారు.

## తెదేపా రాష్ట్ర రైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహానికి హజరైన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఆగస్టు10,ప్రభాతవార్త: టిడిపి రాష్ట్ర రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహం దర్శి నియోజకవర్గంలోని పిటిఎస్ కన్వెన్షన్ సెంటర్ నందు శనివారంఘనంగా జరిగింది. ఈ వివాహనికి మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



## పుస్తకం విజ్ఞానాన్ని పెంచే వారధి

**గుంటూరు కల్చరల్,ఆగస్టు 10,ప్రభాతవార్త :** పుస్తకం విజ్ఞానాన్ని పెంచే వారధి అని మనలోని ఆలోచనలను మదించాలన్నా, పదును పెట్టాలన్న కొత్త స్ఫూర్తిని నింపాలన్న రచనలే హేతువులని, అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పుస్తకప్రియుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పుస్తకప్రియులు అభిప్రాయ పడ్డారు.సంస్థ కార్యాలయంలో పుస్తకప్రియుల దినోత్సవం సందర్భంగా పుస్తకాల ప్రాధాన్యతపై చర్చ జరిగింది. కార్యక్రమంలో పుస్తక ప్రియులు,సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ ఒక వ్యక్తిని శక్తిగా మార్చేందుకు సాధనం,ఆయుధం పుస్తకమే అన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినప్పటికీ పుస్తకం ప్రాధాన్యత తగ్గలేద న్నారు.అవగాహన సంస్థ విద్యార్థుల్లో పుస్తక పఠనం పెంచటానికి స్కూల్స్, కాలేజీల్లో కార్యక్రమాలు నిర్వహిస్తు ఒదన్నారు.అవగాహన సంస్థ కార్యాలయం లో సీనియర్ సిటిజన్స్ లైబ్రరీ పుస్తకప్రేమికుడు ఆర్.వేంకటేశ్వర్లు ప్రారంభించారు.ఇకనుండి అవగాహన సంస్థ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ ఉచిత లైబ్రరీ సదుపాయం కల్పించ బడిందని అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్,సింగరయ్య ,తదితరులు ప్రసంగించారు.

# సిఎం చంద్రబాబు సారధ్యంలో గిరిజన ప్రజలకు న్యాయం జరుగుతుంది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఆగస్టు10,ప్రభాతవార్త:** ఎన్డీఏ కూటమి సారధ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో గిరిజన ప్రజలకు మేలు జరుగుతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్‌లో ఏపి గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన హక్కులు, వైద్య, ఉపాధి రంగాలలో న్యాయం జరిగే విధంగా చంద్రబాబు నాయుడు కృషి చేస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల్లో ప్రపంచ ఆదివాసీల దినోత్సవం ఘనంగా నిర్వహించారని తెలిపారు. పల్నాడు జిల్లాలో [illegible] గిరిజన ప్రజలు ఉండే ప్రాంతం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు రిజర్వేషన్ కాబోతుందని ప్రత్తిపాటి తెలిపారు. గత ప్రభుత్వం రద్దుచేసిన పథకాలను పునరుద్దరించి గిరిజన ప్రజలకు న్యాయంచేసేందుకు ఎన్డీఏ కూటమి సిద్దమవుతుందన్నారు. ప్రభుత్వం తరుపునుంచి ఏ సహాయం చేయడానికి అయినా నేను సిద్దంగా ఉన్నానని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సంఘం ఆధ్వర్యంలో తెలిపిన న్యాయమైన డిమాండ్లను పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తాన హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపి గిరిజన సంఘల ఐక్యవేదిక అధ్యక్షుడు బి శ్రీనునాయక్,


ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

ప్రధాన కార్యదర్శి కుంభ నాగేశ్వరరావు, ఎపి మహిళా సమాఖ్య పల్నాడుజిల్లా కార్యవర్గ సభ్యురాలు చెరుకుపల్లి నిర్మల, మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, కొండ్ర ముట్ల నాగేశ్వరరావు, షేక్ సుభాని, తుర్లపాటి వెంకట నగేష్, సలికినీడి నాగ రాజు, చుండూరి ఆనంద్, వెంకట బుల్లోడు, బి వెంకట్ నాయక్, ఆర్ శ్రావణ్ నాయక్, ఆర్ మధునాయక్, ఆర్ వెంకీనాయక్, బి తరుణ్‌నాయక్ టిడిపి నాయకు లు కందుల రమణ, పలు స్వచ్ఛంద సంస్థల నాయకులు, విద్యార్ధులు, యువత ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

## వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య విద్యా సేవలు ప్రశంసనీయం

### - ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి, ఆగస్టు 10 (ప్రభాతవార్త :** సమాజం పట్ల బాధ్యతగా సంఘీయ విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చే క్రమంలో వేదిక్ బ్రాహ్మణ సమాఖ్య చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక నాజరుపేటలోని విద్యాశంకర భారతి నరసింహ సధనంలో వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో బ్రాహ్మణ విద్యార్ధులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సమాఖ్య అధ్యక్షుడు అమ్మణ్ణి సుబ్రమణ్యం అధ్యక్షత వహించిన సభలో ముఖ్య అతిధిగా



పాల్గొన్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జగన్ పాలనకు ప్రజలు బుద్ది చెప్పాలని సంకల్పించుకోగా బ్రాహ్మణులు ఆశీర్వదించడంతో ఆ సంకల్పానికి బలం చేకూరి కూటమి ప్రభుత్వం ఏర్పడింద న్నారు. సమాజంలో ఎంతో గౌరవంగా జీవనం సాగించే బ్రాహ్మణ కుటుంబాల్లో కూడా ఆర్ధికలేమి కొన్ని కుటుంబాల్లో ఉందని, వారిని ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని కూటమి ప్రభుత్వం ద్వారా బ్రాహ్మణ కార్పొరేషన్ త్వరలో ప్రారంభించి అన్ని విధాలుగా బ్రాహ్మణులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. వేదిక్ బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో వేద పాఠశాలను ఏర్పాటు చేసేందుకు నరసింహ సధనాన్ని నిర్మించుకోవడం తద్వారా ఆర్థిక కార్యక్రమాలను ప్రోత్సహించడం సమాజానికి మెరుగైన సేవ చేయాలన్న ఆలోచనతో ముందుకు వెళుతున్న వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య కార్యవర్గం అభినందనీయు లన్నారు. నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమంలో బాగస్వామ్యం వహించిన ఏలూరి బ్యాంక్ మేనేజర్ ఎం.వి.ఆర్.శేషకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యా అవసరాలు తీర్చడంలో తనకు అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. సమాఖ్య ప్రధాన కార్యదర్శి తాడేపల్లి సూర్య నారాయణ మూర్తి మాట్లాడుతూ నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకుంటున్న నరసింహ సధనం భవన నిర్మాణంకు ఎంతో మంది సహకరిస్తున్నారని వారందరికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో వేద పాఠశాలతో పాటుగా ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు భవనం ఉపయోగపడే విధంగా సమాఖ్య ప్రణాళికను సిద్ధం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా 300మంది విద్యార్థులకు వారి విద్యను అభ్యశించే తరగతులకు అనుగుణంగా నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరి బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ కామరాజు రవిమోహన్, భాగవతుల కామేశ్వర రావు, పుల్లే సూర్య ప్రకాశరావు, రాజేంద్ర ప్రసాద్, పి. దక్షిణామూర్తి, కె.వి.సుబ్రమణ్యం, సత్య నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ ఎస్ఐ

**చిలకలూరిపేట,ఆగష్టు10,ప్రభాతవార్త:** చిలకలూరిపేట రూరల్ ఎస్ఐగా నూతనంగా



నియమితులైన జి అనీల్‌కుమార్ మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును శుక్రవారం ప్రత్తిపాటి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## నాదెండ్ల ఎస్ఐగా జి పుల్లారావు నియామకం

**నాదెండ్ల, ఆగష్టు10, ప్రభాతవార్త:** పట్టణంలో ఆర్బన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న జి పుల్లా రావు నాదెండ్ల ఎస్ఐగా బదిలి అయ్యారు. శనివారం ఈ మేరకు ఆయన నాదెండ్ల పోలీస్ స్టేషన్‌లో భాద్యతల స్వీకరించారు.



## శిలాఫలకాలు ధ్వంసం చేస్తే చరిత్ర మాసిపోదు

### - వైసిపి శ్రేణుల నిరసన క్యాండిల్ ర్యాలీ

**తెనాలి, ఆగస్టు 10 (ప్రభాతవార్త :** శిలాఫలకాలను ధ్వంసం చేసినంత మాత్రాన చరిత్ర మాసిపోదని విజయవాడ అంబేద్కర్ పార్కులో చోటు చేసుకున్న విధ్వంసం అత్యంత దారుణమని వైసిపి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక చినరావూరు అంబేద్కర్ విగ్రహం సెంటర్ నుండి వైసిపి శ్రేణులు నిరసన క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజలు అధికారం ఇచ్చినప్పుడు పాలకులు ప్రజలకు మేలు చేసే అంశాలకే ప్రాధాన్యత ఇవ్వాలని గత పాలకులు చేసిన మంచి పనులకు సంబంధించిన శిలాఫలకాలు ధ్వంసం చేసినంత మాత్రాన చరిత్ర మాసిపోదని అన్నారు.



విజయవాడ అంబేద్కర్ పార్కులో విధ్వంసానికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత, 12వ వార్డు కౌన్సిలర్ యశోధ, కుర్రా శ్రీనివాసరావు, అక్కిదాసు కిరణ్‌కుమార్, పిల్లి వీరయ్య, ఉన్నవ సాల్మన్, గుమ్మడి రవిరాజు, టెక్స్ బాల, బండ్లమూడి నాని, పిల్లి ప్రేమ్‌రాజ్, చిక్కాల బెన్నీ, బేతాళ కిషోర్, చిక్కా ఆనంద్, 12,13వార్డుల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్థుల స్కాలర్‌షిప్ దరఖాస్తుల స్వీకరణ

**తెనాలి, ఆగస్టు 10 (ప్రభాతవార్త :** వైశ్య విద్యానిధి ఆధ్వర్యంలో ఇంటర్‌లో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థినులకు అందించే స్కాలర్‌షిప్‌లు కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెనాలి వైశ్య విద్యానిధి కార్యదర్శి పెండ్యాల వెంకట్రావు పేర్కొన్నారు. శనివారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో స్కాలర్‌షిప్ పొందే అర్హత వివరాలను ప్రకటించారు. 2023-24విద్యా సంవత్సరంలో ఇంటర్ మీడియట్‌లో 951 మార్కులు సాధించిన ఆర్యవైశ్య సంఘీయ విద్యార్థినులకు రూ.10వేలు వంతున స్కాలర్‌షిఫ్‌లు ఇవ్వడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఈనెల 31లోగా తమ కార్యాలయానికి పంపించాల్సి ఉంటుందని తెలిపారు. మెరిట్ విద్యార్థినులు ఆధార్‌కార్డు, మార్కుల లిస్టు, సర్టిఫికెట్స్ జిరాక్సు కాఫీలను జత చేయాలన్నారు. అదే విధంగా వైశ్య విద్యానిధి హాస్టల్ ద్వారా సంఘీయ పేద విద్యార్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు అవసరం ఉన్న వారు ఈ అవకాశాన్ని కూడా ఉపయోగించుకోవాలన్నారు. వైశ్య విద్యానిధి అధ్యక్షులు సుగ్గల వెంకట అప్పయ్య, కోశాధికారి పెండ్యాల సుబ్బారావు, సహాయ కార్యదర్శి తాతా శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు చుండూరు నాగమల్లిఖార్జునరావు, వెల్లంపల్లి సత్యనారాయణమూర్తి, నిడమానూరి వెంకట రత్నం, గుర్రం భాస్కర వెంకట సుధీర్, గోనుగుంట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# జనసేన నాయకులకు ఘన సత్కారం

**చిలకలూరిపేట,ఆగష్టు10,ప్రభాతవార్త:** జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్‌ను, యువనాయకుడు మండలనేని చరణ్‌తేజలను శనివారం గుంటూరు నాగార్జున ఫంక్షన్ హాల్‌నందు జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్‌లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నాలుగో విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో 1000కి పైగా సభ్యత్వాలు తోట రాజా రమేష్, మండలనేని చరణ్‌తేజాలు చేయించారని తెలిపారు. రాజారమేష్ మాట్లాడుతూ పార్టీ పిలుపుమేరకు ప్రతి కార్యక్రమాన్ని నియోజకవర్గంలో


జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్‌ను, యువనాయకుడు మండలనేని చరణ్‌తేజలను సత్కరిస్తున్న జనసేనపార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు

విజయవంతంగా నిర్వహించడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్క నాయకుడికి, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ మునీర్‌హసన్, మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్‌భాషా, సూర్య, అయ్యప్ప, తేజ పాల్గొన్నారు.

## పెదరెడ్డిపాలెంలో వరి విత్తనాల పంపిణీ

**నరసరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :** మండలంలోని పెదరెడ్డిపాలెం గ్రామంలో రాయితీపై వరి విత్తనాలను శనివారం పంపిణీ చేశారు. ఏడిఏ మస్తానమ్మ, మండల వ్యవసాయ అధికారి నరేంద్ర బాబు, పి.పవన్‌కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు స్వల్పకాలిక వరి రకాలైన ఎన్ఎల్ఆర్, 34449, కెఎన్ఎం, 1638 రకాలను పంపిణీ చేశారు. కేజీ విత్తనానికి రూ.5లు సబ్సిడీ ఇస్తున్నట్లు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి మురళి తెలిపారు. కౌలు రైతులు వ్యవసాయశాఖ ద్వారా సిసిఆర్‌సి కార్డులు తీసుకోవాలన్నారు.

## మంచి సినిమాలను ప్రోత్సహించడమే ఎస్ఎఫ్ఎస్ఐ ఉద్దేశ్యం

**తెనాలి, ఆగస్టు 10 (ప్రభాతవార్త :** మంచి సినిమాలను ప్రోత్సహించడమే ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీ ముఖ్య ఉద్దేశ్యమని సదరన్ రీజియన్ సెక్రటరీ ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రకాష్‌రెడ్డి తెనాలి వచ్చిన సందర్భంగా స్థానిక తెనాలి ఫిలిం సొసైటీ కార్యాలయంలో ఆయనకు ఆత్మీయ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే సంవత్సర కాలంలో నిర్వహించే కార్యక్రమాలను సమీక్షించేందుకు తెనాలి రావడం జరిగిందన్నారు. దేశ, విదేశాల మంచి సినిమాలను ఎంపిక చేసుకుని దేశవ్యాప్తంగా ఫిలిమ్ ఫెస్టివల్స్‌లో వాటిని ప్రదర్శించడం, ప్రముఖ సినిమా ప్రముఖులను రప్పించి వారితో సాధారణ ప్రేక్షకులు, బాలబాలికలతో చర్చలు జరిపించడం సంస్థ ప్రధాన ఉద్దేశ్యంగా తెలిపారు. పెద్ద పెద్ద నగరాలే కాకుండా చిన్న పట్టణాల్లో కూడా ఫిలిమ్ క్లబ్స్ ఏర్పాటును ప్రోత్సహించి ఆరోగ్యకరమైన సినిమాను సమాజానికి మంచి సందేశాన్ని అందించే సినిమాలను నిర్మాతలు అందించేలా కార్యాచరణ రూపొందించుకోవడం వంటి అంశాలను ఆధారంగా చేసుకుని ఫిలిమ్ సొసైటీస్ ఆఫ్ ఇండియా పని చేస్తుందని ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఈనెల 31, సెప్టెంబర్ 1 తేదిలలో పూణెలో జరిగే జాతీయ స్థాయి ఫిలిమ్ సొసైటీ సమావేశాల్లో స్థానికంగా పని చేస్తున్న ఫిలిమ్ సొసైటీలను కలసి వారు రూపొందించే ప్రణాళికా కార్యక్రమాలను జాతీయ సమావేశంలో ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ కార్యవర్గం రావిపాటి వీరనారాయణరావు, బొల్లిముంత కృష్ణలు ప్రకాష్‌రెడ్డిని ఆత్మీయంగా సత్కరించారు.

## ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వారోత్సవాలు

**సత్తెనపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వారోత్సవాలను శనివారం నాల్గవ రోజు నిర్వహించారు. పట్టణంలోని దేవాలయాలు, మసీదులు, చర్చిలలో పూజలు,



సర్వమత ప్రార్థనలు చేశారు. నాయకులు ఎల్లినేడి రామస్వామి, సయ్యద్ పెద్ద కరిముల్లా, సయ్యద్ మాబు, రాంబో బుడే, షేక్.మస్తాన్, దూద్‌కే, తోట అంబిక, సౌజన్య, మోహన్‌బాబు, సయ్యద్ గౌస్, మణికంఠ, కొండలు, నూరుల్లా పాల్గొన్నారు.

## నేడు ధ్వజస్తంభ ప్రతిష్ఠ

**వెల్దుర్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మండాది గ్రామంలో అభయాంజనేయస్వామి ప్రతిష్ఠ కార్యక్రమం జరుగుతున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని, అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

## ఎంపీడీఓ నరసింహంకు ఘనంగా వీడ్కోలు

**వెల్దుర్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంలో శనివారం బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓ నరసింహంకు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా ఉండాలన్నారు. విధులను సక్రమంగా నిర్వర్తిస్తే తమ ఉద్యోగ విరమణ దాకా ఎటువంటి ఆటంకాలు ఉండవని, ప్రజలకు తలలో నాలుకలా ఉద్యోగులు పనిచేస్తే చిరకాలం వారి మనసులో నిలిచిపోతారని అన్నారు. మండలంలో కొద్దిరోజులే పనిచేసినా మీ సహచర్యం నాకు చాలా బాగుందన్నారు. ఏఓ ప్రసాదరావు మాట్లాడు తూ ఎంపీడీఓ తమకు చెప్పిన మంచిని తూచ తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ఈఓపీఆర్డీ మకట్‌లాల్ మాట్లాడుతూ మీ సూచనలను పాటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ నుంచి పూర్ణచంద్రరావు, ఎన్ఆర్ఈజీఎస్ రేఖ జ్యోతి, పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏఎంరెడ్డి కళాశాల అధ్యాపకునికి పిహెచ్‌డి

**నరసరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :** స్థానిక ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అధ్యాపకులు ఆర్.సింహాచలం పిహెచ్‌డిని సాధించారు. విట్ ఏపి యూనివర్శిటీ నుండి పిహెచ్‌డి పట్టా సాధించినట్లు శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.మల్లికార్జున తెలిపారు. ఇంటిగ్రేటెడ్ అప్రోచర్స్ ఫర్ పవర్ సిస్టమ్ ఎన్‌సెన్‌మెంట్ అనే అంశంపై పరిశోధనా గ్రంథాన్ని సమర్పించి డాక్టరేట్‌ను సింహాచలం సాధించారు. పిహెచ్‌డి డాక్టర్ పట్టా సాధించిన సింహాచలాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.మల్లికార్జున, డాక్టర్ జె.కృష్ణారెడ్డి, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అట్లూరి శాంతి – శ్రీనివాసరెడ్డిలు అభినందించారు. అధ్యాపకులు పిహెచ్‌డి పట్టా సాధించేందుకు కళాశాల నుండి తగిన ప్రోత్సాహం అందిస్తామని సెక్రటరీ అట్లూరి శాంతి – శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

# ఒప్పిచర్లలో విజృంభించిన అతిసార

### నిర్లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స

కారంపూడి, ఆగస్టు 10 ప్రభాతవార్త: ఇటీవల కురిసిన వర్షాలతో తాగునీరు కలుషితమై ఒప్పిచర్ల గ్రామంలో అతిసార విజృంభించింది. గత వారం రోజుల నుంచి గ్రామంలోని పలు వీధుల్లో అతిసార బారిన పడిన రోగులు స్థానిక ఆర్ఎంపీ వైద్యుల వద్ద వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. గ్రామంలో అధ్వానంగా పారిశుద్ధ్యం ఉండటం, దోమలు విలతాండవం చేస్తుండటం, మురుగు కాలువల్లో నీరు నిల్వ చేరడం వల్ల, బోర్లలో కొత్తనీరు రాకతో ప్రజలు అతిసార బారిన పడ్డారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటివరకు ఎలాంటి వైద్యశిబిరాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రజలు ఆర్ఎంపీ వైద్యుల వద్ద వైద్యపరీక్షలు చేయించుకుంటున్నారు. ఉన్నప్పటికీ ఏఎన్ఎంలు అందుబాటులో లేనట్లు ప్రభుత్వ వైద్యశాలలో సరైన వైద్య సదుపాయాలు లేకపోవడంతో ఇప్పటికే అయిదుగురు రోగులను నరసరావుపేటలోని ఏరియా వైద్యశాలకు తరలించారు. అధికార యంత్రాంగం తక్షణమే గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి వైద్యసేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.



**గ్రామంలో అందుబాటులో లేని ఏఎన్ఎంలు :** వారం రోజుల నుంచి ఒప్పిచర్ల గ్రామంలో అతిసార వ్యాధి తెలుస్తోంది. గ్రామానికి ఇద్దరు ఏఎన్ఎంలను కేటాయించినా ఒకరు గ్రామంలో ఉండటం, మరొకరు కారంపూడిలో నివాసం ఉండటంతో అతిసార బారిన పడిన రోగులకు సరైన వైద్యసేవలు అందించడం లేదని తెలుస్తోంది.

## సీఐ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా, జనసేన నేతలు

**కారంపూడి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఇటీవల సీఐలను బదిలీ చేయడంతో కారంపూడి బదిలీపై వచ్చిన వచ్చిన సీఐ శ్రీనివాసరావును తెలుగుదేశం, జనసేన పార్టీ నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు ఇచ్చి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంగులూరి అంజయ్య, గోరంట్ల నాగేశ్వరరావు, తుపాకుల చినరత్తయ్య, బొల్నేడి హరికృష్ణ, నియోజకవర్గ జనసేన కన్వీనరు బూసా రామాంజనేయులు, కేసానుపల్లి కృష్ణబాబు తదితరులు ఉన్నారు.



## నేడు జూలకంటి కారంపూడి రాక

**కారంపూడి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదివారం కారంపూడిలోని పలు దేవాలయాల్లో పూజలు చేయనున్నట్లు తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ శనివారం తెలిపారు. పేటసన్నెగండ్ల గ్రామంలోని సింగరుట్ల నరసింహస్వామి కల్యాణ మహోత్సవం, ఒప్పిచర్ల గ్రామంలోని పోలేరమ్మ తల్లి కొలుపుల కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

## సూపర్‌స్టార్ మహేష్‌బాబు 48వ జన్మదినోత్సవ వేడుకలు

**సత్తెనపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :** సూపర్‌స్టార్ మహేష్‌బాబు 48వ జన్మదినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. న్యాయవాది ఎం.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేశారు. మిఠాయిలను పంచిపెట్టారు. మహేష్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో అభిమాన సంఘం నాయకులు చందలూరి రంగా, సహారా మీరా, వల్లెపు చెన్నకేశవ, సైదా, కూరపాటి శ్రీను, సుధాకర్, శాంతయ్య, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, బాజీ, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# భారీ బడ్జెట్ యాక్షన్ మూవీ 'ఎన్టీఆర్ నీల్'



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్రేజీ ప్రాజెక్ట్స్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ఈ స్టార్ హీరో ఇప్పుడు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో భారీ పాన్ ఇండియా మూవీని చేస్తున్నారు. కెజియఫ్, సలార్ చిత్రాల తర్వాత నీల్ డైరెక్షన్‌లో తెరకెక్కుతోన్న ఈ మూవీకి ఎన్టీఆర్ నీల్ అనే వర్కింగ్ టైటిల్‌ను పెట్టారు. ఎప్పుడో అధికారికంగా ఈచిత్రం ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని ఫ్యాన్స్ సహా ప్రేక్షకులు ఎదురుచూడసాగారు. అందరి ఆశలు నిజం చేస్తూ ఈ చిత్రాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌లో ఈ మూవీ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ అతని కుటుంబసభ్యులతో పాటు డైరెక్టర్ ప్రశాంత్ నీల్ పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. అభిమానులకు ఆనందాన్నిచ్చేలా 'ఎన్టీఆర్ నీల్' ప్రాజెక్ట్‌ను జనవరి 9,2026లో విడుదలచేస్తున్నట్లు మేకర్స్ అధికారికంగాప్రకటించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్‌కానుంది. బ్లాక్ బస్టర్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్స్ మెప్పించిన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పుడు ఎన్టీఆర్ వంటి మ్యాన్‌ఆఫ్ మాసెస్ రేంజ్లో ప్రాజెక్ట్ చేస్తారనటంలో సందేహం లేదు. ఈ విషయం ఫ్యాన్స్‌లో మరింత ఆసక్తి పెంపొందిస్తోంది. ఇండియన్ సినీ హిస్టరీ ఈ మూవీ సరికొత్త రికార్డును క్రియేట్ చేస్తుందని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రతిష్టాత్మకమైన నిర్మాణసంస్థలు మైత్రీ మూవీమేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్ బ్యానర్స్‌పై ఈసినిమా రూపొందనుంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో మూవీ అంటే అభిమానుల్లో, ప్రేక్షకుల్లో ఎలాంటి అంచనాలుంటాయో, ఆ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా ఎన్టీఆర్‌నీల్ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించి, కెజియఫ్ తరహా ఓ సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ అందించనున్నారు మేకర్స్. మైత్రీ మూవీ మేకర్స్. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై నందమూరి కళ్యాణ్‌రామ్. నవీన్ ఎర్నేని, రవిశంకర్ ఎలమంచి, హరికృష్ణ కొసరాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భువన్‌గౌడ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈచిత్రానికి రవి బస్రైర్ సంగీతాన్ని అందిస్తున్నారు. చలపతి ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్న ఈ భారీ చిత్రం కోసం స్టార్ యాక్టర్స్, నటీనటులు సిద్ధమవుతున్నారు.

# సినీ రంగంలోకి ఎన్‌టిఆర్ ముని మనుమడు

ఈ సినిమాకి సాహిత్య చిచ్చర పిడుగు చంద్ర బోస్ అద్భుతమైన లిరిక్స్ అందిస్తున్నారు. సాయిమాధవ్ బుర్రా మాటలు రాయడం ఆనందంగా వుంది. తెలుగమ్మాయి అందాలరాశి వీణారావ్‌ని హీరోయిన్‌గా పరిచయం చేస్తున్నాం. ప్రెస్ మీట్‌లో డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి. తెలుగు చిత్రసీమలో విశిష్టమైన నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ, లెజెండరీ శ్రీ ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత శ్రీజానకిరామ్ తనయుడు యంగ్ చాప్‌నందమూరి తారకరామారావు ఫిలిమ్స్‌లోకి గ్రాండ్ ఇస్తున్నారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌ని 'న్యూ టాలెంట్ రోల్స్' బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ సభకు నమస్కారం. ఈ రోజు చాలా ఆనందంగావుంది. మా మొదటి ఈ వెంట్ నందమూరి బాలకృష్ణ పుట్టినరోజున జరుపుకున్నాం. కార్యక్రమం సూపర్‌స్టార్ మహేష్‌బాబు బర్త్‌డే సందర్భంగా జరుపుకోవడం చాలా ఆనందంగా వుంది. ఈ వేడుకకు చాలా మెరుపులు వున్నాయి. ఈ కథను నేను రాసుకున్నాను. దీనికి అర్థవంతమైన మాటలు రాయడానికి సమర్థవంతమైన మాటల రచయిత కావాలి. కంచె సినిమా చూసినప్పుడు సాయిమాధవ్ బుర్రా పనిచేయాలని అనుకున్నాను. ఆయన అన్ని సినిమాలకు న్యాయం చేశారు. ప్రతి సినిమాకి గొప్పగా ఎదిగారు. ఇప్పుడు ఈ సినిమాతో ఆయన పనిచేయడం చాలా ఆనందంగా వుంది. ఈ సినిమాకి కీరవాణి లాంటి యుగపురుషుడు లాంటి వారు, ఒకసంగీత దర్శకుడి ఎంత ప్రావీణ్యం ఉండాలో అంత ప్రావీణ్యం ఉన్న సంగీత దర్శకులు ఆయన నామొదటి సినిమాకు పని చేయడం నా అదృష్టం. సాహిత్య చిచ్చర పిడుగు చంద్రబోస్‌గారికి సాహిత్యాన్ని అందిస్తున్నాము. ఈ సినిమాకి తెలుగమ్మాయి తారసపడింది. గొప్ప రూపసౌందర్యం వుంది. ఆమె వీణారావు. మంచి కూచిపూడీ డ్యాన్సర్. ఈ మూవీలో అతిరథ మహరథులు ఇంకెందరో ఉన్నారు. అలాగే కొత్త టాలెంట్‌ని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. డైలాగ్ రైటర్ సాయిమాధవ్ బుర్రా మాట్లాడుతూ, న్యూ టాలెంట్ రోర్స్ బ్యానర్‌లో వైవి చౌదరి కీరవాణి, చంద్రబోస్ లాంటి వారితో పనిచేసే అవకాశం ఇచ్చిన నిర్మాత యలమంచి గీతకి ధన్యవాదాలు.కథ విన్నాను. చాలా మంచి కథ. మంచిడైలాగ్స్ రాసే అవకాశం ఉన్న కథ. ప్రాణం పెట్టి ఈ సినిమాకి పనిచేస్తానని అన్నారు. నటీనటులు: నందమూరి తారక రామారావు, వీణారావ్. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే అండ్ దర్శకత్వం: వైవిఎస్‌చౌదరి, బ్యానర్: న్యూటాలెంట్ రోర్స్, నిర్మాత: యలమంచి గీత, సంగీతం: ఎంఎం కీరవాణి, సాహిత్యం: చంద్రబోస్, డైలాగ్స్: సాయి మాధవ్‌బుర్రీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రమేష్ అత్తిలి.



# 'ది డీల్' పోస్టర్ రిలీజ్

డిజిక్విస్ట్, సిటిడెల్ క్రియేషన్స్ బ్యానర్లో .. డాక్టర్ అనితారావు సమర్పణలో రూపొందిన పద్మా రమాకాంతరావు, కొల్వి రామకృష్ణ నిర్మాతలుగా వ్యహరించిన 'ది డీల్' సినిమాను హైదరాబాద్‌లోని ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ హాల్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ కేవి రమణాచారి సినిమా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నటన, దర్శకత్వంపై మంచి అవగాహన ఉన్న హనుకోట్ల ది డీల్ సినిమాతో ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈ సినిమా మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. తెలుగు సినీరంగంలో అడుగుపెడుతున్న దర్శకుడు హనుకోట్లకు అభినందనలు తెలిపారు. సినిమా కథానాయుడు, దర్శకుడు హనుకోట్ల మాట్లాడుతూ, రంగస్థలం నుండి సినిమావైపు అడుగులు వేస్తున్నాను ప్రేక్షకులు ఆశీర్వదించాలని కోరారు. ఒక డిఫరంట్ స్టోరీతో మీ ముందుకు వస్తున్నానన్నారు. డిజికెస్ట్ ఇండియాలిమిటెడ్ ఎమ్‌డి కె. బాసిరెడ్డి మాట్లాడుతూ, డీల్ సినిమా చూశాను చాలా బాగా వచ్చిందని తెలిపారు. పెద్ద స్టార్స్‌లేని సినిమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. టిఎఫ్‌పిసి అధ్యక్షుడు కె.ఎల్. దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ కంటెంట్ ఏ కింగ్ లాంటిదని అన్నారు. ప్రముఖ సినీ రచయిత బుర్రీ సాయిమాధవ్ మాట్లాడుతూ, క్రియేటివిటీతో వచ్చిన సినిమా నిలబడతాయని అన్నారు. డీల్ సినిమా జనాదరణపొందాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ రచయిత ఆకెళ్ల శివప్రసాద్ నిర్మాత రామకృష్ణ కొల్వలతో పాటు సినిమా యూనిట్ పాల్గొన్నారు. రెబల్‌స్టార్ ప్రభాస్ ఈశ్వర్ సినిమా హీరో ఫ్రెండ్‌గా సినిమా రంగానికి పరిచయమైన హనుకోట్ల ఆతర్వాత ఆర్‌జెగా, నటునిగా నాటకరచయితగా, ఆధునిక నాటక దర్శకుడిగా ఎన్నో ప్రయోగాలు చేశారు. ఇప్పుడు ఆయన తాజాగా 'దిడీల్' సినిమాతోహీరోగా, దర్శకునిగా మన ముందుకు వస్తున్నారు.



# ప్రొడక్షన్ నం.1 రెగ్యులర్ షూటింగ్

హీరో నాగశౌర్య తన నూతన చిత్రాన్ని అనౌన్స్ చేశారు. డెబ్యుటెంట్ రామ్ దేశిన (రమేష్) దర్శకత్వం వహించే ఈచిత్రాన్ని శ్రీ వైష్ణవి ఫిలింస్ బ్యానర్‌పై న్యాకమ్మర్ శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. ఇది శౌర్యహై-బడ్జెట్ ప్రాజెక్ట్‌గా వుండబోతోంది. యూనివర్సల్ అప్పీల్‌వున్న కథ, బిగ్ హిట్‌తో పాటు శౌర్యకు స్ట్రాంగ్ కమ్ బ్యాక్ కాబోతున్న ఈ నూతన చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైయింది. సినిమా నిర్మాణంపై ఫ్యాషన్ ఉన్న బిజినెస్ మ్యాన్ చింతలపూడి శ్రీనివాస్‌రావు క్యాలిటీ చిత్రాలను నిర్మించి కొత్త టాలెంట్‌ని తెరపైకి తీసుకురావాలని తపనతో పరిశ్రలోకి అడుగుపెడుతున్నారు. తను రమేష్ కథలో మెస్మరైజ్ అయ్యారు. రమేష్, ప్రముఖ దర్శకులు గౌతమ్ వాసుదేవ్ మీనన్, వైవిఎస్ చౌద, శ్రీను వైట్ల వద్ద డైరెక్షన్ డిపార్ట్మెంట్‌లో పనిచేశారు. అనేక విజయవంతమైన చిత్రాలకు సహ రచయితగా పనిచేశారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందే ఈ చిత్రంలో సముద్రఖని, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్‌కుమార్‌లతో ప్రముఖ నటులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్‌టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పని చేస్తుండగా హీరిస్ జయరాజ్‌తెలుగు సినిమాకి కంబ్యాక్ ఇస్తూ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఆర్ట్ డిపార్ట్ మెంట్‌ను రాజీవ్ నాయర్ పర్యవేక్షించగా, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. నటీనటులు: నాగశౌర్య, సముద్రఖని, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, మైమ్‌గోపి, శ్రీదేవి విజయ్‌కుమార్, వెన్నెలకిషోర్, బ్రహ్మాజీ, పృథ్వీ, అజయ్, ప్రియ, నెల్లూరు సుదర్శన్, కృష్ణుడు, చమక్‌చంద్ర, శివన్నారాయణ. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రామ్‌దేశిన (రమేష్), నిర్మాత: శ్రీనివాసరావు చింతలపూడి, బ్యానర్: శ్రీవైష్ణవిఫిల్మ్స్, డీవోపీ: రసూల్ ఎల్లోర్, సంగీతం: హారిస్ జైరాజ్, ఆర్ట్: రాజీవ్‌నాయర్, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, పృథ్వీ, కొరియోగ్రాఫర్లు: రాజు సుందరం, ప్రేమ్‌రక్షిత్, విజేశేఖర్, భోబిపాల్రాజ్, లిరిక్స్: చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి, కాసర్లశ్యామ్, కృష్ణకాంత్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుధాకర్ వినుకొండ, పీఆర్వో: వంశీ-శేఖర్ తదితరులు.






# తమిళ బైలింగ్వల్ మూవీ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'

స్టార్ హీరో అజిత్‌కుమార్‌తో పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఈ తెలుగు తమిళ ద్విభాషా చిత్రానికి ఆదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తు న్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్‌లుక్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అజిత్‌కుమార్ మూడు డిఫరెంట్ ఎక్స్‌ప్రెషన్స్‌లో ప్రెజెంట్ చేసిన ఈ పోస్టర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ కీలకమైన షెడ్యూల్‌లో అజిత్‌కుమర్, ఇతర నటీనటులు క్రూషియల్ సీన్స్ షూట్ చేస్తున్నారు. ఇటీవలి బ్లాక్ బాస్టర్ 'మార్క్ ఆంటోని'తో విజయాన్ని అందుకున్న అధిక్ రవిచంద్రన్ ఇప్పుడు స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా గుడ్ బ్యాడ్ అగ్లీని తీసుకువస్తున్నారు. కోలీవుడ్ సూపర్ స్టార్ అజిత్ కుమార్ డిఫరెంట్ షెడ్స్‌తో కూడిన వెర్సటైల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రం ఎక్సయిటింగ్ సినిమాటిక్ అనుభూతిని అందించనుంది. నవీన్‌యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న 'గుడ్ బ్యాడ్ అగ్లీ' టాప్ టెక్నికల్ టీం పని చేస్తున్న ఇండియన్ సినిమాలో ఒక హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు, అభినందన్ రామానుజం సినిమాటోగ్రఫీని నిర్వహిస్తారు. విజయ్ వేలుకుట్టి ఎడిటింగ్, జి.ఎంశేఖర్ ప్రొడక్షన్ డిజైన్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఈ చిత్రం 2025 సంక్రాంతికి విడుదల కానుంది. గుడ్‌బ్యాడ్ అగ్లీ అభిమానులకు, ఆడియన్స్‌కు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించడానికి సిద్ధంగా ఉంది. తారాగణం: అజిత్‌కుమార్, సాంకేతికి సిబ్బంది: రచన అండ్ దర్శకత్వం: అధిక్‌రవిచంద్రన్, డీవోపీ: అభినందన్ రామానుజం, సంగీతం: దేవీ శ్రీప్రసాద్, ఎడిటర్: విజయ్‌వేలుకుట్టి, ప్రొడక్షన్ డిజైనర్: జిఎంశేఖర్, స్టంట్స్: సుప్రీం సుందర్, కలోయన్ వోడెనిచరోవ్, స్టైలిస్ట్: అనువర్ధన్/రాజేష్‌కుమర్సు, పీఆర్వో (తెలుగు): వంశీ శేఖర్.



# 'రాధే కృష్ణ' మూవీ టీజర్

ఎస్‌వి క్రియేషన్స్ బ్యానర్‌పై ఊడుగుసుధాకర్ నిర్మాతగా ఇస్మాయిల్‌షేక్ దర్శకత్వంలో ఎస్ఎస్ సైదులు హీరోగా భ్రమరాంబిక, అర్పిత లోహి హీరోయిన్లుగా ఎంఎల్ రాజా సంగీత దర్శకత్వంలో వస్తున్న సినిమా రాధేకృష్ణ. ఈ సినిమా తెలుగు, బంజారా రెండు భాషల్లో విడుదల చేస్తున్నారు.ఈ సినిమాకి సంబంధించిన టీజర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జిరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిలుగుగా నిర్మాత బెక్కం వేణుగోపాల్, నిర్మాత తల్లూరి, హారోసోహెల్, ఆటో రాంప్రసాద్ విచ్చేశారు. ఈ సందర్భంగా




నిర్మాత రామ్ తల్లూరి మాట్లాడుతూ, ఇది మా జిల్లాలో తీసిన సినిమా టీజర్ బాగుంది. పాటలు బాగున్నాయి. కొత్త వాళ్లని ఎంకరేజ్ చేస్తే ఇంకా మంచి సినిమాలు వస్తాయి. నిర్మాతలకి డబ్బులు నటీనటులకు మంచి పేరు తీసుకు రావాలని కోరుకుంటున్నాను. నిర్మాత బెక్కం వేణు మాట్లాడుతూ, చిన్న సినిమాలకు సపోర్ట్ చేయడానికి నేను ముందుంటాను. కష్టానికి తగ్గినప్రతిఫలం సక్సెస్ రూపంలో రావాలని ప్రొడ్యూసర్‌కి డబ్బులు, పేరు తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నాను.హీరో సోహైల్ మాట్లాడుతూ, ఈ సినిమా టీం నాకు ఫ్యామిలీ లాంటిది. ఈ సినిమా టీం కూడా అదే పట్టుదలతో మంచి సినిమా చేశారు. కథా రచయిత రాజేష్ మాచర్ల మాట్లాడుతూ, ఈ సినిమాకు సపోర్టు చేయడానికి వచ్చ వారిందరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.చిన్న సినిమా అయినా అందరికీ నచ్చుతుందని నమ్మకం నాకుంది. థియేటర్‌లో ప్రేక్షకులందరూ ఎంజాయ్ చేస్తారన్నారు. నిర్మాత ఉడుగు సుధాకర్ మాట్లాడుతూ, నన్ను సపోర్టు చేయడానికి వచ్చిన బెక్కం వేణు, హరో సోహెల్, రామ్ తల్లూరి, ఆటో రాంప్రసాద్‌లకు కృతజ్ఞతలు.ప్రేక్షకులు ఈ సినిమా మంచి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. దర్శకుడు ఇస్మాయిల్ షేక్ మాట్లాడుతూ, ఈ ఈవెంట్‌కు వచ్చి సపోర్ట్ చేస్తున్న హీరో సోహైల్ ఆటో రాంప్రసాద్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు.

# 'మిస్టర్ బచ్చన్'లో బ్యూటీఫుల్ క్యారెక్టర్ చేశా

మాస్ మాహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ హైలీ యాంటిసిపేడెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' అన్ని కమర్షియాల్ ఎలిమెంట్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తుంది. ప్రతిష్టాత్మకమైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అత్యద్భుతమైన గ్రాండియర్‌తో నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ ఈ సినిమాని నిర్మించారు. ఇందులో రవితేజకు జోడిగా భాగ్యశ్రీ బోర్సే నటించింది. మిస్టర్ బచ్చన్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున రానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**మీకు సినిమాలపై ఇంట్రెస్ట్ ఎప్పుడు ఏర్పడింది? మిస్టర్ బచ్చన్ ప్రాజెక్ట్‌లోకి ఎలా వచ్చారు?** మాది ఔరంగాబాద్, మహారాష్ట్ర. మా నాన్నగారు ఉద్యోగరీత్యా నైజిరీయా షిఫ్ట్ అయ్యారు. అక్కడే నా స్కూలింగ్ జరిగింది. బిజినెస్ మేనేజ్మెంట్ కోసం ముంబై వచ్చాను. గ్యాడ్యువేషన్‌లో ఉండగా మోడలింగ్ చేయమని పోత్సహించారు. ఆ పీల్డ్‌లోకి అడుగుపెట్టిన తర్వాత చాలా నచ్చింది. కెమెరా భయం పోయింది. కొన్ని కమర్షియల్ చేశాను. **మీ మొదటి సినిమా మాస్ మహారాజా రవితేజతో నటించే అవకాశం వచ్చింది కదా.. ఆయన ఎనర్జీ మ్యాచ్ చేయగలిగారా?** నేను ఏదైనా చేసినప్పుడు హండ్రెడ్ పెర్సెంట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. హార్డ్ వర్క్ చేయడానికి సిద్ధంగా వుంటా. రవితేజతో పనిచేయడం చాలా ఎక్సైయింటింగ్‌గా అనిపించింది. **ఇందులో మీ పాత్ర ఎలా ఉండబోతోంది?** ఇందులో నా పాత్ర పేరు జిక్కీ. తను తెలుగు మార్వాడీ గర్ల్. తను చాలా క్యూట్ లవబుల్. డైరెక్టర్ చాలా బ్యూటీఫుల్‌గా తీర్చిదిద్దారు.

**ఇందులో మీ మెమరబుల్ మూమెంట్?** ఇందులో క్యాసెట్ రికార్డింగ్ షాప్‌లో ఓ సీన్ వుంటుంది. ఆ సీన్ చేసిన తర్వాత డైరెక్టర్‌గారు 'ఐయాం ప్రౌడ్‌ఆఫ్‌యు' అన్నారు. అదిఎప్పటికీ గుర్తుండిపోతుంది. **షూటింగ్‌లో ఎదురుకొన్న ఛాలెంజ్‌కి పార్ట్ ఏమిటి?** నేను నార్త్ అమ్మాయిని, తెలుగు భాషను అర్థం చేసుకోవడం చాలా కష్టంగా అనిపించింది. తర్వాత ఈజీ అయింది. **హరీష్‌శంకర్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించంది?** హరీష్ చాలా పాషేట్ డైరెక్టర్, వారితో వర్క్ చేయడం చాలా ఫన్‌ఎక్స్‌పీరియన్స్. **పాటల్లోనమీ డ్యాన్స్ మూమెంట్స్ ట్రెండింగ్‌గా వున్నాయా? ఈ రెస్పాన్స్ ఊహించారా?** నాకు డ్యాన్స్ అంటే ఇష్టం ఫ్రీ టైమ్‌లో డ్యాన్స్ చేస్తుంటాను అన్నారు.


హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే

# హైడ్‌న్ సిక్ మోషన్ పోస్టర్ ఆవిష్కరణ

సహస్ర ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నిశాంత్, ఎంఎన్ ఓపీ సమర్పణలో.. నిర్మాత నరేంద్ర బుచ్చి రెడ్డి, దర్శకుడు బసిరెడ్డి రానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం హైడ్‌న్‌సిక్ మోషన్ పోస్టర్ రిలజీ అయింది. హీరో నటుడు శివాజీ చేతుల మీదుగా ఈ మోషన్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మూవీ కాస్ట్ అండ్ క్రూతో పాటు ముఖ్య అతిథిలు పాల్గొని మాట్లాడారు. నటుడు హీరో శివాజీ మాట్లాడుతూ, ముందుగా హైడ్‌న్ సిక్ టీం అందరికీ శుభాకాంక్షలు. ఈ సినిమా డైరెక్టర్ బసిరెడ్డి మంచి వ్యక్తిత్వంలోపాటు కష్టపడే తత్వం ఉన్న వ్యక్తి అన్నారు. అలాగే హీరో హీరోయిన్లకి అభినందనలు. ఇండస్ట్రీలో కొత్త టాలెంట్ ఈమధ్య ఎక్కువస్తుందఅని, చాలా మంచి పరిణామం, ఒకప్పటిలా కాదు.ఇప్పుడు అవకాశం అందుకోవడం సులభమైందని, మంచి కటెంట్ ఉంటే ఇండస్ట్రీలో నిలబడొచ్చని అన్నారు.మల్లి అంకం మాట్లాడుతూ. ఈ చిత్ర డైరెక్టర్ బసిరెడ్డి టాలెంట్ ఏమిటో తనకి తెలుసునని, కచ్చితంగా హైడ్‌న్ సిక్ చిత్రం ప్రేక్షకులను ఆదరిస్తుందని, ఈ చిత్రంలో నటించి నటీనటులకు మంచి పేరు తీసుకొస్తుందని పేర్కొన్నారు. డైరెక్టర్ ఆదిత్య హసన్ మాట్లాడుతూ, సినిమాపై కమాండ్‌తో పాటు కాన్ఫిడెన్స్ ఉన్న దర్శకులు బసిరెడ్డి రానా అని ఆదిత్య హసన్ పేర్కొన్నారు. ఈ చిత్రంలో నటించిన హీరో విశ్వంతనకు శుభాకాంక్షలు తెలిపారు. డైరెక్టర్ నవీన్ మేడారం మాట్లాడుతూ, బసిరెడ్డి ఒక్కడుంటే సెట్ చాలా హుషారుగా వుంటుందని చెప్పారు.అతనికథ చాలా యూనిక్‌వేలు ఉందని చెప్పిన దానికంటే అద్భుతంగా తెరకెక్కించగలడని నమ్ముతున్నట్లు అదే నిజమైందని పేర్కొన్నారు. హైడ్‌న్‌సిక్స్ దర్శకుడు బసిరెడ్డి రానా మాట్లాడుతూ, ఈ చిత్రం మోషన్ పోస్టర్ లాంచింగ్‌కి వచ్చిన అందరికీ పేరు పేరున ధన్యావాదాలు.ముఖ్యంగా హీరో శివాజీ చేతులు మీదుగా మోషన్ పోస్టర్ లాంచ్ చేసినందుకు థాంక్స్ చెప్పారు. ఈ చిత్రాన్ని చూసిన డైరెక్టర్ నవీన్ మేడారం ఒక క్రైమ్ థ్రిల్లరన్ ఇలా కూడా చెప్పొచ్చా అని ఎక్సైట్టెంట్‌తో ఆయన ఆ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నట్లు చెప్పారు. ఏ కష్టం వచ్చినా ఏ రాత్రి అయినా డోర్ కొడితే వెంటనే తీసే గొప్ప వ్యక్తి నవీన్ మేడారం అనితెలిపారు. కచ్చితంగా సినిమా అందరినీ రంజింపజేస్తుందని ప్రామీస్ చేశారు. ఈ చిత్రంలో పని చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలని అన్నారు. హీరోయిన్ శిల్ప మాట్లాడుతూ, ఈ చిత్రంలో ఒక పోలీస్ క్యారెక్టర్‌లో నటించినట్లు అది చాలా స్టాంగ్ రోలని ఆ పాత్రను రైట్ చేసినప్పుడే అర్థమైందని అన్నారు. ఆయననుంచి మర్ని మంచి చిత్రాలు రావాలని కోరారు. హీరో విశ్వంత్ మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచి మహేష్‌బాబు అంటే ఇష్టమని ఆయన సినమాలకు కటౌట్లు కట్టిన రోజునుంచి ఆయన బర్త్‌డేరోజు తన సినిమా మోషన్ పోస్టర్ లాంచ్ చేయడం అనేది చాలా అద్భుత సంఘటన అని పేర్కొన్నారు.ఈ సినిమా ఖచ్చితంగా అందరినీ ఆకర్షిస్తుందన్నారు. ఇది కూడా ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని తెలిపారు. ఈ చిత్రంలో పనిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చెప్పారు.



11-8pg5exP.qxd:11-8pg5exP.qxd 01/01/01 7:01 AM Page 1



# కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తాం



## అందుకు అనువైన వాతావరణం ఏర్పడింది..

## కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాజీవ్‌కుమార్

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** జమ్ముకాశ్మీర్‌లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. భద్రతా సమీక్ష బలగాల అవసరాలపై ఆయన అన్నివర్గాలతోను సమీక్షలు చేసారు. కేంద్రపాలితప్రాంతంలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని జమ్ముకాశ్మీర్ అధికారులు మాకు చెప్పారని, భద్రతా సవాళ్ల మిగిలి ఉన్నాయన్నారు. ఏశక్తికూడా ఎన్నికలను నిర్వహించకుండా మమ్మల్ని ఆపలేదని ఆయన అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో రెండురోజుల బసలో సిఇసి, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పర్యటించి తొమ్మిది రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీసు, పౌరమరియుభద్రతా అధికారులను కలిసారు. జమ్ముకాశ్మీర్ జూన్ 2018 నుంచి రాష్ట్రపతి పాలనలో ఉంది. రాష్ట్రంలో చివరి సారిగా 2014లో ఎన్నికలు జరిగాయి. సుప్రీం కోర్టు గడువు సెప్టెంబరు 30 లోపు ఎన్నికలు నిర్వహించాలని, ఢిల్లీలో బలగాల లభ్యతపై సమీక్ష నిర్వహించి గడువును కూడా పరిగణన లోనికి తీసుకుంటామని రాజీవ్‌కుమార్‌చెప్పారు. ఇటీవలి జమ్ముకాశ్మీర్ లోక్‌సభ ఎన్నికల్లో రికార్డుస్థాయిలో పోలింగ్ నమోదయిందని, అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పెద్ద ఎత్తున పోలింగ్ వచ్చే అవకాశం ఉందని సిఇసి చెప్పారు. ఉగ్రదాడుల ప్రభావం ఎన్నికలపై ఎంతమాత్రం ఉండదని కుమార్ అన్నారు.

మా బలగాలు, పరిపాలన ఎలాంటిపరిస్థితినైనా ఎదుర్కొనగల సామర్థ్యంతో ఉన్నాయని ప్రజాస్వామ్య పతాకంఎదుగుతూనే ఉంటుందని ఇంకా పెద్దదిగా మారుతూనే ఉంటుందన్నారు. చివరినిమిషంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉండదని, ర్యాలీలునిర్వహించేందుకు పార్టీలకు ఇచ్చిన అనుమతులను ఉపసంహరించుకో కూడదని అయన అన్నారు. 370వ అధికరణం రద్దు డౌన్‌గ్రేడ్‌తర్వాత గతంలోని జమ్ముకాశ్మీం రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించారు. ఆతర్వాత ఇదే మొట్టమొదటి అసెంబ్లీ ఎన్నికలు అని చెపాలి. ఈసారి ఎన్నికల్లో భారీ స్థాయిలో పోలింగ్ జరుగుతుందనిఎన్నికల సంఘం కమిషనర్లు ధీమా వ్యక్తంచేసారు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో జమ్ముకాశ్మీర్‌లో రికార్డుస్థాయిలో ఓటింగ్ నమోదుకావడంతో అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓటింగ్ వచ్చే అవకాశంఉందని సిఇసి తెలిపింది. అంతర్గత లేదా బాహ్యశక్తులు అసెంబ్లీ ఎన్నికలకు విఘాతం కలిగిస్తాయని భావిస్తే అది తప్పు అని కుమార్‌అన్నారు. జమ్ముకాశ్మీర్‌ప్రజలు విధ్వంసక శక్తులకు తగిన స్పందన ఇస్తారని ఎన్నికల్లో అధిక సంఖ్యలో పాల్గొంటారనిమేం ఖచ్చితంగా భావిస్తున్నామని అన్ని పార్టీలకు కూడా ఇదే సూచనలుచేసినట్లు సిఇసి అన్నారు. అప్పటి కప్పుడు పోలింగ్‌కేంద్రాల ఏర్పాటు ఉండదని, ర్యాలీలు నిర్వహించేందుకు ఇచ్చిన అనుమతులు ఉప సంహరించుకోకూడదని వాతావరణం ఇపుడు అక్కడ ఉందని రాజీవ్‌కుమార్ అన్నారు.



# గాజాలో ఇజ్రాయెల్ దాడి

## 100 మందికి పైగా మృతి!

**గాజా,ఆగస్టు 10:** గాజాలో ఓ పాఠశాలపై ఇజ్రాయెల్ మరోసారి దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. హమాస్ ,హెజ్‌బొల్లాల కీలక నేతల హత్యల నేపథ్యంలో ఇజ్రాయెల్‌పై ఏ క్షణమైనా దాడులు జరిగే ప్రమాదం పొంచి ఉండడంతో.. పశ్చిమాసియాలో పరిస్థితులు తీవ్రంగా మారాయి. ఈ సమయంలో కూడా గాజాపై ఇజ్రయెల్ దాడులు కొనసాగిస్తోంది. తాజాగా తూర్పుగాజాలోని ఓ పాఠశాలలో తలదాచుకుంటున్న వారిపై ఇజ్రాయెల్ దాడి చేసింది. అంతర్జాతీయ మీడియా తెలిపిన వివరాల ప్రకారం తూర్పు గాజాలో నిరాశ్రులు తలదాచుకుంటున్న ఓ పాఠశాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. ఈ దాడిలో దాదాపు వందమందికి పైగా మరణించగా, పలుమార్లు గాయపడినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గతవారం గాజాలోని మూడు పాఠశాలలపై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది.ఇటీవల ఓ పాఠశాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 30 మంది మరణించగా పలువురు గాయలపాలయ్యారు. ఆగస్టు 1న దలాల్ ఆల్ -ముఘ్రాబీ స్కూల్‌పై చేసిన దాడుల్లో 15 మంది మరణించారు. అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదుల మెరుపు దాడుల నేపథ్యంలో.. అందుకు ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ విరుచుకు పడుతున్న సంగతి తెలిసిందే.

ఈ యుద్ధంలో ఇప్పటి వరకు గాజాలో 40, 000 మందికిపైగా పాలస్తీనీయులు మరణించారు. ఇటీవల జరిగిన హమాస్, హెజ్‌బొల్లాల కీలక నేతల హత్యల నేపథ్యంలో పరిస్థితి తీవ్ర రూపం దాల్చింది. హమాస్‌ను భూస్థాపితం చేస్తామంటూ ఇజ్రాయెల్ గాజాపై బాంబుల వర్షం కురిపిస్తోంది. వాటి ధాటికి అక్కడి భవనాలు, పాఠశాలలు ఆసుపత్రులు, తాగునీటి వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు దాదాపు 40 వేల మంది పాలస్తీనీయులు మృతిచెందినట్లు స్థానిక ఆరోగ్యశాఖ వెల్లడించింది.



# కేబినెట్ కార్యదర్శిగా సోమనాథన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** కేంద్రకేబినెట్ కొత్త కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారి టివి సోమనాథన్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఆర్థిక శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 1987 బ్యాచ్ తమిళనాడు కేడర్ ఐఎఎస్ అధికారి ప్రస్తుతం పనిచేస్తున్న రాజీవ గౌబా స్థానంలో నియామకం జరిగింది. ఈ పోస్టులో ఆయన రెండేళ్లపాటు కొనసాగుతారు. ఆగస్టు 30వ తేదీనుంచి ఆయన బాధ్యతలు స్వీకరిస్తారని కేబినెట్‌నియామకాల కమిటీ ప్రకటించింది. ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటనను కూడా విడుదలచేసారు. ఇప్పటివరకూ పనిచేసిన రాజీవ్‌గౌబా ఈ పోస్టులో ఐదేళ్లపాటు కొనసాగారు. ఇక కొత్త కార్యదర్శిగా టివి సోమనాథన్ బాధ్యతలు స్వీకరిస్తారు. కేంద్రమంత్రిత్వశాఖల్లో అందరికంటే సీనియర్ అధికారిగా పేరున్న సోమనాథన్‌ను నియమించాలని కేబినెట్ నియామకాల కమిటీ భావించింది. కార్పొరేట్ వ్యవహారాల శాఖలో ఆయన జాయింట్ సెక్రటరీగా 2015నుంచి 2017 వరకూ పనిచేసారు. ఆర్థిక విధివిధానాల అమలు విభాగానికి సంబంధించి సోమనాథన్‌ప్రధాన మంత్రి కార్యాలయంలోకూడాపనిచేసారు. ప్రభుత్వ ఉద్యోగులకు నిర్దేశించిన పెన్షన్ వ్యవస్థ సమీక్ష కమిటీకి ఆయన ఛైర్మన్‌గా ఉన్నారు. ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్‌చేసిన సోమనాథన్ సర్టిఫైడ్ ఛార్టెడ్ అకౌంటెంట్, కాస్ట్ అకౌంటెంట్, కంపెనీ సెక్రటరీ. సుమారు 80కిపైగా పరిశోధనా పత్రాలు రాసారు.

# 17 నెలల తర్వాత ఇంట్లో టీ



## మనీష్ సిసోడియా తొలి పోస్టు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 10 :** భారతీయులందరికీ రాజ్యాంగం స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించిదని ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోడియా అన్నారు.మనీ లాండరింగ్‌తో ముడిపడిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా 17 నెలల తర్వాత సతీమణితో కలిసి టీ తాగుతున్న చిత్రాన్ని షేర్ చేశారు.'17నెలలకు లభించిన స్వేచ్ఛ తర్వాత ఉదయం ఇంట్లో టీ తాగుతున్నాను. భారతీయులందరికీ స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించింది. ప్రతిఒక్కరితో కలసి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునే హక్కును ఆ దేవుడు మనందరికీ ఇచ్చాడు అని పోస్టుపెట్టారు. మద్యం కుంభకోణం కేసులో గతేడాది ఫిబ్రవరి 26న సిబిఐ అధికారులు అప్పటి ఢిల్లీ ఉపముఖ్య మంత్రి మనీశ్ సిసోడియాను అరెస్టు చేయగా, ఆ తర్వాత కొన్ని రోజులకు ఇడి కూడా కస్టడీలోకి తీసుకుంది. అరెస్టయిన రెండు రోజుల తర్వాత ఉపముఖ్యమంత్రి పదవికి సిసోడియా రాజీనామా చేశారు. అప్పటినుంచి 17 నెలలకు పైగా జైల్లో ఉన్నారు. ఆయన బెయిల్ అభ్యర్థనలు పలుమార్లు తిరస్కరణకు గురికావడం సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

ఏ నిందితుడిని కాల పరిమితి లేకుండా జైలులో ఉంచడం సరికాదు. అలా కాదంటే ఆ వ్యక్తి లేకపోయినా.. ఒక పరిమితి దాటిన ఆ వ్యక్తిని జైల్లో ఉంచడం సరికాదు.అలా కాదంటే ఆ వ్యక్తి హక్కులను హరించడమే అవుతుంది. బెయిల్‌కు దరఖాస్తు చేసుకోవడం,ఉపశమనం పొందడం నిందితుల హక్కు అని సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది. మనీష్ సిసిడియా సమాజంలో బలమైన సంబంధాలు ఉన్న వ్యక్తి అని, ఆయన విదేశా లకు పారిపోయే అవకాశమే లేదని అభిప్రా యపడింది. సిసోడియా బెయిల్ అభ్యర్థను తోసి పుచ్చుతూ మే21న ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేసింది.అలాగే కొన్ని షరతులు విధించింది. తన పాస్ పోర్టు ట్రయల్ కోర్టుకు అప్పగించాలని, సాక్షులను ప్రభావితం చేయకూ డదని ఆదేశించింది. ప్రతి సోమవారం, గురు వారం ఉదయం దర్యాప్తు అధికారిఎదుట హాజరుకావాలని స్పష్టంచేసింది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం వల్లే తాను బెయిల్‌పై రాగలిగాని సిసోడియా అన్నారు. ఇదే జైలులో ఉన్న ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ కూడా త్వరలోనే విడుదలవుతారనే ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిపై బిజెపి స్పందించింది. బెయిల్ వచ్చిందని మరీ ఆనంద పడొద్దని కౌంటర్ ఇచ్చింది. బెయిల్ వచ్చినంత మాత్రాన.. కేసునుంచి విముక్తి లభించనట్లు కాదు. ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. దీనిపై దర్యాప్తు జరుగుతోంద్ది అని వ్యాఖ్యానించింది.

# ప్రజల తరపున మరింత దృఢంగా పోరాడుతా



## హేమంత్ సోరెన్

**రాంచీ, ఆగస్టు 10:** దేశంలో ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లకు వ్యతిరేకంగా మరింత దృఢంగా పోరాడుతానని ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ పేర్కొన్నారు.తన పుట్టినరోజును పురస్కరించుకొని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. తాను జైలు నుంచి విడుదలయ్యే సమయంలో ఆయన చేతిపై వేసిన ఖైదీ గుర్తు ఫొటోను ఎక్స్‌లో పోస్టుచేసారు. దానిని ప్రస్తుతం ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లకు చిహ్నంగా అభివర్ణించారు. ఈ రోజు నా పుట్టిన రోజు. ఇటీవల జైలునుంచి విడుదలైనప్పుడు నాపై వేసిన ఈ గుర్తు నాది మాత్రమే కాదు.దేశ ప్రజలందరిది. ప్రస్తుతం మన ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లకు ఇది చిహ్నం. ఎలాంటి ఫిర్యాదులు, సాక్ష్యాధారాలు లేకుండా ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని 150 రోజులు జైల్లో ఉంచారు. ఇక సామాన్య గిరిజనులు, దళితులు, అణగారిన వర్గాల ప్రజల విషయంలో ఏ విధంగా వ్యవహరిస్తారో అర్థమవుతోంది' అని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు నుంచి అన్ని వర్గాల ప్రజల సమస్యల హక్కుల కోసం పోరాడాలని మరింత ధ్రుఢంగా సంకల్పించుకున్నట్లు సోరెన్ తెలిపారు. కులం, మతం, రంగు వస్త్రధారణ వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల తరఫున పోరాడుతానని తెలిపారు. అందరికీ సమ న్యాయం, హక్కులు ఉండే సమాజాన్ని నిర్మించుకుందామని ప్రజలకు పిలుపు నిచ్చారు. భూ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఝార్ఖండ్ ముక్తిమోర్చ కార్యనిర్వాహక అధ్యక్షుడు హేమంత్ సోరెన్ ఈ ఏడాది జనవరి 31న ఈడీ అధికారులు అరెస్టు చేసినసంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆయన బిర్సా ముండా జైల్లో ఉన్నారు. ఈ సమయంలో జేఎంఎం పార్టీ నేత చంపయీ సోరెన్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. కాగా జూన్ 28న ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. 5 నెలల రతర్వాత జులై 4న ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు.

# బ్రెజిల్‌లో కూలిన విమానం

## 62 మంది దుర్మరణం

**బ్రెసిలియా, ఆగస్టు 10:** బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో 62 మంది దుర్మరణం చెందారు. వోపాస్ లిన్హాస్ ఏరియాస్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం పరన రాష్ట్రంలోని కాస్కవెల్ నుంచి సావోపాలోలోని గువారుల్హోస్ వెళ్తున్నది. ఈ క్రమంలో విన్హెడో పట్టణంలో విమానం కుప్పకూలిపోయింది. విమానం 58 మంది ప్రయాణికులతోపాటు నలుగురు సిబ్బంది ఉన్నారని.. అంతా మరణించారని అధికారులు వెల్లడించారు. విమానం ఓ ఇంటిపై కూలిపోయిందని, అయితే నివాసితులు క్షేమంగానే ఉన్నారని చెప్పారు. ప్రమాద ఘటనపై అధ్యక్షుడు లుయూజ్ లులా డిసిల్వా విచారం వ్యక్తం చేశారు. కాగా, విమానం కూలిపోతుండగా స్థానికులు తీసిన విడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. విమానం గాలిలో గింగిరాలు తిరుగుతూ చెట్లలోకి పడిపోవడం, పెద్దయెత్తున నల్లటి పొగ ఆవరించడం కనిపించింది.

# బీహార్‌లో 50 గ్రాముల కాలిఫోర్నియం స్వాధీనం



## దీని విలువ రూ. 850 కోట్లుగా అంచనా!

**పాట్నా, ఆగస్టు 10:** అత్యంత విలువైన రేడియో పదార్థం కాలిఫోర్నియంను బిహార్‌లోని గోపాల్‌గంజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. దాదాపు 50 గ్రాముల బరువున్న ఈ పదార్థం విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ. 850 కోట్లకు పైమాటే. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ స్వార్న్ ప్రభాత్ ధ్రువీకరించారు. నిందితులు ఈ పదార్థాన్ని అక్రమ రవాణా చేస్తున్నారని పేర్కొన్నారు.

'మా జిల్లా నుంచి విలువైన రేడియో ధార్మిక పదార్థాన్ని అక్రమ రవాణా చేస్తున్నట్లు ఓ టిప్ వచ్చింది. దీంతో మేం బృందాలు సిద్ధం చేశాం. డిస్ట్రిక్ట్ ఇన్వెస్టిగేషన్ యూనిట్‌ను అప్రమత్తంగా ఉంచాం. స్పెషల్ ఆపరేషన్ గ్రూప్, ఎస్టీఎఫ్ దళాలను రంగంలోని దించాం. వీరిని ఉత్తర ప్రదేశ్- బీహార్ సరిహద్దుల్లో మోహరించాం. ఈ సమయంలో మోటార్‌సైకిల్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా.. నాలుగు మొబైల్ ఫోన్లతోపాటు 50 గ్రాముల కాలిఫోర్నియం కూడా బయటపడింది.అంతర్జాతీయ మార్కెట్‌లో దీని ధర గ్రాము రూ. 17 కోట్లు' అని ఎస్పీ ప్రభాత్ వెల్లడించారు. నిందితులను చోటే లాల్‌ప్రసాద్, చందన్‌గుప్తాగా గుర్తించారు. వీరు కాలిఫోర్నియంను విక్రయించేందుకు కొన్ని నెలలుగా యత్నిస్తున్నట్లు చెప్పారు. దర్యాప్తును ముందుకు తీసుకెళ్లేందుకు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించామన్నారు కాలిఫోర్నియంను పోర్టబుల్ మెటల్ డిటెక్టర్లలో వినియోగిస్తారు. వీటితో బంగారం, వెండి ఇతర విలువైన లోహాలను గుర్తించవచ్చు. దీంతోపాటు ఇంధన బావుల్లో నీరు, చమురు పొరలు గుర్తించేందుకు వాడతారు. ఇక విమానాల్లో లోహాల అరుగుదలను అంచనా వేసేందుకు కూడా వినియోగించవచ్చు.

# ద.కొరియాపై మరోసారి చెత్తబెలూన్లు వదిలిన ఉ.కొరియా

**సియోల్, ఆగస్టు 10:** ఉత్తర, దక్షిణకొరియాల మధ్య ఎప్పుడూ ఉద్రిక్త వాతావరణమే కొనసాగుతోంది.కిమ్ రాజ్యం పొరుగుదేశంపై తాజాగా మరోసారి ఉత్తరకొరియా కవ్వింపు చర్యలకు పాల్పడింది. దక్షిణ కొరియా వైపుగా ఉత్తర కొరియా చెత్త బెలూన్లను ఎగురవేసినట్లు సియోల్ పేర్కొంది. ఈ నేపథ్యంలోనే జాగ్రత్తగా ఉండాలంటూ దేశప్రజలకు హెచ్చరికలుజారీ చేసింది. సియోల్‌కు ఉత్తరాన ఉన్న ప్రాంతాల వైపుగా బెలూన్లను ఎగురవేసినట్లు దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ తెలిపింది. గగనతలం నుంచి వచ్చే చెత్త బెలూన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలనిప్రజలకు అధికారులు సూచించారు.

# మాల్దీవుల అధ్యక్షుడు మయిజ్జుతో జైశంకర్ భేటీ!



**మాలే, ఆగస్టు 10:** మాల్దీవుల పర్యటనలో ఉన్న భారత విదేశంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆ దేశ అధ్యక్షుడు మొహమ్మద్ మయిజ్జుతో అనేక అంశాలపైచర్చలు జరిపారు. ఈ సందర్భంగా వారిద్దరూ అనేక అంశాలపై చర్చలు జరిపారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆగస్టు11 వరకు అక్కడే ఉండనున్న ఆయన ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. చివరిసారిగా 2023 జనవరి లో జై శంకర్ అక్కడ పర్యటించిన విషయం తెలిసిందే. భేటీకి సంబంధించి 'ఎక్స్‌'లో సంబంధించిన జైశంకర్.. అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ మయిజ్జుతో భేటీ కావడం విశేషమన్న ఆయన భారత ప్రధాని మోడీ తరఫున శుభాకాంక్షలు తెలియజేసినట్లు వివరించారు. తమ ప్రజలు, ఈ ప్రాంత ప్రయోజనాల కోసం భారత్ -మాల్దీవుల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయన్నారు. అనంతరం మయిజ్జు మాట్లాడుతూ .. తమ మిత్రదేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ఉంటుందని మాల్దీవులకు అవసరమైనప్పుడల్లా సహాయాన్ని అందిస్తుందని అన్నారు.

# నలుగురు ఉగ్రవాదుల రేఖాచిత్రాలు విడుదల



## మూడు ఉగ్రదాడుల్లో వీరి ప్రమేయం

**జమ్ము, ఆగస్టు 10:** జమ్ముకాశ్మీర్‌లోని కతువా జిల్లాలోని ఎగువ కొండప్రాంతాల్లో మట్టి ఇళ్లలో నక్కి ఉన్నట్లు భావిస్తున్న నలుగురు ఉగ్రవాదుల స్కెచ్‌లను పోలీసులు విడుదలచేసారు. వీరందరిపైనా 20 లక్షల రివార్డును కూడా ప్రకటించారు. వీరి కదలికలు తెలిసిన వ్యక్తులు వెంటనే సమాచారం ఇవ్వాలని వారి ఆచూకీ వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని అధికారులు ప్రకటించారు. గతజులై నెల 8వ తేదీ కతువా జిల్లాలోని మారమూల అటవీ ప్రాంతం మాచెదిలో ఆర్మీ పెట్రోలు వాహనంపై దాడిచేసారు. ఫలితంగా ఐదుగురు సైనికులు చనిపోయారు. వారిలో జూనియర్‌కమిషన్డ్ అధికారి కూడా ఉన్నారు.

జైషేముహ్మద్ గ్రూప్‌కు అనుబంధంగా పనిచేస్తున్న షాడోగ్రూప్ కాశ్మీర్ టైగర్స్ ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అధికా రులు గుర్తించారు. ఈ గ్రూప్‌సాయంతోనేజైషే ఉగ్రవాదులు భారత భూభాగంలోకి ప్రవేశిస్తు న్నట్లు కూడా నిర్ధారణ అయింది. దీనితో పోలీ సులు ఈ నలుగురు ఉగ్రవాదుల రేఖా చిత్రా లను విడుదలచేసారు. మల్హార్, బని, సియోజ్ దర్ అడవుల్లోని మట్టి ఇళ్లల్లో వీరు ఉంటున్నట్లు కూడా వెల్లడించారు. ప్రతి ఒక్కరిపైనా ఐదు లక్షల రివార్డు ఉందని ప్రకటించారు. నిర్దిష్టమైన సమాచారం ఇచ్చిన వారికి ఈ నగదు పురస్కారం అందచేస్తామనికతువా పోలీసులు తెలిపారు.

కతువా జిల్లాపరిస్థితి ఇలా ఉంటే దోడా జిల్లాలో గత జులై 15న దేశా అటవీప్రాంతంలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో నలుగురు కెప్టెన్‌తో సహా నలుగురు ఆర్మీ సిబ్బంది చనిపోయారు. అంతకుముందు జూన్ తొమ్మిదో తేదీ తొమ్మిది మంది ప్రయాణీకులు, ఏడుగురుయాత్రీకులు ఉగ్రమూకల దాడిలో చనిపోయారు. రియాసీ జిల్లాలో శివఖోరి దేవాలయంనుంచి తిరిగిస్తున్న బృందంపై ఉగ్రమూకలు కాల్పులుజరిపాయి. ఈ ఉగ్రవాదులే ఆ దాడుల్లోకూడా పాల్గొన్నట్లు భద్రతా దళాలు అనుమానించాయి. అందువల్లనే వీరి నిర్మూలనకోసం భద్రతా బలగాలు సమాయత్తం అయ్యాయి.



# హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వరదలు

## 128 రోడ్లుమూసివేత!

**సిమ్లా, ఆగస్టు 10 :** హిమాచల్ ప్రదేశ్‌ను మరోసారి భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ వర్షాలకు ఆసక్మిక వరదలు సంభవించాయి. పలుచోట్ల కొండచరియలు విరిగి పడ్డాయి. రాష్ట్రంలో సహాన్‌లో అత్యధికంగా 168.3 మిలీ.మీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో 168.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత సంధోల్‌లో 106.4 మి.మీ. నగ్రోటా సూరియస్‌లో 93.2 మి.మీల, దౌలకుమాన్‌లో 67 మి.మీ, జబ్బర్ హట్టిలో 53.2మి.మీ. కందగ హట్టిలో 45.6 వర్షపాతం నమోదైంది. భారీ వర్షానికి పలు ప్రాంతాలు అతులా కుతులమయ్యాయి. రోడ్లు పూర్తిగా దెబ్బ తిన్నాయి. వంతెనలు కొట్టుకుపోయాయి. విద్యుత్, నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఇక జాగ్రత్తగా సుమారు 128 రోడ్లను అధికారుల మూసివేశారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షా కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం హెచ్చ రించింది. శనివారం పలు ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు పడతాయని తెలిపింది.ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.మండి, సిర్మౌర్, సిమ్లా,కులు జిల్లాలల్లోని పలు ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వాతావరణ కేంద్రంహెచ్చరికలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, నదులు, వాగులు కొండ ప్రాంతాలక వెళ్లదని సూచించింది.కాగా 27 ఆగస్టు9 కురిసిన వర్షాలు కారణంగా సుమారు 100 మందికి పైగా మరణించారు. అదే విధంగా ర.842 కోట్లమేర నష్టంవాటిల్లినట్లు అధికారులు తెలిపారు.

# ఉగ్రతూటాలకు ఇద్దరు జవాన్ల బలి

**శ్రీనగర్, ఆగస్టు 10:** జమ్ముకాశ్మీర్‌లోని అనంత్ నాగ్ జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు సైనికులు ఉగ్ర తూటాలకు బలయిపోయారు. మరో జవాను, ఇద్దరు పౌరులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. అనంతనాగ్ జిల్లాలోని అహ్లాన్ గాదోల్‌లో ఈ ఎన్‌కౌంటర్‌ప్రారంభం అయిందని పోలీసులు తెలిపారు. ఉగ్రవాదులు భద్రతా దళాల పెట్రోలింగ్‌పై గురిపెట్టి కాల్పులు జరపడంతో ఇద్దరు సైనికులు చనిపోగా మరో జవాను గాయాల పాలయ్యాడు. ఆతనితోపాటే ఇద్దరు పౌరులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన కోకర్‌నాగ్ సబ్‌డివిజన్ అటవీ ప్రాంతంలో జరిగింది. ఆర్మీ ప్రత్యేక దళాలు వెనువెంటనే అప్రమత్తం అయి ఉగ్రవాదుల ఏరివేతను ముమ్మరంచేసారు. తాజాగా ప్రవేశించింది విదేశీ ఉగ్రవాదులని ఆర్మీ అధికారులు అనుమానిస్తున్నారు. కోకర్‌నాగ్ అటవీప్రాంతంలో గడచిన ఏడాదికాలంలో రెండో మేజర్ ఎన్‌కౌంటర్‌గా చెపుతున్నారు.

2023 సెప్టెంబరులో ఒక కమాండింగ్ అధికారి, మేజర్, డిఎస్‌పిలు ముగ్గురుచనిపోయారు. ఇదే అటవీప్రాంతంలో ఆ ఘోరం జరిగింది. అప్పటినుంచి ఈ ప్రాంతంపై భద్రతా బలగాలు దృష్టిసారించాయి. ఉగ్రవాదుల ఏరివేత ఏకైక లక్ష్యంగా ఈప్రాంతంలో భారీ ఎత్తున భద్రతా దళాలు గాలింపు చేపట్టాయి. ఉగ్రవాదులు అక్కడినుంచి పరారయి అహ్లాన్ గాదోల్ అటవీప్రాంతంలో నక్కినట్లు సైనిక అధికారులు అనుమానిస్తున్నారు.

# బిఆర్ఎస్‌తో బిజెపి చర్చలు అవాస్తవం

### మాజీ మంత్రి కెటిఆర్ చేసిన అరాచకాలు, అవినీతి అందరికి తెలుసు

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్



శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా చిట్‌చాట్‌లో కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మాజీ మంత్రి కెటిఆర్‌ను జైల్లో వేస్తారనే నమ్మకం ఉందని, ఆయన చేసిన అరాచకాలు, అవినీతి అందరికి తెలుసునని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా చిట్‌చాట్ నిర్వహించారు. నాతో సహా బిజెపి కార్యకర్తలను కెటిఆర్ హింసించి, జైల్లో వేసిన తీరును ఎవరూ మర్చిపోలేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డిపై నమ్మకం పోయిన రోజు నుంచి కాంగ్రెస్‌తో జరగబోయేది యుద్ధమే అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటైనా బిజెపి దాటిని తట్టుకోలేనంతగా యుద్ధం చేస్తామన్నారు. బిఆర్ఎస్‌తో బిజెపి చర్చలు తప్పులు సమాచారం అన్నారు. బిఆర్ఎస్ అవుట్‌డేట్ పార్టీ అన్నారు. కవిత బెయిల్‌కు, బిజెపికి ఏం సంబంధం అంటూ ప్రశ్నించారు. సిసోడియాకు బెయిల్ వస్తే బిజెపికి ఏం సంబందం అంటూ ప్రశ్నించారు. కోర్టు విషయాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదన్నారు. నిజాయితీగా పనిచేసే ఐఎఎస్‌లకు నేటికి పోస్టింగ్ ఇవ్వడం లేదన్నారు. బిఆర్ఎస్‌లకు కొమ్ముకాసిన ఐఎఎస్‌లకు మళ్లీ మంచి పోస్టింగ్‌లు ఇచ్చారన్నారు. కాంగ్రెస్‌కు, బిఆర్ఎస్‌కు తేడా లేకుండా పోయిందన్నారు. అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత చూరగొన్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి మధ్య మాత్రమే పోటీ ఉంటుందన్నారు.

హైదరాబాద్ చుట్టుపక్కల భూముల కొనుగోలు దందా బాధ్యతను కాంగ్రెస్‌కు నేతకు అప్పగించిందన్నారు. తమ్ముడి కోసమే రేవంత్‌రెడ్డి అమెరికాకు వెళ్లారనడం సరికాదని, రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలన్నారు. కాంగ్రెస్‌లో లుకలులకు మొదలయ్యాయన్నారు. పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బిజెపికి లేదన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారు. ఐదేళ్ల అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉంటుందన్నారు. అసదుద్దీన్ ఓవైసి ఎన్ని వక్ఫ్‌బోర్డు భూములను కాపాడాలో సమాధానం చెప్పాలన్నారు. వక్ఫ్‌బోర్డు భూములకు సంబంధించి ఎంత మంది పేద ముస్లింలకు ఇచ్చారో చెప్పగలరా? అంటూ ప్రశ్నించారు. ప్రైవేటు భూములు కూడా చాలా చోట్ల వక్ఫ్‌బోర్డులో ఉన్నాయన్నారు. పూర్తి విచారణ చేస్తే వివరాలు బయటకు వస్తాయన్నారు. హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంటుందని, హైకమాండ్ నిర్ణయమే మాకు శిరోధార్యం అన్నారు.

# హైదరాబాద్‌లో డిఆర్ఐ అధికారులకు చిక్కిన డ్రగ్స్ స్మగ్లర్లు

### రూ.60 లక్షల విలువైన మూడు కిలోల ఎపిడ్రిన్ స్వాధీనం



డిఆర్ఐ అధికారులు పట్టుకున్న ఎపిడ్రిన్

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి భారీగా రసాయన డ్రగ్స్ పట్టుబడ్డాయి. హైదరాబాద్ నుంచి న్యూజీలాండ్‌కు కొరియర్‌లో మూడు కి లోల రసాయన డ్రగ్ ఎపిడ్రిన్‌ను ప్యాకెట్లలో పౌడర్ రూపంలో భద్రపరిచి పంపేందుకు సిద్ధమవుతుండగా డైరక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు సైబరాబాద్ పరిధిలోని రాయదుర్గం వద్ద దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. హైదరాబాద్ డిఆర్ఐ జోనల్ యూనిట్ అధికారు లు ఈ దాడులు నిర్వహించారు. ఈ డ్రగ్ హైదరాబాద్ శివార్లలోని పారిశ్రామిక వాడలో తయారైనట్లు గుర్తించారు. ఇది ఎక్కడ తయారైందనే దానిపై ఆరా తీస్తున్నారు. పట్టుబడ్డ స్మగ్లర్లను డిఆర్ఐ అధికారులు రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు. వీరు అంతరాష్ట్ర స్మగ్లర్లుగా భావిస్తున్నారు.

# మేయర్ విజయలక్ష్మి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోటోలు మార్ఫింగ్ చేసిన నేరగాడి అరెస్టు



ఫోటోలు మార్ఫింగ్ చేసిన నేరగాడు చామకూర లక్ష్మణ్

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** గత నెలలో జరిగిన బోనాల ఉత్సవాలలో బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం వద్ద నగర మేయర్ విజయలక్ష్మి, బిసి సంక్షేమం, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరైన సందర్భంగా జరిగిన తొక్కిసలాట తాలూకు ఫోటోలను, వీడియోను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి సోషల్ మీడియా లో పోస్టింగ్ చేసిన సైబర్ నేరగాడిని హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా అతని వద్ద నుంచి మార్ఫింగ్ చేసిన ఫోటోలతో పాటు వీడియోలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను హైదరాబాద్ సైబర్ క్రైం కవిత శనివారం మీడియాకు వెల్లడించారు. నగర శివార్లలోని ఫీర్జాదిగూడకు చెందిన చామకూర లక్ష్మణ్ (29) వృత్తిరీత్యా ఫోటోగ్రాపర్. అయితే ట్విటర్‌లో ఎక్స్ లో నిజమేనయ్య 1 పేరిట ఒక ఖాతాను లక్ష్మణ్ ప్రారంభించాడు. బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం వద్ద బోనాల సందర్భంగా నగర మేయర్ విజయలక్ష్మి, బిసి సంక్షేమం, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకాగా ఆ సందర్భంగా చిన్నపాటి తొక్కిసలాట జరిగింది. దీనిని అధికారులు వెంటనే చక్కదిద్దారు. అయితే ఈ అంశం కొంత దుమారం రేపింది. దీని తాలూకు ఫోటోలు, వీడియోలు మీడియాలో వచ్చా యి. అయితే ఈ ఫోటోలు, వీడియోలను లక్ష్మణ్ సేకరించి అసభ్యకకంగా మార్ఫింగ్ చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్టింగ్ చేశాడు. దీంతో పాటు పలు వాట్సాప్ గ్రూపుల్లో వుంచాడు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాంలో వుంచాడు. ఇది వైరల్ అవడంతో దీనిపై ఆగ్రహించిన మేయర్ విజయలక్ష్మి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు ఈ నేరానికి పాల్పడింది చామకూర లక్ష్మణ్‌గా నిర్ధారించారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఇత న్ని కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు నిర్ణయించారు. ఇతని సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు.

# ‘మెఘా’ను బ్లాక్‌లిస్టులో పెట్టండి

### ఆ సంస్థ వ్యవహారాలపై సిబిఐ విచారణ జరపాలి

### సుంకిశాల ప్రాజెక్టు బాధ్యత ఆ సంస్థదే

### మెఘాను కాపాడేందుకే గత, ప్రస్తుత పాలకుల యత్నం

### ఆరోపణలను ఆధారాలతో నిరూపిస్తా

### బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



శనివారం అసెంబ్లీ మీడియా హాల్‌లో మాట్లాడుతున్న బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** సుంకిశాల ప్రాజెక్టులో ప్రమాదం ఈనెల 2వ తేది ఉదయం 6 గంటలకు జరిగిందని, ఆ సమయంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాద ఘటనను ప్రభుత్వం ఎందుకు బయట పెట్టలేదని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం అసెంబ్లీ మీడియా హాల్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటన జరిగినట్లు ప్రభుత్వానికి సమాచారం లేదా? సమచారం లేదంటే అసలు ప్రభుత్వం పనిచేస్తున్నట్లా? నిద్దపోతున్నట్లా? ఇది సర్కారుకు సిగ్గుచేటు అన్నారు. ప్రమాదం జరిగిన రోజు ఉదయం 6గంటలకు షిఫ్టు ముగించుకుని కార్మికులు పంపుహౌజ్ నుంచి బయటకు వచ్చేశారన్నారు. ఒక అరగంట ముందు ఈ ప్రమాదం జరిగి ఉంటే వందలాది ప్రాణాలకు నష్టం జరిగిలేదన్నారు. నాసిరకం నిర్మాణం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు చెప్తున్నట్లు తెలుస్తోందన్నారు. గత ప్రభుత్వం తప్పిదం వల్లే ఈఘటన జరిగిందని మంత్రులు భట్టి, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌లు చెప్పారన్నారు. మరి గత ప్రభుత్వం తప్పిదాలను సరిచేస్తారనే కూడా ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లే గెలిపిచింది. మరి కాంగ్రెస్ సర్కారు ఈ ప్రాజెక్టు నిర్మాణ నాణ్యతను పర్యవేక్షించలేదన్నారు. ఈప్రాజెక్టు మున్సిపల్ శాఖ పరిధిలోకి వస్తుంది. ఈ శాఖను స్వయంగా సిఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. మరి సుంకిశాల ప్రాజెక్టులు పనులు ఎలా సాగుతున్నాయి? అందులో నాణ్యతా పరమైన లోపాలు ఉన్నాయన్న అంశాలపై ఎందుకు సమీక్షించ లేదన్నారు. సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణం సంస్థకు 2021లో మెఘా ఇంజనీరింగ్ సంస్థ టెండరులో దక్కించుకుందన్నారు. రూ.1450 కోట్ల ప్రారంభమైన అంచనాను రూ.2215 కోట్లకు పెంచిందన్నారు.

సుంకిశాల ప్రాజెక్టు నిర్మిస్తున్న మెఘా ఇంజనీరింగ్ సంస్థ తనంత తానుగా గేట్లు అమర్చి సొరంగం ఓపెన్ చేస్తుంటే జలమండలి ఇంజనీర్లు ఎందుకు పర్యవేక్షించలేదన్నారు. అంటే అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కు అయ్యారా? ప్రమాద విషయాన్ని సదరు ఇంజనీరింగ్ సంస్థ ప్రభుత్వానికి సమాచారం ఇవ్వలేదన్నారు. మెఘా ఇంజనీరింగ్ సంస్థ ఇంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడానికి కారణం ఏమిటని, మెఘా సంస్థది ముమ్మాటికీ క్రిమినల్ నిగ్లిజెన్సీ అన్నారు. నాడు బిఆర్ఎస్, నేడు కాంగ్రెస్ పాలకులు ఎవరైనా మెఘాకు దాసోహం అంటున్నారన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు నాది కాదు అంటే నాది కాదు అంటూ గేమ్ ఆడుతున్నాయన్నారు. ఈ రెండు ప్రభుత్వాలకు ప్రాజెక్టులపై ప్రేమ కంటే వాటి ద్వారా వచ్చే కమిషన్లపై ఆసక్తి ఎక్కువ అన్నారు. అందుకే కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. మెఘా ఇంజనీరింగ్ సంస్థ కాళేశ్వరం ప్రాజెక్టులోన అవినీతికి పాల్పడిందని ఆరోపించిన కాంగ్రెస్ సర్కారు ఆ కంపెనీని ఎందుకు బ్లాక్ లిస్టులో పెట్టలేదని ప్రశ్నించారు. మెఘా ఇంజనీరింగ్ సంస్థపై చర్యలు తీసుకుంటే ఇప్పుడు నఈ ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు.

మొన్న అమృత్ స్కీంలో కేంద్రం ఇచ్చిన నిర్మాణ పనులను కూడా రేవంత్ సర్కారు మెఘా ఇంజనీరింగ్ సంస్థకే కట్టబెట్టారన్నారు. కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు కూడా ఈ సంస్థకే ఇస్తారట. అంటే నాసిరకం పనులు చేస్తూ తప్పిదాలకు పాల్పడుతున్న మెఘా కంపెనీకే కాంట్రాక్టులు ఎందుకు ఇస్తున్నట్లు, కమిషన్ కోసమే కదా అన్నారు. వందశాతం అంచనా వ్యయాన్ని పెంచి మరీ మెఘా కంపెనీకి కాంట్రాక్టులు ఇస్తూ భారీగా కమిషన్లు తీసుకుంటూ గత బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ సర్కారు నడుస్తుందన్నారు. సుంకిశాల ఘటనపై సిఎం స్పష్టత ఇవ్వాలని, మెఘా సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టాని, తక్షణమే న్యాయపరమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# పాఠశాల స్థాయిలో పెరుగుతున్న బాలికల డ్రాపౌట్స్!

### 6 నుంచి 10 వరకు కొనసాగుతున్న వైనం

### డిగ్రీ, పిజిల్లో మాత్రం బాలుర కంటే బాలికల సంఖ్యే ఎక్కువ

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలికల డ్రాపౌట్స్ పెరుగుతున్నాయి. 1 నుంచి 5 వ తరగతి వరకు చేరిన పిల్లల్లో 10వ తరగతి వరకు కొనసాగడం లేదు. వారిలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు డ్రాపౌట్స్ కొనసాగుతున్నాయి. 1వ తరగతిలో 10 మంది చేరితే.. 10వ తరగతి వరకు వారిలో 6 నుంచి 7 మంది మాత్రమే ఉంటున్నారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఇటు బాలురల్లో గానీ.. బాలికల్లో గానీ డ్రాపౌట్స్ ఉండటం చాలా అరుదుగా ఉంటుండగా.. 6వ తరగతి నుంచి డ్రాపౌట్స్ క్రమంగా పెరుగుతున్నాయి. అది 9, 10వ తరగతులకి పెరుగుతోంది. రాష్ట్రంలోని గత 5 సంవత్సరాల్లో పాఠశాలల్లో చేరిన విద్యార్థినుల ప్రవేశాలను పరిశీలిస్తే ఇదే అర్థం అవుతోంది. 2019-20 విద్యా సంవత్సరంలో 1 నుంచి 5వ తరగతి వరకు 14,90,983 మంది ఉంటే.. 6 నుంచి 8వ తరగతి వరకు 8,37,755 మంది ఉన్నారు. ఇక 9, 10వ తరగతుల్లో 5,34,684 మంది ఉన్నారు. 5వ తరగతి వరకు ఉన్న వారిలో 10వ తరగతి వరకు వచ్చే నాటికి సగం మంది కూడా ఉండటం లేదు. ఏదో రూపంలో డ్రాపౌట్స్ పెరుగుతున్నాయి. ఇక 2020-21లో 1 నుంచి 5వ తరగతి వరకు 14,49,369 మంది విద్యార్థినులు ఉండగా.. 6 నుంచి 8వ తరగతి వరకు 8,66,417 మంది.. 9, 10వ తరగతుల్లో 5,46,364 మంది బాలికలునానరు. ఇక 2021-22 విద్యా సంవత్సరంలో 1 నుంచి 5వ తరగతి వరకు 14,03,321 మంది బాలికలు ఉంటే.. వారిలో 6 నుంచి 8వ తరగతి వరకు 8,58,437 మంది ఉన్నారు. ఇక 9, 10వ తరగతులకి 5,45,726 మంది మిగిలారు. 2022-23 విద్యా సంవత్సరంలో 1 నుంచి 5వ తరగతి వరకు 13,99,876 మంది ఉండగా.. 6 నుంచి 8వ తరగతి వరకు 8,56,405 మంది ఉన్నారు. 9, 10వ తరగతులప్పటికీ వారిలో 5,29,460 మంది మిగిలారు. గత ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో 1 నుంచి 5వ తరగతి వరకు 14,22,743 మంది ఉండగా.. 6 నుంచి 8వ తరగతి వరకు 8,82,939 మంది ఉన్నారు. 9, 10 తరగతుల్లో 5,40,901 మంది విద్యార్థునులు ఉన్నారు. 1వ తరగతిలో చేరిన విద్యార్థినులందరూ కూడా 10వ తరగతి వరకు కొనసాగడం లేదు. ఇక ఉన్నత విద్య వరకు వస్తే.. అంటే డిగ్రీ, పీజీ కోర్సుల్లో చేరుతున్న వారిలో బాలుర కంటే బాలికలే ఎక్కువగా ఉంటున్నారు. బీఈడీ వంటి కోర్సుల్లో అయితే సుమారు 80 శాతం వరకు మహిళలే ఉంటున్నారు. పీజీలో చేరే వారిలో కూడా బాలుర కంటే బాలికలే ఎక్కువగా ఉంటున్నారు.

# డార్క్ వెబ్‌సైట్‌లో మాదకద్రవ్యాలను ఆర్డర్ చేసిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

### టెక్నికల్ వింగ్ సహాయంతో దాడిచేసి పట్టుకున్న టి.నాబ్

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు నడుం బిగించిన తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) తొలిసారిగా డ్రగ్స్‌కు బానిసగా మారి డార్క్ వెబ్‌సైట్ ద్వారా దానిని కొనుగోలు చేసిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను టెక్నికల్ వింగ్ సహాయంతో దాడిచేసి పట్టుకుంది. ఈ సందర్భంగా డ్రగ్స్ ఆర్డర్ చేసిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు కౌన్సిలింగ్ ఇచ్చి పునరావాస కేంద్రానికి తరలించింది. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ డైరక్టర్ సందీప్ శాండిల్యా శనివారం మీడియాకు వెల్లడించారు. ఖమ్మం పట్టణానికి చెందిన ఓ యువ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కొంత కాలంగా మాదక ద్రవ్యాలకు బానిసగా మారాడు. తన అవసరాలకు డార్క్ వెబ్ సైట్ ద్వారా మాదరద్రవ్యాలను గత జులై నెల 31వ తేదీన ఆర్డర్ చేస్తున్నాడు. ఈ విషయాన్ని టి.నాబ్ టెక్నికల్ వింగ్ పసిగట్టింది. డార్క్ వెబ్‌సైట్ ద్వారా మాదకద్రవ్యాలకు బానిసలుగా మారిన వ్యక్తులు తమకు కావలసిన డ్రగ్స్‌ను ఆర్డర్ చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న టి.నాబ్ టెక్నికల్ వింగ్ ఆ వెబ్‌సైట్‌పై నిఘా వుంచగా ఖ మ్మం పట్టణానికి చెందిన ఓ యువ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తనకు అవసరమైన డ్రగ్స్‌ను ఆర్డర్ చేసిన విషయం తెలిసింది.



డార్క్ వెబ్ ద్వారా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు చేరిన డ్రగ్‌ను పట్టుకున్న టి.నాబ్ అధికారులు.

దీనిపై నిఘా వుంచగా అస్సాం నుంచి కొరియర్ లో ఖమ్మం పట్టణానికి కొరియర్‌లో డ్రగ్స్ ఈ నెల ఎనిమిదవ తేదీన చేరింది. దీనిపై పక్కా సమాచారం సేకరించిన టి.నాబ్ అధికారులు ఖమ్మం పోలీసులకు సమాచారమందింది దాడి చేయాలని ఆదేశించారు. టి.నాబ్ అధికారుల ఆదేశాల మేరకు ఖమ్మం టూ టౌన్ పోలీసులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఇంటివద్దకు కొరియర్ రాగానే దా డిచేసి పట్టుకున్నారు. అనంతరం సదరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి పునరావాస కేంద్రానికి తరలించారు. కాగా ఈ డ్రగ్స్ అస్సాం నుంచి పంపిన వారి కోసం ఆరాతీయసాగారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన రేషన్ బియ్యం, గోధుమల స్మగ్లర్లు

### భారీగా సరకులు పట్టివేత

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** సామాన్యులకు ప్రభుత్వం ఉచితంగా అందించే రేషన్ బియ్యంతో పాటు గోధుమలను ఆయా ప్రాంతాలలోని లబ్దిదారులతో పా టు స్థానిక రేషన్ డీలర్ల నుంచి తక్కువ ధరకు కొంటు ఆనక వాటిని బడా వ్యాపారులకు, ఇతర రాష్ట్రాలలోని వేరే వర్తకులకు ఎక్కువ ధరకు అమ్ముతున్న ముగ్గురు స్మ గ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 14 క్వింటాళ్ల బియ్యంతోపాటు 15 క్వింటాళ్ల గోధుమలను జప్తు చేశారు. దీనికి సం బంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీంద్ర శనివారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలో ని చాంద్రాయణగుట్టకు చెందిన మహమ్మద్ రిజ్వాన్ (28), ఉప్పు గూడకు చెందిప రజనీకాంత్ అలియాస్ చిన్నా (42), అదే ప్రాంతానికే చెందిన రాజేశ్వర్ అలియాస్ రాజు (44)లు కొంతకాలంగా రేషన్ బియ్యంతో పాటు గోధుమల ను స్మగ్లింగ్ చేయసాగారు. వాస్తవానికి రిజ్వాన్ ఓ కారు డ్రైవర్. ఇందులో ఆశించినంతగా సంపాదన లేకపోవడంతో అడ్డదారి తొక్కాడు. ఈ క్రమంలో తనకు పరిచయం వున్న రజనీకాంత్, రాజేశ్వర్‌లతో కలిసి రేషన్ బియ్యం, గోధుమలకు ఆయా ప్రాంతాలకు చెందిన వ్యక్తులతో పాటు రేషన్ డీలర్ల నుంచి తక్కువ ధరకు కొంటూ వాటిని చాంద్రాయణగుట్టకు చెందిన ఫతే అలియాస్ చిన్న, ఫక్రూ, ఛత్రినాకకు చెందిన సాయి, ఉప్పుగూడకు చెందిన కిరణ్‌లకు ఎక్కువ ధరకు అమ్మసాగారు. ఈ నలుగురు తాము సేకరించిన బియ్యం, గోధుమలను ఇతర రాష్ట్రాలకు మరింత ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. కాగా వీకి గోల్‌మాల్ వ్యవహారాలపై పక్కా సమాచారం అందుకు న్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదనపు డిసిపి అందె శ్రీనివాస్‌రావు నేతృత్వంలో శుక్రవారం రాత్రి ముగ్గురి ఇళ్లపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భం గా 14 క్వింటాళ్ల బియ్య ంతో పాటు 15 క్వింటాళ్ల గోధుమలను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను, రేషన్ బియ్యం, గోధుమలను తదుపరి విచారణ నిమిత్తం చాం ద్రాయణగుట్ట పోలీసులకు అ ప్పగించారు. కాగా ఈ కేసులో రేషన్ బియ్యం, గోధుమలను కొంటున్న ఫతే అలియాస్ చిన్న, ఫక్రూ, సాయి, కిరణ్‌లు పరారీలో వున్నా రు. వీరి కోసం గాలిస్తున్నారు. ఈ దాడుల్లో పౌర సరఫరాల అధికారులు కూడా పాల్గొన్నారు.



టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడ్డ రేషన్ బియ్యం, గోధుమల స్మగ్లర్లు


# స్థానికసంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేంతవరకు పోరాటం: ఎంపి ఆర్.కృష్ణయ్య

### గ్రామ, మండల స్థాయిలో ఉద్యమాలు చేయాలి

### ఇందిరాపార్కు వద్ద బిసి సత్యాగ్రహ దీక్ష

### హాజరైన ఎంపి రవిచంద్ర, బిసి సంఘాల ముఖ్యనాయకులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 10, ప్రభాతవార్త:** స్థానికసంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు ఇచ్చేంతవరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపు నిచ్చారు. ఒక వేళ ఇవ్వకపోతే రాష్ట్రంలో అల్ల కల్లోమేని అన్నారు. మిలిటెంట్ పోరాటం చేసైనా సరే బీసీలకు రావాల్సి న వాటాను సాధించుకునేలా ముందుకు సాగాల్సి న సమయం ఆసన్నమైంద న్నారు. శనివారం ఇందిరాపార్కు వద్ద బీసీ జనసభ, హిందూ బీసీ మహాసభ, సామాజిక న్యాయపార్టీ, ఆలిండియా ఓబీసీ జాక్ తదితర బీసీ సంఘాల ఆధ్వర్యంలో ‘సమగ్రకులజనగణన, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్‌ల సాధన’ కోసం ‘బీసీ సత్యాగ్రహ దీక్ష’ కార్యక్రమం బీసీ జనసభ అధినేత, తెలంగాణ ఉద్యమనేత రాజారాంయాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బీసీలకు రావాల్సి న రిజర్వేషన్‌లు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఉద్యమాలను విచ్ఛిన్నం చేయాలని చూస్తోంద న్నారు. బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే మంచి సమయం అని, అన్ని రాజకీయ పార్టీలు ఏకమైతే రిజర్వేషన్‌లు సాధ్యమవుతుందని, సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఉన్న రెండు కోట్ల మంది బీసీలకు వ్యతిరేకంగా వెడితే మాత్రం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో, ప్రత్యేక తెలంగాణలో కూడా బీసీలకు అన్యాయమే జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ వాదాన్ని మరింత బలోపేతం చేయాల్సి న అవసరం ఉందని, బీసీలంతా తిరుగుబాటు చేయాలని, గ్రామస్థాయి నుంచి ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్‌ల సాధన కోసం అన్ని పార్టీలు ఐక్యం కావా లన్నారు. గ్రామస్థాయినుంచి బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడే విధంగా చేయాలని, బీసీల ఉద్య మం నడుస్తున్న సమ యంలో తెలంగాణ ఉద్యమం వచ్చిందని గుర్తు చేశారు. చట్టసభల్లో రిజర్వేషన్‌ల సాధన, అన్ని రంగాల్లో రిజర్వేషన్‌ల కోసం ముం దుంటానన్నారు. రిజర్వేషన్‌ల సాధన కోసం చేపట్టే ఉద్యమంలో తమ పార్టీలో పూర్తిస్థాయి స్వేచ్ఛ తమ అధినేత కెసిఆర్ ఇచ్చారన్నారు. శాసనమండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తనకు బీసీ వర్గాల తర్వాతే సిఎం రేవంత్‌రెడ్డి అని స్పష్టం చేశారు. బీసీల రిజర్వేషన్‌ల సాధన కోసం పదవులను త్యాగం చేయడానికి కూడా సిద్ధంగా ఉండాలన్నారు. మాజీ ఎమ్మెల్యే దాసం వినయభాస్కర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్‌లు ఇచ్చేంతవరకు పోరాటం చేయాలన్నారు. రిజర్వేషన్‌ల సాధన కోసం చేసే ఆందోళనలు గ్రామ, మండలస్థాయిలో జరగాలన్నారు. రాజ్యసభ సభ్యుడు ఒద్దిరాజు రవిచంద్ర, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ సాహిత్యఅకాడమి పూర్వ ఛైర్మన్ జూలూరి గౌరీశంకర్, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా తదితరులు పాల్గొని ప్రసంగిం చారు. కాగా ఉదయం నుంచి సాయంత్రం సత్యాగ్రహదీక్షలో పాల్గొన్న మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, రాజారామ్‌యాదవ్ సహాయ పలువురికి ఎంపి ఆర్.కృష్ణయ్య నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు.



బిసి సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న ఎంపిలు ఆర్.కృష్ణయ్య, రవిచంద్ర, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

# పంట రుణ మాఫీ ఏర్పాట్లు షురూ

### నిధుల సమీకరణలో ఆర్థిక శాఖ

### 13న మరో రూ.3 వేల కోట్ల అప్పు

### మూడోదఫా రూ.2 లక్షల రుణాలకు జమ

### ఇప్పటికే అందుబాటులో రూ.8 కోట్లకుపైగా నిధులు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** పంట రుణాల మాఫీ విషయంలో కాంగ్రెస్ సర్కార్ ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే రెండు విడతలుగా రుణాను మాఫీ చేసిన ప్రభుత్వం ఇప్పుడు మూడో విడత మాఫీకి సిద్ధమైంది. ఇందుకు అవసరమైన నిధుల సేకరణ ప్రక్రియలో నిమగ్నమైంది. గత వారం 3 వేల కోట్ల రూపాయలను బాండ్ల తనఖా ద్వారా సేకరించిన ప్రభుత్వం తాజాగా ఈ నెల 13వ తేదీన మరో 3 వేల కోట్ల రూపాయలను సేకరించే పనిలో ఉంది. ఇప్పటి వరకూ రెండు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 16.29 లక్షల మంది రైతుల పంట రుణాలను మాఫీ చేసింది. 1.50 లక్షల రూపాయల వరకూ ఉన్న రుణాలకు సంబంధించి 12,298 కోట్ల రూపాయలను జమ చేసింది. తాజాగా మూడో విడతగా ఈ నెల 15వ తేదీ లోపు మిగిలిన రుణాలను మాఫీ చేయనుంది. రాష్ట్రంలో 2 లక్షల రూపాయల వరకూ ఉన్న రుణాలను మాఫీ చేసే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా అందుకు అవసరమైన నిధులను సమకూర్చేందుకు ఏర్పాట్లు షురూ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఇంకా మిగిలి ఉన్న 2 లక్షల రూపాయల వరకూ ఉన్న రుణాలను మాఫీ చేసేందుకు అవసరమైన నిధుల సమీకరణలో నిమగ్నమైంది. దీని నిమిత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను ఆర్థిక శాఖ ఇప్పటికే అందుబాటులో ఉంచినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఇందుకు గాను ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్‌బిఎం)కు లోబడి వివిధ ఆర్థిక సంస్థల వద్ద అప్పులను సేకరిస్తోంది. ఈవిధంగా రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టడం ద్వారా గత వారం ఆర్థిక శాఖ 3 వేల కోట్ల రూపాయలను సమకూర్చుకుంది. ఈ వారం బహిరంగ మార్కెట్‌ల్లో బాండ్ల వేలం ద్వారా మరో 3 వేల కోట్ల రూపాయల మేర అప్పులను సేకరించనుంది. ఈ మేరకు ఈ మొత్తానికి అవసరమైన బాండ్లను రిజర్వ్ బ్యాంకు ద్వారా ఆర్థిఖ శాఖ జారీ చేసింది. 1,000 కోట్ల రూపాయల విలువైన బాండ్లను 11, 14, 21 సంవత్సరాల కాలానికి విడుదల చేవారు. ఈ నెల 13న వీటిని బహిరంగ మార్కెట్లో ఆన్‌లైన్ వేదికగా వేలం వేయనున్నారు. ఈ వేలం అనంతరం 3 వేల కోట్ల రూపాయలు ఖజానాకు జమ కానున్నాయి.

11-8P□g7exHMNWJQE.qxd:11-8P□g7exHMNWJQE.qxd 01/01/01 8:48 AM Page 1





ప్రజాభవన్‌లో శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి

## జల విద్యుత్ యూనిట్లలో గరిష్ట ఉత్పత్తి

### బొగ్గు నిల్వలు అందుబాటులో ఉంచాలి

### డిప్యూటీ సిఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని జల ప్రాజెక్టుల్లో గరిష్ట స్థాయిలో విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని ఆ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఇదే సమయంలో థర్మల్ ప్రాజెక్టుల్లో కనీసం 17 రోజులకు సరిపడా విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన వివరాలను ప్రతీ వారం రాష్ట్రంలోని అన్ని యూనిట్ల నుండి పంపించాలన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నిబద్ధతతో పనిచేయాలని స్పష్టం చేశారు.

రోజుకు 24 గంటల చొప్పున వారం రోజులూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేలని చెప్పారు. విద్యుత్ ఉత్పాదన, సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉండే మాదిరిని తెలిపారు. నిర్ణీత లక్ష్యాలను సాధించేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. సకాలంలో తగిన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లనే గతంలో శ్రీశైలం, జూరాల తదితర విద్యుత్ యూనిట్లలో సాంకేతిక సమస్యలతో నష్టపడటం జరిగిందని పేర్కొన్నారు. అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని తెల్పిచెప్పారు. యూనిట్లను సంబంధించిన సిఇఓ నిర్లక్ష్యం వహిస్తే రాతపూర్వకంగా వివరణ తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో, జెన్కో అధికారులు పాల్గొన్నారు.

## కవులు సాహితీవేత్తలకు ఆలోచనాశక్తి ఎక్కువ

### ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం



సభలో ప్రసంగిస్తున్న సినీనటుడు బ్రహ్మానందం, విహారి, భూమయ్య, రఘురామ్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 10, ప్రభాతవార్త :** కవులు, రచయితలు, సాహితీవేత్తలకు ఆలోచనా ఊహాశక్తి ఎక్కువని, సమాజంలో జరుగబోయే వాటిని ముందుగానే పసికట్టి తమ రచనల్లో పొందుపరిచి పాఠకులకు అందజేస్తారని ప్రముఖ హాస్యనటుడు డా. బ్రహ్మానందం అన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, అజో-విభొ-కందాళం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన ఆచార్య ఎల్చూరి మురళీధరరావు రచించిన 'వాఙ్మయ చరిత్రలో కొన్ని వ్యాసఘట్టాలు, విశే షాంశాలు పుస్తక పరిచయ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బ్రహ్మానందం రచయిత చరిత్రలో అన్వేషించిన ఎన్నో విషయాలను పాఠకులకు అందిం చారని కొనియాడారు. ఆచార్య అప్పా జోస్యుల సత్యనారాయణతో వేదికను పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు గా జె.ఎస్.మూర్తి (విహారి), జి.గిరిజా మనోహరబాబు, డా. పి.ప్రభాకర్, డా. ఎల్చూరి మురళీధరరావు, కిన్నెర కార్యదర్శి మద్దాళి రఘురామ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఈ సీజన్ నుంచే సన్నవడ్లకు బోనస్

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఈ వానాకాలం పంట సీజను నుండే సన్న రకం వడ్లకు బోనస్‌ను అందచేస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. రైతులతో శనివారం జరిగిన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రైతు రుణ మాఫీ, రైతు భరోసా, వరి పంటకు బోనస్ తదితర ప్రభుత్వ పథకాలకు సంబంధించి రైతుల నుండి సలహాలు, సూచనలను సేకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని మరో నాలుగు జిల్లాల్లో రైతుల నుండి మరిన్ని వివరాలు, సూచనలు, అభిప్రాయాలను సేకరించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన తదుపరి అర్హులైన రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామన్నారు. ఈ వానాకాలం పంటలకు గాను క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వనున్నట్లు చెప్పారు. వరి పంట కంటే అధిక ఆదాయం వచ్చే ప్రత్యమ్నాయ పంటలు పండించేందుకు రైతులు మొగ్గు చూపాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో రైతులు అధిక మోతాదులో యూరియా, పురుగుల మందుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. అలాగే రాష్ట్రంలోని అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇక రుణ మాఫీకి సంబంధించి మూడో విడత నిధులను ఈ నెల 15వ తేదీన విడుదల చేస్తామని వివరించారు. పామాయిల్ తోటలు సాగుకు ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహాన్ని కల్పిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా 55 వేల రూపాయల మేర సబ్సిడీని అందచేస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వర్గీకరణపై సుప్రీం తీర్పును అడ్డుకోండి

### పలువురు ఎంపిలకు పోరాట సమితి ఛైర్మన్ జి.చెన్నయ్య విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అడ్డుకోవాలని ఢిల్లీలో కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ



ఢిల్లీలో పశుపతికుమార్ పరాస్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న జి.చెన్నయ్య తదితరులు

సభ్యుడు పశుపతికుమార్‌పరాస్‌కు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం ఢిల్లీలో పోరాట సమితి ఛైర్మన్ జి.చెన్నయ్య ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం పశుపతికుమార్ పరాస్‌కు వినతిపత్రాన్ని సమర్పించింది. అలాగే ప్రతినిధి బృందం పలువురు దళిత ఎంపిలను కలిసి వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జి.చెన్నయ్య మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా, ఆర్టికల్ 341కు విరుద్ధంగా సుప్రీంకోర్టు వర్గీకరణపై తీర్పు ఇచ్చిందని ఆరోపించారు. ఈ తీర్పుకు వ్యతిరేకంగా పోరాట సమితి న్యాయ పోరాటం, ప్రజాపోరాటం చేస్తుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై న్యాయపోరాటం చేస్తామని జి.చెన్నయ్య హెచ్చరించారు.

# కుక్కల దాడి మృతులకు రూ.5లక్షల పరిహారం చెల్లించాలి

### గాయపడిన వారికి రూ.50 వేలు ప్రకటించాలి

### వీధికుక్కల బెడద నివారణకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి

### స్థానిక సంస్థలను డిమాండ్ చేసిన టిపిసిసి వైస్‌ఛైర్మన్ నిరంజన్

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** వీధి కుక్కలను నియంత్రించే బాధ్యత నిర్వహణలలో స్థానిక సంస్థలు విఫలమవుతున్నాయని టిపిసిసి వైస్‌ఛైర్మన్, ఎలక్షన్ కో ఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ జి. నిరంజన్ వ్యాఖ్యానించారు. వీధికుక్కల దాడిలో మరణించిన వారికి రూ. 5 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు నష్టపరి హారాన్ని స్థానిక సంస్థలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గాంధీ భవన్‌లో శనివారం మీడియాతో మాట్లాడుతూ వీధికుక్కలను నియంత్రించే బాధ్యత గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్‌లకే అని ఆయన స్పష్టం చేశారు. వీధి కుక్కల నివారణకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆయన సూచించారు. వరంగల్ ఎంజిఎం ఆవరణలో ఒక పసికందును కుక్కలు మగ? ఆడ? గుర్తించని విధగా పీక్కొని తినడం హృదయ విదారకరమైన సంఘటన అని ఆయన అన్నారు. ఆసుపత్రి ఆవరణలోని రక్షక సిబ్బంది ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఈ విషయంలో వెంటనే కఠినంగా చర్యలు చేపట్టాలని కోరుతూ లేఖరాశానని నిరంజన్ తెలిపారు. జూలై 12న కృష్ణగౌడ్ అనే నాలుగు సంవత్సరాల బాలుడు కుక్కల దాడిలో చికిత్స పొందుతూ చనిపోయాడని గుర్తుచేశారు. నార్సింగ్‌పద్ధిలో ఏడు సంవత్సరాల భరత్ అనే దివ్యాంగుడు కుక్కల



దాడిలో గాయపడి చికిత్స పొందుతున్నారని నిరంజన్ వేదన చెందారు. జిహెచ్ఎంసి పరిధిలో ఆగస్టు1న బాలానగర్లో వీధికుక్కలు 21మంది పిల్లలను గాయపరిచిందని జాబితా వివరించారు. ముషీరాబాద్‌లో 75 సంవత్సరాల వృద్దురాలి కడుపునే తినేసి చంపినాయని నిరంజన్ వివరించారు. ఆగస్టు 2న హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా అధికారులు ఏ చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు.

# గిరిజన గ్రామాల్లో కనీస సదుపాయాలు కరవు

### సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** తెలంగాణాలో ఆదివాసీలతో పాటు గిరిజన గ్రామాల్లో కనీస సదుపాయాలు లేని పరిస్థితి దయనీయంగా తయా రైందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. శనివారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయనన్నారు. ఆదివాసి దినోత్సవ రోజున ఆసిఫాబాద్ జిల్లాలో బండగూడ గ్రామంలో కడుపులో కవలలతో ఓ గర్భిణీ మహిళ పురిటి నొప్పులతో రెండు కిలోమీటర్లు నడిచి నరక యాతన అనుభవించిందన్నారు. రహదారులు లేకపోవడంతో కిలోమీటరు దూరం నడిచి ప్రసవించగా శిశువు మృతి చెందిందన్నారు. మంచిర్యాల జిల్లా నెన్నెల గ్రామంలో కోణంపేట గ్రామానికి చెందిన జస్వంత్ అనే బాలుడు అనారోగ్యానికి గురై, ఆసుపత్రికి ఎడ్లబండి మీద తరలిస్తుండగా మరణించారన్నారు. ఇలాంటి ఘటనలు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందన్నారు. గిరిజన గ్రామాల్లో కనీసం రోడ్ల నిర్మాణం కల్పించడం లేదన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో పంచాయతీ కార్యదర్శులతో పాలన సాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు నెలలుగా ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు జీతాలు చెల్లించడం లేదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి పాలన చక్కదిద్దాలనే ఆలోచన లేదన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు మంత్రి సీతక్క నిధులు తీసుకురావడంలో విఫలం అయ్యారన్నారు. కాంగ్రెస్ పాలనలో పంచాయతీలు, మున్సిపాలిటీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి కేవలం నారాయణపేట జిల్లా, వికారాబాద్ జిల్లాలకు, కొడంగల్‌కు మాత్రమే ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారన్నారు. కొడంగల్‌తో పాటు కొన్ని మండలాలకు మాత్రమే విద్యావాలంటీర్ల నియామకాన్ని జరుపుతామని ప్రకటించారు. రాష్ట్రంలో అనేక పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలన్నారు. కాంగ్రెస్ సర్కారు ఇంకా పాలనపై పట్టు సాధించలేదన్నారు. వ్యవస్థ మొత్తంగాడి తప్పిందన్నారు. రాష్ట్రంలో అసరమర్థ పాలతో కాలం వెల్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు.

# రాష్ట్ర అవసరాల దృష్ట్యానే కేంద్రం నిధుల కేటాయింపు

### బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** రాష్ట్రాల అవసరాల దృష్ట్యా కేంద్రం నిధులు కేటాయిస్తుందని, కాంగ్రెస్ నాయకులు కేవలం రాజకీయాల కోసమే మాట్లాడుతున్నారని బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పేరు తీసుకోలేదని చేస్తున్న విపక్షాల ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. రాజకీయ లబ్దికోసమే ఆరోపణలు చేస్తున్నారన్నారు. తన ఐడియాలు కాపి కొట్టారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. బడ్జెట్ బాగాలేదని వాళ్లే చెబుతున్నారన్నారు. అంటే వాళ్ల ఐడియాలు బాగోలేవనా? అన్నారు. అమరావతికి రూ.15వేల కోట్లు ఇచ్చామంటున్న విపక్షాలు, తెలంగాణకు రూ.40వేల కోట్లు ఇప్పటికే ఇచ్చిందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఈ విషయం కాంగ్రెస్ మంత్రి భట్టి విక్రమార్క కూడా చెప్పారన్నారు. తెలంగాణకు ఎఫ్ఆర్‌బిఎం పరిమితి దాటినా గత ఆరు నెలల్లో కేంద్ర ప్రభుత్వం రూ.35వేల కోట్లు ఇచ్చిందన్నారు. విద్యుత్, పెన్షన్లు వంటి ఇబ్బందులు కలగకుండా ఆదుకునేలా కేంద్రం ప్రభుత్వం నిధులు ఇచ్చిందన్నారు. రూ.25వేల కోట్ల ఖర్చుతో హైదరాబాద్ రీజినల్ రింగ్‌రోడ్డును నిర్మిస్తుందన్నారు. రాష్ట్రంలో ఎంపిల సంఖ్యను బట్టి నిధుల కేటాయింపు జరగదన్నారు. గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ మాదిరిగానే మిగితా రాష్ట్రాలకు నిధులు కేటాయింపులు జరిగాయన్నారు.

నరేగా కింద 90శాతం నిధులు కేంద్రమే ఇస్తోందన్నారు. కానీ కొన్ని రాష్ట్రాలు మిగిలిన 10శాతం వాటాను కేటాయించడం లేదన్నారు.



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. స్వదేశీ స్ఫూర్తితో రక్షణ రంగాన్ని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటుందన్నారు. దేశీయ ఉత్పత్తుల రూపకల్పనలో పెరుగుదలకు, సాంకేతికత, నాణ్యతతో కూడా ఉత్ప త్తులను మరింత పెంచుకున్నామన్నారు. ఇప్పుడు రక్షణ రంగ ఉత్పత్తులను విదేశీలకు సైతం ఎగుమతి చేసే స్థాయి ఎదిగామన్నారు.

వక్ఫ్ బోర్డు బిల్లు ఆమోదం పొందితే ముస్లింలకు లాభం జరుగుతుందన్నారు. జుంటుపల్లి ప్రాజెక్టు గత ఐదేళ్లుగా పని చేయడంలేదని, రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోవడం లేదన్నారు. లక్ష కోట్ల మూసి ప్రాజెక్టు కట్టడం కంటే ముందు ఎస్‌టిపిల నిర్మాణం చేపట్టాలన్నారు. స్కూల్ ఫీజులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించాలన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిఎంను త్వరలో కలుస్తానన్నారు.

# వ్యవసాయ మహిళా డిగ్రీ కాలేజీలో అడ్మిషన్ల నోటిఫికేషన్

### రేపటి నుంచి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు అవకాశం

### బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ వ్యవసాయ మహిళా డిగ్రీ కాలేజీలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను రేపటి(ఆగస్టు 12) నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బి సైదులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 31 వరకు స్వీకరించనున్నట్లు ప్రకటించారు. బీఎస్సీ (హానర్స్)లో ప్రవేశాలను చేపడుతున్నట్టు తెలిపారు.

2024-25 విద్యా సంవత్సరంలో తెంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఈఏపీ సెట్-2024లో అర్హత సాధించిన విద్యార్థినీలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈఏపీ సెట్-2024లో వచ్చిన ర్యాంక్ ఆధారంగా రిజర్వేషన్ల ప్రకారం అడ్మిషన్లను ఫైనల్ చేయనున్నారు. కరీంనగర్, వనపర్తిలో ఉన్న మహిళా డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లను చేపడుతున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. 1,50 లక్షలకి.. పట్టణ ప్రాంతాల్లో నివసించే వారి వార్షికాదాయం రూ. 2 లక్షలకి మించకుండా ఉన్న వారు దరఖాస్తుకి అర్హులుగా ప్రకటించారు. దరఖాస్తు చేసుకోవడంలో ఏమైనా సందేహాలు ఉంటే కార్యాలయ పనివేళల్లో 040-23328266 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బి సైదులు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# కేంద్ర విధానాలతో దేశంలో పెరుగుతోన్న నిరుద్యోగం

### ప్రభుత్వరంగ సంస్థలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించాలి

### ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి తీర్మానం

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** దేశంలో నిరుద్యోగం పెరగడానికి కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి విమర్శించింది.

కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు స్థాపించి యువతకి ఉపాధి అవకాశాలు కల్పించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు.

సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్ల సమావేశం శనివారం హైదరాబాద్‌లో జరిగిందని.. ఈ సమావేశంలో తీర్మానం చేసినట్టు తెలిపారు. దేశంలో నిరుద్యోగం పెనుభూతంలా మారిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన గత 10 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలు మూసివేతకు గురయ్యాయని అన్నారు.

నిరుద్యోగం పెరగడం వలన దేశంలో ఆర్థిక సమతుల్యత తగ్గుతుందని, దేశ స్థూల ఉత్పత్తిలో వ్యత్యాసాలు కనపడతాయన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం యువత పట్ల నిర్లక్ష్య ధోరణి కనబరుస్తూ కాలయాపన చేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

కార్పొరేట్ కంపెనీలకి ఊడిగం చేసే విధానాలనే కేంద్రం అనుసరిస్తుందని మండిపడ్డారు. 140 కోట్ల దేశ జనాభాలో సగానికిపైగా యువతే ఉందని.. కానీ వారికి అవసరమైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్రం అలసత్వం వహిస్తుందన్నారు.

యువతలో చీలికలు తెచ్చి పబ్బం గడుపుకోవాలనే మోడీ విధానాలను తిప్పికొట్టాలని వారు యువతకి పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలి

### టిఎస్ యుటిఎఫ్ స్వర్ణోత్సవాల్లో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బాగుకోసం ఉపాధ్యాయులందరూ నిబద్ధతతో పనిచేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకునే బాధ్యత సమాజం, ప్రభుత్వాలతోపాటు ఉపాధ్యాయులపై కూడా ఉంటుందన్నారు. టీఎస్ యూటీఎఫ్ సంఘం ఏర్పడి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవితోపాటు సంఘం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ సంఘ నిర్మాతలు, పూర్వ నాయకత్వం కుటుంబాలని కన్నా సంఘ నిర్మాణానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి, ఉద్యోగాలను సైతం త్యజించి సంఘ పటిష్టతకి, ఎదుగుదలకి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి, మైనేని వెంకటరత్నం వారసత్వాన్ని భవిష్యత్ తరాలకి అందించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ సంఘం సమాజాభివృద్ధి, విద్యా వికాసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేస్తున్నదని, ఉపాధ్యాయులు అనుభవిస్తున్న సౌకర్యాలలో కీలక భూమిక పోషించింది యూటీఎఫ్ సంఘమేనని గుర్తు చేశారు. ఉపాధ్యాయులకి సంఘాలు పెట్టుకునే హక్కును సాధించడంలో చెన్నుపాటి లక్ష్మయ్యది కీలక పాత్ర అన్నారు. పాఠశాల విద్యా వ్యవస్థను సరిచేయడంలో పర్యవేక్షణ వ్యవస్థది ప్రధాన పాత్ర అని.డీఈవో, డీప్యూటీఈవో, ఎంఈవో ఖాళీలను వెంటనే భర్తీ చేసి వ్యవస్థను గాడిలో పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

# భారతీయ సంస్కృతి గలగలపారే జీవనది వంటిది

### లోకకళ్యాణం కోసం లోక్‌మంథన్ కృషి మరువలేనిది

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 10, ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతి గలగలపారే జీవనది వంటిదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై దాడి చేస్తూ సమాజంలో చీలికలు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో సమాజాన్ని ఏకం చేస్తూ భారతీయ విలువలు పెంపొందిస్తూ ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో లోక్‌మంథన్ పేరుతో చేస్తున్న కార్యక్రమాలు ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. నగరంలోని జలవిహార్‌లో శనివారం సాయంత్రం జరిగిన లోక్ మంథన్ సన్నాహక సమావేశానికి బండి సంజయ్ హాజరై ప్రసంగించారు. ప్రజ్ఞాభారతి వ్యవస్థాపకుడు టి.హనుమాన్ చౌదరి, సామవేదం షణ్ముఖశర్మ, నందకుమార్ తదితరులు హాజరై ప్రసంగించారు. బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ నవంబరు 21 నుంచి 24 వరకు భాగ్యనగర్‌లోని హైటెక్ సిటీ శిల్పకళావేదికలో జరగనున్న లోక్‌మంథన్ ఇంటర్నేషనల్ సమావేశ ఏర్పాట్లకు సంబంధించిన సన్నాహక సమావేశానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచంలో జరుగుతున్న అనేక అంశాలపై, మార్పులపై చర్చించడంతో పాటు హిందూ సమాజ ప్రగతి, భారతీయ సనాతన విలువలను పెంపొందించేందుకు లోక్ మంథన్ వేదిక కావడం గొప్ప విషయం అన్నారు. హిందూ సమాజం ప్రవహించే జీవనది వంటిదన్నారు.

## గిరిజన చట్టాలకు కేంద్రం తూట్లు

### గిరిజన సంక్షేమ మంత్రి సీతక్క



**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** గిరిజనలకు సంబంధించిన చట్టాలకు కేంద్ర ప్రభుత్వం తూట్లు పెడుతోందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. గిరిజన చట్టాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం, ఉదాశీన వైఖరి అవలంబిస్తోందని తప్పుపట్టారు. హైదరాబాద్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించి జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టాన్ని కేంద్రం గత ఏడాది సవరించిందన్నారు. ఫలితంగా గిరిజన హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. గ్రామ సభల అను మతులు లేకుండానే ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతోందన్నారు. ఇందులో భాగంగా ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో యద్ధేచ్ఛగా మైనింగ్ కార్యకలాపాలను నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేయడాన్ని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇటువంటి గిరిజన హక్కుల ప్రయోజనాలు, హక్కులకు భంగం కలిగించే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఇందుకు అందరకూ కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు.

## మిగిలిపోయిన భాషాపండితులకు అప్‌గ్రేడేషన్, పదోన్నతులు కల్పించాలి

### ప్రభుత్వానికి ఆర్‌యుపిపిటిఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఈ యేడాది జూన్‌లో జరిగిన అప్‌గ్రేడేషన్, పదోన్నతుల్లో భాగంగా మిగిలినపోయిన భాషా పండితులకి అప్‌గ్రేడేషన్, పదోన్నతులను కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ స్టేట్(ఆర్‌యూపీపీ టీఎస్) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కొంతమంది పండితుల సమస్యలు పరిష్కారమైనాయి ఇక సంఘమెందుకు అని అవాకులు చెవాకులు పేలుతున్నారని.. వారితో జాగ్రత్తగా ఉండాలని.. ఇన్ని సంవత్సరాలు న్యాయంగా పండితులకి దక్కాల్సిన అవకాశాలు దక్కలేదని.. కనుక వాటి కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని శనివారం జరిగిన సంఘం సమావేశంలో తీర్మానం చేసినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి జగదీశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ నర్సిములు తెలిపారు. జీహెచ్‌ఎం పదోన్నతుల్లో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయులకు అడ్డంకిగా ఉన్న 10-2-3 విధానాన్ని రద్దు చేసి అందరితో సమానంగా వారికీ జీహెచ్‌ఎం పదోన్నతుల్లో అవకాశం కల్పించాలని తీర్మానం చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో భాషా పండితుల నియామకానికి చర్యలు చేపట్టాలని కోరారు.

## సిపిఐ సీనియర్ నేత డిఎస్ రామచంద్రరావు కన్నుమూత



రామచంద్రరావు భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి. చిత్రంలో రత్నాకర్‌రావు, ఇ.టి.నర్సింహా, ప్రతాప్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 10, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సుదీర్ఘకాలంగా కార్యదర్శిగా, కోశాధికారిగా పనిచేసిన దూళిపాల సీతారామచంద్రరావు (డి.ఎస్.రామచంద్రరావు) శనివారం తెల్లవారుజామున 4 గంటలకు మృతి చెందారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లోగల సిఆర్ ఫౌండేషన్‌లో ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన భౌతికకాయాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రుల సందర్శనార్థం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఉంచారు. అనంతరం ఆయన పార్థివదేహన్ని హిమాయత్‌నగర్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయానికి తరలిం చారు. ఆయన భౌతికకాయంపై సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, తెలుగురాష్ట్రాల కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, కె.రామకృష్ణ, సిఆర్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ రజని, జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్యపద్మ, ఎన్.బాలమల్లేష్, ఇ.టి.నర్సింహా, ఇప్టా జాతీయ ఉపాధ్యక్షుడు కందిమల్ల ప్రతాప్‌రెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు.

11-8pg10.qxd:11-8pg10.qxd 01/01/01 7:08 AM Page 1



# క్వార్టర్ ఫైనల్లో రెజ్లర్ రితిక ఓటమి

## 76 కేజీల కాంస్య రేసులో ఇంకా ఆశలు

## మరోవైపు ముగిసిన భారత్ అథ్లెట్ల పోరాటం





**ఢిల్లీ:**. పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ రెజ్లర్ రితికా హుడాకు చేదు అనుభవం ఎదురైంది. అద్భుత ప్రదర్శనతో ప్రిక్వార్టర్స్‌లో విజయం సాధించినా క్వార్టర్ ఫైనల్స్‌లో మాత్రం ఓటమిని మూటగట్టుకుంది. అయితే కాంస్య పతక రేసులో ఆశలు మాత్రం ఇంకా సజీవంగానే ఉన్నాయి. శనివారం సాయంత్రం జరిగిన క్వార్టర్ ఫైనల్లో కిర్గిస్తాన్‌కు చెందిన టాప్ సీడ్ ఐపిరి మెడిట్ కీజీతో రితిక తలపడింది. తన శక్తినంతటినీ ధారపోసి కీజీని నిలువరించేందుకు రితిక ప్రయత్నించింది. చివరి వరకూ పట్టుదలగా పోరాడి 1-1తో స్కోరు సమం చేసింది. అయితే కౌంట్ బ్యాక్ రూల్ ప్రకారం కీజీ చివరి పాయింట్ గెలిచింది. దీంతో ఐపిరి మెడిట్ కీజీని రిఫరీ విజేతగా ప్రకటించాడు. అయితే కీజీ గనుక ఫైనల్ చేరితే రితికాకు రెపిచెజ్‌లో పోటీపడే అవకాశం ఉంటుంది. ఇందులో గెలిచినట్లయితే రితికాకు కాంస్యమైనా ఖాయమవుతుంది. కాగా హంగేరీకి చెందిన బెర్నాడెట్ న్యాగీతో శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ బౌట్‌లో తలపడి 12-2తో రితికా పైచేయి సాధించింది. ఈ క్రమంలో టెక్నికల్ సుపీరియారిటీ పద్దతిలో రితికాను విజేతగా ప్రకటించారు. మహిళల 76 కేజీల విభాగంలో రౌండ్ ఆఫ్ 16 (ప్రిక్వార్టర్స్)కు రితికా చేరింది. ఫలితంగా ఆమె క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. కాగా బౌట్ జరుగుతున్నప్పుడు ఇద్దరు రెజ్లర్ల మధ్య 10 పాయింట్ల తేడా వచ్చిన వెంటనే రిఫరే బౌట్‌ను నిలిపి వేస్తాడు. తదుపరి 10 పాయింట్లు ఆధిక్యంలో ఉన్న రెజ్లర్‌ను టెక్నికల్ సుపీరియార్టీ పద్దతిన విజేతగా తేలుస్తారు. దీంతో క్వార్టర్ ఫైనల్లో రితిక కిర్గిస్థాన్‌కు చెందిన ఐపెరి మెడిట్ కేజీతో తలపడినా ఓటమి తప్ప లేదు.

**పురుషుల, మహిళల రిలే ఫైనల్స్‌లో అథ్లెట్ల విఫలం**

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ అథ్లెట్ల పోరాటం ముగిసింది. ఒలింపిక్స్‌లో అథ్లెటిక్స్ విభాగంలో భారత్ తరపున 29 మంది బరిలోకి దిగగా నీరజ్ చోప్రా ఒక్కడే పతకం సాధించాడు. మిగిలిన వారందరూ వైఫల్యం చెందారు. చివరకు పురుషుల, మహిళల రిలై ఫైనల్స్‌కు అర్హత సాధించడంలో సైతం విఫమయ్యారు. చివరిగా పురుషుల, మహిళల 4+400 మీటర్ల రిలే ఫైనల్స్‌కు అర్హత సాధించలేక భారత్ అథ్లెట్లు వెనుదిరిగారు. స్టేట్ డి ఫ్రాన్స్ వేదికగా జరిగిన రిలేలో మహ్మద్ అనాస్, మహ్మద్ అజ్మల్, అమోజ్ జాకబ్, రాజేశ్ రమేష్‌తో కూడిన పురుషుల బృందం రౌండ్ 1 రెండో హీట్‌ను 3:00.08 నిముషాల్లో పూర్తి చేసి నాలుగో స్థానంలో నిలిచింది. మూడో స్థానంలో ఉన్న ఇటలీ 3:00.26 నిముషాలతో ఫైనల్స్‌కు దూసుకెళ్లడం గమనార్హం. ?ఇక మహిళల విభాగానికి వస్తే తెలుగమ్మాయి జ్యోతిక శ్రీదండి, విద్యా రామ్‌రాజ్, పూవమ్మ, సభా వెంకటేషన్ బృందం 3:33.99 నిముషాల్లో పరుగును ముగించి అందరి కంటే ఆఖరి స్థానంలో నిలిచింది.




# హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రాపై వేటు

## డైరెక్టర్ విక్రమ్ సోలంకికి గండం.. గుజరాత్ టైటాన్స్ కీలక నిర్ణయం

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు ముందు అన్ని ఫ్రాంచైజీలు భారీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ క్రమంలో గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ సైతం తమ జట్టులో కీలక మార్పులు చేయనుంది. తమ జట్టు హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా, క్రికెట్ డైరక్టర్ విక్రమ్ సోలంకిని తప్పించాలని గుజరాత్ టైటాన్స్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. మూడు సంవత్సరాల ఆశిష్ నెహ్రా కాంట్రాక్స్ గడువు ముగిసినప్పటికీ దాన్ని రెన్యువల్ చేయకపోవడం ఇందుకు ఆస్కారం ఇస్తోంది. ఈ ఏడాది చివరలో జరగనున్న ఐపీఎల్ మెగా వేలానికి ముందుకు గుజరాత్ ఫ్రాంచైజీ నుంది ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. కాగా గుజరాత్ హెడ్ కోచ్‌గా నెహ్రా వియవంతమయ్యాడనే చెప్పవచ్చు. కమ అరంగేట్ర సీజన్‌లో గుజరాత్‌ను ఛాంపియన్‌గా నిలిపిన నెహ్రా తర్వాతి సీజన్‌లో జీటీ రన్నరప్ నిలిచింది. అయితే ఐపీఎల్ 2024లో మాత్రం గుజరాత్ దారుణ ప్రదర్శన కనపరచింది. తొలిసారి ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించడంలో గుజరాత్ విఫలమైంది. అందుకు కెప్టెన్సీ మార్పు కూడా ఒక కారణ:గా భావిస్తోంది. ఈ ఏడాది సీజన్‌కు ముందు హార్దిక్ పాండ్యాను ముంబాయి ఇండియన్స్ ట్రేడ్ చేసుకోవడంతో గుజరాత్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపికయ్యాడు. ఇక గత మూడు సీజన్లలో మెంటార్‌గా వ్యవహరించిన గ్యారీ కిరెస్టన్ ఇప్పటికీ తన పదవి నుండి తప్పుకున్నాడు. పాకిస్థాన్ పరిమిత ఓవర్ల హెడ్ కోచ్‌గా గ్యారీ బాధ్యతలు చేపట్టాడు. మరోవైపు ఇదే సమయంలో గుజరాత్ యాజమాన్యంలో మార్పులు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. గుజరాత్ యాజమాన్యం సివీసి క్యాపిటల్స్ పార్టనర్స్ నుండి కొంత వాటాను ఆదాని గ్రూప్ కొనుగోలు చేయనున్నట్లు సమాచారం.

# ఒక్క వన్డే కూడా గెలవని టీమిండియా

## నాలుగు క్యాలెండర్ ఇయర్లలోనూ ఇదే పరిస్థితి

## వివిధ దేశాల జట్ల చేతిలో తప్పని ఓటమి




**ఢిల్లీ:** ప్రంచంలోని బలమైన క్రికెట్ జట్లలో భారత్ జట్టు ఒకటిగా పేరుగాంచింది. ప్రత్యర్థి జట్లను గందరగోళంలోకి తీసుకెళ్లి ప్లేయర్లను అయోమయానికి గురి చేసి ఏం జరుగుతుందో తేరుకునే లోపుగానే వారిని ఓడించడంలో నిష్టాతులైన మెరికల్లాంటి దిగ్గజాలు టీమిండియాలో ఉన్నారు. అయితే ప్రతీసారీ ప్రత్యర్థి జట్టుపై ఆధిపత్యం చెలాయించడంలో టీమిండియా విజయం సాధించాల్సిన అవసరం లేదు. మెన్ ఇన్ బ్లూ కూడా చాలా కష్టమైన సమయాన్ని ఎదుర్కొన్న సందర్భాలు చాలా ఉన్నాయి. ఇటీవల శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా 2-0 తేడాతో ఓడిపోయింది. ఈ విధ:గా 2004లో ఏ వన్డే మ్యాచ్‌లోనూ భారత్ క్రికెట్ జట్టు విజయం సాధించలేకపోయింది. ఇలా ఒక క్యాలెండర్ ఇయర్‌లో టీమిండియా ఏ వన్డే మ్యాచ్‌ను గెలవలేకపోయిన 4 సందర్భాలు ఉన్నాయి. ఇలా 1974లో భారత్ క్రికెట్ జట్టు ఇంగ్లండ్‌తో తొలి వన్డే సిరీస్‌ఆడింది. ఈ రెండు వన్డేల సిరీస్‌లో రెండు మ్యాచ్‌ల్లోనూ భారత్ ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందగా, రెండో మ్యాచ్‌లో ఇంగ్లండ్‌జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆక్యాలెండర్ ఇయర్‌లో భారత్‌ఇతర వన్డే సిరీస్‌లు ఆడలేదు. అలాగే 1976లో భారత్ టీం న్యూజిలాండ్‌తో తన ఏకైకా వన్డేసిరీస్‌ఆడింది. రెండు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో కివీస్ జట్టు 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అదే సమయంలో రెండో మ్యాచ్‌లో80 పరుగుల తేడాతోనూ గెలు పొందింది. ఇక ప్రపంచకప్ రెండవ ఎడిషన్ 1979లో జరిగింది. ఇందులో వెస్టిండీస్ జట్టు విజేతగా నిలిచింది. ఈ క్యాలెండర్ ఇయర్‌లో టీమిండియా కేవలం 3 వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. అలాగే ఈ మెగా ఈవెంట్‌లో వెస్టిం డీస్, శ్రీలంక, న్యూజిలాండ్‌ల చేతిలో భారత్ ఓటమి పాలయింది. ఇప్పుడు 2024లో టీమిండియా కేవలం 3 మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. మూడు మ్యాచ్‌లూ శ్రీలంకతో వన్డే సిరీస్కుఉ సంబంధించినవే. సిరీస్‌లో తొలి మ్యాచ్ టై అయింది. దీని తర్వాత రెండో వన్డేల్లో శ్రీలంక 32 పరుగుల తేడాతో గెలుపొందగా, చివరి 3వ మ్యాచ్‌లో ఆతిధ్య జట్టు 110 పరుగుల తేడాతో విజయం సాధించింది.

# మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు

## లంక క్రికెటర్‌పై ఐసిసి నిషేధం



**ఢిల్లీ:** శ్రీలంకలో టిమిండియా పర్యటన ముగిసింది. ఈ పర్యటనలో ఇరు జట్ల మధ్య 3 టీ20లు, 3 వన్డేల సిరీస్ జరిగింది. టీ 20 సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకోగా, వన్డే సిరీస్‌లో 27 ఏళ్ల తర్వాత భారత్‌ను ఓడించి శ్రీలంక చారిత్రాత్మక ఫీట్ సాధించింది. అయితే ఇటువంటి తరుణంలో శ్రీలంక జట్టుకు షాక్ ఇస్తూ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. శ్రీలంక స్పిన్నర్ ప్రవీణ్ జయవిక్రమ అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించాడని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అతనిపై చర్యలు తీసుకుంది. అంతర్జాతీయ క్రికెట్ 2021 శ్రీలంక ప్రీమియర్ లీగ్‌తో సహా మూడు వేర్వేరు కోడ్‌లను ఉల్లంఘించినట్లు 25 ఏళ్ల జయవిక్రమపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్స్ అభియోగాలు మోపింది. ఆర్టికల్ 2, 4, 4, ఆర్టికల్ 2, 4, 7 ప్రకారం ప్రవీణ్ జయవిక్రమపై ఐసీసీ అభియోగాలు నమోదు చేసింది. తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు జయవిక్రమకు రెండు వారాల గడువు ఇచ్చారు. దీనికి ఈ నెల 6 నుండి 20వ తేదీలోగా జయవిక్రమ ఈ ఆరోపణలకు సమాధానం చెప్పిల్సి ఉంటుంది. వాస్తవానికి 2021 లంక ప్రీమియర్ లీగ్ సమయంలో ఫిక్సింగ్ కోసం మరొక ఆటగాడిని సంప్రదించమని జయవిక్రమ కోరినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే దీనిపై జయవిక్రమ అవినీతి నిరోధక శాఖకు ఎలాంటి సమాచారం ఇవ్వ లేదు. అంతే కాకుండా అవినీతి నిరోధక శాఖ విచారణను కూడా అడ్డుకోవడంతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈ చర్య తీసుకుంది. ఇక జయవిక్రమ శ్రీలంక తరపున మూడు ఫార్మాట్లలో ఆడాడు. ఇప్పటి వరకూ 5 టెస్టులు, 5 వన్డేలు, 5 టీ 20 ఇంటర్నేషనల్స్ ఆడాడు. టెస్టుల్లో 25, వన్డేల్లో 5, టీ 20ల్లో 2 వికెట్లు తీశాడు. జయవిక్రమ భారత్‌తో 4 మ్యాచ్‌లు ఆడి 10 వికెట్లు పడగొట్టాడు.

# హిండెన్‌బర్గ్ మరో సంచలన పోస్ట్

**వాషింగ్టన్, ఆగస్టు 10:** అదానీ గ్రూప్ కంపెనీలపై గతేడాది అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక దేశ వ్యాపార రంగాన్ని కుదిపేసిన విషయం విదితమే. దానిపై ఇప్పటికీ వివాదం కొన సాగుతూనే ఉంది. ఈ పరిణామాల వేళ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తాజాగా మరో పోస్ట్ చేసింది. శనివారం ఉదయం తన 'ఎక్స్' ఖాతాలో 'సమ్‌థింగ్ బిగ్ సూన్ ఇండియా' అని రాసుకొచ్చింది. దీంతో భారత మార్కెట్లలో మరో బాండు పేల్చనుందా? అని నెట్టింట్లో ఆందోళన మొదలైంది. ఈ సారి ఏ కంపెనీపై నివేదిక విడుదల చేయనుందో అనే చర్చ జరుగు తోంది. గత కొన్ని రోజులుగా భారత స్టాక్ మార్కెట్లు కొత్త శిఖరాలను అధిరోహిస్తున్నాయి. ఇలాంటి సమయంలో హిండెన్‌బర్గ్ ఇచ్చే నివేదిక ట్రేడింగ్‌పై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. మనఆర్థికవ్యవస్థను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే హిండెన్‌బర్గ్ ఇలా కుట్రపూరిత ఆరోపణలు చేస్తోందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. అదానీ గ్రూప్ తమ నమోదిత కంపెనీల షేర్ల ధరల్ని కృత్రిమంగా పెంచిందని 2023 జనవరి 23న వెలువడిన నివేదికలో హిండెన్ బర్గ్ ఆరోపించిన విషయం విదితమే. అలా విలువ పెరిగిన షేర్లను తనఖాపెట్టి రుణాలు పొందిందని ఆరోపించింది. అకౌంటింగ్ మోసాలకు సైతం పాల్పడినట్లు పేర్కొంది. పన్నుల విషయంలో స్నేహపూరితంగా ఉండే కరేబియన్, మారిషస్‌ల నుంచి యుఎఇ దేశాల్లో అదానీ కుటుంబం పలు డొల్ల కంపెనీలను నియంత్రిస్తోందని తెలిపింది. వీటి ద్వారానే అవినీతి, అక్రమ నగదు బదలాయింపులకు పాల్పడుతోందని ఆరోపించింది. దీంతో అప్పట్లో ఈ గ్రూప్ షేర్లు దారుణంగా పతనమయ్యాయి. ఈ ఆరోపణల్ని అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది. ఇన్వెస్టర్లు, రుణదాతల్లో విశ్వాసం నింపడంకోసం పలు చర్యలు చేపట్టింది. దీంతో భారీగా కుంగిన షేర్లు తిరిగి గాడినపడ్డాయి. ఈ నివేదికపై ఆ మధ్య సెబి దర్యాప్తు చేపట్టి కీలక విషయాలు వెల్లడించింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతోందంటూ రూపొందించిన నివేదికను అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ ముందే తమ క్లయింట్లతో పంచుకుందని సెబి ఆరోపించింది.

# బ్యాంకుల్లో మూలుగుతున్న రూ.78 వేల కోట్లు..




**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** చాలా కాలం గా దేశంలోని బ్యాంకుల వద్ద ఎవరూ ఏ క్లెయిమ్ చేయని డబ్బు డిపాజిట్ల రూపంలో మూలుగుతోంది. అయితే ఈ డబ్బుకు యజమానులు ఎవరనే విషయం తెలుసుకుని వారి కుటుంబసభ్యులకు ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా అనేక చర్యలు చేపడుతోంది. వాస్తవానికి భారతీయ బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లు నిరంతరం పెరుగుతూనే ఉండడంపై కేంద్ర ప్రభుత్వం తన దృష్టిని సారించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా డేటా ప్రకారం మార్చి 31, 2024 చివరి నాటికి వార్షిక ప్రాతిపదికన ఎవరూ క్లెయిమ్ చేయని సొమ్ము 26 శాతం పెరిగింది. దీంతో మొత్తం ఎవరూ క్లెయిమ్ చేయని డబ్బు రూ.78,213 కోట్లకు చేరుకున్నట్లు తాజా గణాంకాలు వెల్లడించాయి. అంటే ఈ మొత్తాన్ని క్లెయిమ్ చేయడానికి ఎవరూ లేరు. ఈ సమస్య రానున్న కాలంలో పెరగకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త ఆలోచనతో వచ్చింది. ఇందులో భాగంగా బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, 2024లో కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ కారణంగానే బ్యాంకింగ్ నిబంధనలను మార్చారు. భవిష్యత్తులో బ్యాంకుల్లో ఇలా ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు పెరగకుండా చూసేందుకు ఇకపై బ్యాంకు ఖాతాదారులు తమ అకౌంట్లకు ప్రస్తుతం ఉన్న ఒక నామినీకి బదులుగా నలుగురు నామినీలను పొందుపరిచేందుకు అవకాశం కల్పించాలని బ్యాంకింగ్ చట్టాల్లో మార్పును ప్రతిపాదించింది. అలాగే బ్యాంక్ పాలనను మెరుగుపరచడానికి, పెట్టుబడిదారుల రక్షణను పెంచడానికి బ్యాంకింగ్ నియంత్రణచట్టం, బ్యాంకింగ్ కంపెనీల చట్టం, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చట్టంలోని కొన్ని సవరణలను ప్రతిపాదించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సవరణల గురించి లోక్‌సభలో చెప్పారు.

# వాణిజ్యం

# జిఎస్‌టి ఎగవేతపై బజాజ్ ఫైనాన్స్‌కు నోటీసు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ ఇంటెలిజెన్స్ (డిజిజిఐ) ద్వారా బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి షోకాజ్ నోటీసు జారీ అయింది. నివేదిక ప్రకారం 341 కోట్ల రూపాయల పన్ను ఎగవేత ఆరోపణలపై డిజిజిఐ కంపెనీకి ఈ నోటీసు పంపింది. నివేదిక ప్రకారం కంపెనీ రూ.850 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తం ఎపిసోడ్‌పై బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధికారిక ప్రకటక విడుదల చేయలేదు. ఆ నోటీసులో బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ సర్వీస్ ఛార్జీని వడ్డీ ఛార్జీగా తప్పుగా వివరించింది. 341కోట్ల పన్ను ఎగవేత ఆరోపణలపై కంపెనీపై 100శాతం పెనాల్టీపడింది. అదే సమయంలో జూన్ 2022 నుంచి మార్చి 2024 వరకు రోజుకు రూ.16 లక్షల జరిమానావిధించింది. మొత్తంగారూ.850 కోట్లు. నివేదిక ప్రకారం కంపెనీకి మొత్తం 160 పేజీల నోటీసు పంపింది. పంపిన నోటీసులో సెంట్రల్ టాక్స్ నిబంధనల ప్రకారం మినహాయింపు పొందడానికి బజాజ్ ఫైనాన్స్ సర్వీస్ ఛార్జీని వడ్డీ ఛార్జీగా చూపింది. ప్రాసెసింగ్ లేదా సర్వీస్ ఛార్జీలపై పన్ను విధించబడుతుందని డిజిజిఐ తెలిపింది. అయితే వడ్డీఛార్జీలపై ఎలాంటి పన్ను ఉండదు. బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ దేశంలోనే అతిపెద్ద కన్స్యూమర్ ఫైనాన్స్ ఎన్‌బిఎఫ్‌సి. కంపెనీ ఆస్తుల విలువ రూ.3.54లక్షల కోట్లు. ఆగస్టు 2022లో కేరళలోని కోజికోడ్‌లోని కంపెనీ రిటైల్ అవుట్‌లెట్‌లో జరిపిన విచారణ తర్వాత ఈ మొత్తం విషయం వెలుగులోకి వచ్చింది. కంపెనీకి ఇచ్చిన నోటీసులో బజాజ్ ఫైనాన్స్ 65 కార్యాలయాల ద్వారా కస్టమర్లకు రుణాలు అందించింది.




# యూట్యూబ్ మాజీ సిఇఒ మృతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ యూట్యూబ్‌ను అగ్రగామిగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించిన మాజీ సిఇఒ సుసాన్ వొజ్కికి కేన్సర్‌తో పోరాడుతూ మరణించారు. ఈ విషయాన్ని గూగుల్ సిఇఒ సుందర్‌పిచాయ్ శనివారం తెలిపారు. 1998లో గూగుల్‌లో చేరిన ఆమె 2014 నుంచి 2023వరకు యూట్యూబ్ సిఇఒగా పని చేశారు. రెండేళ్లుగా ఊపిరితిత్తుల కేన్సర్‌తో పోరాడుతున్న ఆమె, ఆరోగ్య పరిస్థితి మంచి క్షీణించడంతో తుదిశ్వాస విడిచారు. ఆమె హయాంలోనే యూట్యూబ్ ప్రీమియం, యూట్యూబ్ టివి, యూట్యూబ్ షార్ట్స్ వంటి వాటిని తీసుకొచ్చారు. ఆమె నాయకత్వంలో యూట్యూబ్ ఆదాయం గణనీయంగా పెరిగింది. సరికొత్త నిర్ణయాలతో ఇంటర్నెట్ యుగంలో వీడియో స్ట్రీమింగ్ అంటే యూట్యూబ్ గుర్తుకు వచ్చేలా చేశారు. యూట్యూబ్ వీక్షకుల సంఖ్య 2.5బిలియన్ల నెలవారీ వినియోగదారులకు విస్తరించింది. 2006లో గూగుల్ యూట్యూబ్‌ని 1.65 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడంలో ఆమె కీలకపాత్ర పోషించింది. సుసాన్ వొజ్కికి మరణంపై గూగుల్, ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ 'ఎక్స్'లో ఆమెకు నివాళులర్పించారు. రెండేళ్ల పాటు కేన్సర్‌తో జీవించిన నా ప్రియమైన స్నేహితురాలు మృతిచెందడం బాధాకరం. గూగుల్ చరిత్రలో ఆమెది కీలక పాత్ర. ఆమె లేని ప్రపంచాన్ని ఊహించుకోవడం కష్టం అని పిచాయ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సుసాన్ వొజ్కికి 1998లో తన గ్యారేజీని గూగుల్ సహ వ్యవస్థాపకులు లారీ పేజ్, సెర్గీబ్రిన్‌లకు అద్దెకు ఇచ్చింది. 1999లో గూగుల్‌లో 16వ ఉద్యోగిగా చేరి, మొదటి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేశారు. ఆమె గూగుల్‌లో ఎడ్‌వర్డ్స్, ఎడ్‌సెన్స్, డబుల్‌క్లిక్, గూగుల్ అనాలటిక్స్‌తో సహా కీలక ప్రకటనలు, విశ్లేషణల ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించింది. గూగుల్ ఇమేజెస్, గూగుల్ బుక్స్ వంటి ఉత్పత్తుల సృష్టికి ఆమె నాయకత్వం వహించారు. యూట్యూబ్‌ని 1.65 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడంలోనూ ఆమె హస్తం ఉంది. 2014లో వొజ్కికి యూట్యూబ్ సిఇఒగా నియమితులై దానిని అభివృద్ధి చేయడంలో ముఖ్యపాత్ర పోషించారు.



# ఇకపై యుపిఐ పేమెంట్స్ మరింత సురక్షితం..

**ముంబై, ఆగస్టు 10:** యుపిఐ పేమెంట్స్ ఎంతలా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. టీ కొట్టు మొదలు, పెద్ద పెద్ద దుకాణాల వరకు యుపిఐ పేమెంట్స్‌ను స్వీకరిస్తున్నారు. చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలా క్షణాల్లో ఇట్టే పేమెంట్స్ చేసే అవకాశం యుపిఐ పేమెంట్స్‌తో లభించింది. అయితే యుపిఐ పేమెంట్స్ విధానాన్ని కొందరు దుర్వినియోగం చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి మోసాలకు చెక్ పెట్టేందుకు, డిజిటల్ ట్రాన్సాక్షన్స్‌కు సురక్షితంగా మార్చేందుకు పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఎప్పటికప్పుడు భద్రత చర్యలను చేపడుతూ వస్తోంది. ఇప్పటికే పలు సెక్యూరిటీ ఫీచర్లను జోడించిన ఎన్‌పిసిఐ తాజాగా మరోకొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం యుపిఐ పేమెంట్స్ చేయడానికి నాలుగు డిజిట్ల పిన్‌ను ఎంటర్ చేస్తే సరిపోతుంది. అయితే ఇకపై పేమెంట్ కాన్ఫామ్ చేసే కంటే ముందు బయోమెట్రిక్ విధానాన్ని తీసుకురావాలని ఆలోచిస్తున్నారు. సాధారణంగా ప్రతీ ఒక్క ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఫింగర్ ప్రింట్ స్కానర్ ఉంటుందని తెలిసిందే. అలాగే కొన్ని ఫోన్‌లలో ఫేస్ బయోమెట్రిక్ కూడా ఉంటుంది. ఈ ఫీచర్లను పేమెంట్స్ యాప్స్ కోసం ఉపయోగించుకోవాలని ఎన్‌పిసిఐ భావిస్తోంది. ప్రస్తుతం యుపిఐ యాప్స్‌ను ఓపెన్ చేసే సమయంలో బయోమెట్రిక్ స్కాన్ చేసి లాగిన్ అవుతున్న విషయం విదితమే. అయితే ఇకపై పేమెంట్ చేసే ముందు కూడా స్కాన్ చేసే విధానాన్ని అమలు చేయనున్నారని తెలిసిందే. ఇందుకోసం యుపిఐ సేవలను అందిస్తున్న గూగుల్ పే, ఫోన్ పే, అమెజాన్ పే, పేటిఎం సహా ఇతర యాప్‌లతో చర్చలు జరుపుతోంది. అయితే పిన్, బయోమెట్రిక్‌ను ఆయా కంపెనీలు ఆప్షనల్‌గా ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.




# సిస్కోలో భారీగా ఉద్యోగుల తొలగింపులు!

**ముంబై, ఆగస్టు 10:** టెక్ కంపెనీల్లో లేఆఫ్‌ల పర్వం ఇంకా కొనసాగుతోంది. మొన్నటివరకు మాంద్యం భయాలతో పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించిన సంస్థలు ఇప్పుడు ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకొనే క్రమంలో లేఆఫ్‌లు ప్రకటిస్తున్నాయి. ఇటీవల ప్రముఖ కంప్యూటర్ల తయారీ సంస్థ డెల్ పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించగా, తాజాగా ప్రముఖ నెట్‌వర్కింగ్ సంస్థ సిస్కో కూడా అదే బాట పట్టనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే రెండో రౌండ్ తొలగింపులను చేపట్టనుందని తెలిసింది. తగ్గిన డిమాండ్, సరఫరాల్లో అంతరాయం వల్ల కంపెనీ తన ప్రధాన వ్యాపారంలో సవాళ్లను ఎదుర్కొంటోంది. మరోవైపు సైబర్‌సెక్యూరిటీ, ఏఐ వంటి రంగాలవైపు దృష్టి సారించే పనిలో సిస్కో పడింది. 2025 నాటికి ఏఐ ఉత్పత్తుల ఆర్డర్‌లో బిలియన్‌కు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా ఉద్యోగులను తగ్గించుకొనేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇప్పటికే ఈ యేడాది ఫిబ్రవరిలో 4వేల మందికి లేఆఫ్‌లు ప్రకటించిన సంస్థ తాజాగా అదేసంఖ్యలో ఉద్యోగులను ఇంటికి పంపేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కంపెనీ నాలుగో త్రైమాసిక ఫలితాలతో పాటు ఉద్యోగుల తొలగింపు ప్రకటన అధికారికంగా వెల్లడించే అవకాశం ఉందని తెలిసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14